ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, అక్టోబర్ 25, 2025 | సంపుటి - 22 | సంచిక 33 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# ఎన్డీఏ అంటే వికాసం..

జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు • ఆర్జెడి గత పాలనపై మోడీ ఘాటు వ్యాఖ్యలు

ఇండియా కూటమి వినాశనం బీహార్ • ఎన్నికల ప్రచారంలో జెపి నడ్డా విసుర్లు

**పాట్నా,అక్టోబర్24(నినాదం):**

బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగఠ్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు.

2



## నేరాల రేటులో ముందున్న డబుల్ ఇంజన్ సర్కార్లు

- బిజెపి పాలిత రాష్ట్రాల్లో అవినీతిపై ప్రశ్నించిన మోడీ
- మేము అధికారంలోకి వస్తే అవినీతిరహిత పాలన ఇస్తాం
- మోడీ జంగల్ రాజ్ వ్యాఖ్యలకు ఘాటుగా సమాధానం



**పాట్నా, అక్టోబర్24(నినాదం):**

నేరాల రేటులో భాజపా పాలిత రాష్ట్రాలే ముందువరుసలో ఉన్నాయని, అక్కడ వారు ఏం చేస్తున్నారని తేజస్వి యాదవ్ ప్రశ్నించారు. మహాగఠ్‌బంధన్ ఈ నిరుపయోగమైన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కూలదోస్తుందన్నారు. ఒక ఇంజిన్ అవినీతిమయమైందని, మరో ఇంజిన్ నేరపూరితమైందని దుయ్యబట్టారు. బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించిన సంగతి తెలిసిందే. దానిపై తాజాగా మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ స్పందించారు.

2

## బీసీలను రౌడీలు అనడం.. కేసీఆర్ దొరకు అలవాటే



- రౌడీషీటర్లను, పోక్సో కేసులున్న వారిని బీఆర్ఎస్‌లో ఎందుకు చేర్చుకుంటున్నారు..?
- కేసీఆర్ సమాధానం చెప్పాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

## బీహార్ ప్రజలు మార్పు కోరుతున్నారు

- మహాఘట్ బంధన్ గెలుపు కోసం సమిష్టిగా సాగుదాం
- బీహార్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, అక్టోబర్24(నినాదం):**

2

ఎన్డీఏ కూటమి పాలనలో విసిగిపోయిన బీహార్ ప్రజలు మార్పుకోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ బీహార్ ఎన్నిక ల పరిశీలకులు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆర్జేడీ, వామపక్షాలతో సమన్వయం చేసుకొని సమిష్టిగా పని చేసి మహాఘట్ బంధన్ గెలుపునకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు పశ్చిమ చంపారాన్ జిల్లా, చనుపటియా అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. బీహార్ రాష్ట్ర ఇంచార్జ్ కృష్ణా ఆళ్వార్, ఏఐసీసీ పరిశీలకులు బీవీ శ్రీనివాస్, చాణ్‌పాటియా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రమోద్ సింగ్ పటేల్ తో కలిసి పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు కార్యాచరణపై కార్యకర్తల సమావేశంలో చర్చించారు.



## అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరుకులు

2

సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించారు.

## కలిసి రండి.. అద్భుతాలు

# ఆవిష్కరిద్దాం

- ఉమ్మడిగా పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులు చేపడదాం
- ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం
- ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక భేటీ
- విక్టోరియా పార్లమెంట్‌ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

అడ్వాన్స్డ్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఇక్కడి ప్రముఖ విద్యా సంస్థలను భాగస్వామ్యం చేస్తూ జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులు, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్‌లు, కో-ఇన్నోవేషన్ ఇనిషియేటివ్స్ ను చేపట్టాలని కోరారు.





**హైదరాబాద్, అక్టోబర్24(నినాదం):**

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం మెల్బోర్న్ లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం ఉమ్మడి పరిశోధన, ఇన్నోవేషన్ బేస్డ్ కొలాబరేషన్, అకడమిక్ ఎక్స్ఛేంజ్ , స్టార్టప్ ల భాగస్వామ్యం తదితర అంశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించా రు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, టీ హబ్, టీ వర్క్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో వినూత్న ఆవిష్కరణలు, పరిశోధనలకు ఈ భాగస్వామ్యం మరింత ఊతమిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్" మారేందుకు అవసరమైన ఎకో సిస్టం కలిగిన తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ వైస్-ప్రోవోస్ట్ ప్రొఫెసర్ మ్యాథ్యూ గిలెస్పీ వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులను చేపట్టేందుకు వీలుగా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీన్ రీసెర్చ్ ప్రొఫెసర్ లే హై వూ, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ క్రిస్టోఫర్ థామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

▸▸తరువాయి2లో..

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

- తుది జాబితా ప్రకటించిన ఎన్నికల అధికారి
- నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు




**హైదరాబాద్, నినాదం:**

2

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడిరచారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది,

## ఎల్లిచూసేసరికి ఎత్తుకెళ్లిన్రట !

- అక్రమ ఇసుక నిల్వలపై అధికారుల రైడ్
- మూడు ట్రాక్టర్ల పట్టివేత

'నినాదం' కథనంతో కదలిక



నినాదం

కోట్ల ఇసుక దందా..

ఇంటి దొంగలే అండ !

- అంతర్గాం గోదావరి తీరం నుండి తీసి.. • కేశనాథ్ గుళ్ల వెనకాల భారీ డంపులు
- హైదరాబాద్,జగిత్యాల,ఉట్నూరుకు రవాణా • జేసీబి,03 టిప్పర్లతో పగలురేయి మైనింగ్ • జగిత్యాల జిల్లాలో సర్కారు ఖజానాకు చిల్లు
- రెవెన్యూ సహా ఓ మూడు ఠాణాలకు ముడుపులు

ఉన్నతస్థాయి అధికారులు దృష్టిసారించాలి

**వెల్గటూర్,అక్టోబరు 24 (నినాదం):**



దొంగలు పడ్డ ఆరునెల్లకు కుక్కలు మొరిగిన సామెతను జగిత్యాల జిల్లా మైనింగ్,రెవెన్యూ అధికారులు మరోసారి గుర్తుచేసిన్రు. రాయపట్నంకు చెందిన ఓ ఇసుక డాన్ జిల్లాలో పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణాను సాగిస్తున్నాడు. దీనిపై కోట్ల ఇసుక దందా..ఇంటి దొంగలే అండ' అనే శీర్శికన నినాదం దినపత్రికలో గురువారం ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన స్థానిక తహసీల్దార్,జిల్లా మైనింగ్ అధికారి పత్రికలో తెలిపిన అక్రమ నిల్వల ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. కాగా అక్కడి నిల్వలన్నీ ఖాళీ అయ్యాయని, అప్పటికే ఆడంపుల్ని వేరే ప్రాంతానికి తరలించిఉంటారని తాము భావిస్తున్నామని అధికారులు తెలిపారు. అదే ప్రాంతంలో కనుకొన్న మూడు ట్రాక్టర్లను మాత్రం అదుపులోకి తీసుకుని వెల్గటూర్ ఠాణాకు తరలించినట్లు వారు ప్రకటించారు. రైడ్ లో జిల్లా మైనింగ్ ఏ డి జై సింగ్,ఎండపల్లి తహసిల్దార్ అనిల్,ఆర్ ఐ అన్వేష్ ఉన్నారు.

### ఆ ధీమావెనుక మర్మమేమిటి..?

కాగా ఈ ఇసుక అక్రమ రవాణాపై 'నినాదం' కథనం జిల్లాలో సంచలనం రేపింది. ఇక్కడి చిన్నాచితకా దొంగలు సైతం ఎక్కడికక్కడ దుకాణాలు కట్టేసారు. కానీ సదరు రాయపట్నం డాన్ మాత్రం ఒక్కరోజు విరామం ఇచ్చి దందాను మరోచోట మళ్లీ మొదలెట్టినట్లు తెలిసింది.ఓవైపు మైనింగ్,రెవెన్యూ అధికారులు తక్షణమే తనిఖీలకు దిగినా, అతను ఏమాత్రం బెదరకుండా యధావిధిగా యవ్వారం సాగిస్తున్నాడంటే ఇది ఎవరిచ్చిన ధీమా అని పలువురు పరస్పరం ప్రశ్నించుకుంటున్నారు. పిల్లికే కళ్లుంటే ఎలుక ఎలా డ్యాన్సాడగలదని వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేమైనా సంబంధిత శాఖల రాష్ట్రస్థాయి అధికారులు దృష్టిసారిస్తే తప్ప ఇక్కడి వనరుల విధ్వంసానికి ముగింపు ఉండదని స్పష్టమవుతోంది.

# బస్సు బుగ్గి

## 19 మంది సజీవ దహనం

- కర్నూలు శివారులో ఘోర ప్రమాదం
- మంటల్లో కాలి బూడిదయిన బస్సు
- బైకును ఢీకొని తగులబడ్డ బస్సు
- ప్రమాదం గుర్తించని డ్రైవర్లు
- బతికి బయటపడ్డ 22మంది
- పలువురికి గాయాలు.. ఆస్పత్రిలో చికిత్స

5

## దుర్ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు • అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ • బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం

5

యాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2`3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది.



## విక్టోరియా పార్లమెంట్‌ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం 'విక్టోరియా పార్లమెంట్'ను సందర్శించారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ 'లీ తార్లామిస్', పార్లమెంటరీ సెక్రటరీ 'షీనా వాట్' ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లెజిస్లేటివ్ ప్రొసీజర్స్, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. శాసనాల తయారీలో పౌరుల భాగస్వామ్యం పెరిగినప్పుడే పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ ను వారికి వివరించారు. ట్రాన్స్‌పరెంట్, టెక్నాలజీ–ఎనేబుల్డ్, సిటిజన్–డ్రివెన్ గవర్నెన్స్ మోడల్స్ రూపకల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చెప్పారు. 'తెలంగాణ – విక్టోరియా' మధ్య ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్‌ను పెంపొందించేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రగతిశీల విధానాలను అనుసరిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న 'తెలంగాణ' లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని 'లీ తార్లామిస్', 'షీనా వాట్' తెలిపారు. 'తెలంగాణ– విక్టోరియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు.బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా (ఃఏఖ) శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఎన్డీఏ అంటే వికాసం

బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. 2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బడ్జెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

## నేరాల రేటులో ముందున్న డబుల్ ఇంజన్ సర్కార్లు

తమ కూటమి అధికారంలోకి వస్తే.. అవినీతి రహిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బిహార్ రాజధాని పట్నాలో మాట్లాడారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం పాల్పడిన 55 కుంభకోణాల గురించి ప్రధాని మోదీనే వెల్లడిరచారు. ఆ అవినీతిపై ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు..? మోసాలు జరుగుతున్నప్పుడు, ఎలాంటి చర్యలు లేనప్పుడు దానిని జంగల్ రాజ్ అంటారని ఎత్తి పొడిచారు. ఆర్జేడీ తేజస్వి వ్యాఖ్యల వేళ.. భాజపా స్పందించింది. ఆయన్ను అవినీతిపరుడని కేంద్ర మంత్రి నిత్యానంద్‌రాయ్ అభివర్ణించారు. అవినీతికి పర్యాయపదంగా మారిన వ్యక్తి దాని గురించి మాట్లాడుతుంటే షాకింగ్‌గా ఉంది. అపారమైన సంపదను కూడబెట్టుకున్న ఈ కుటుంబం వల్ల బిహార్ వెనక్కి వెళ్లిపోయిందని వ్యాఖ్యలు చేశారు. యాదవ్ కుటుంబసభ్యులు పలు కేసులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ విమర్శలు చేశారు.దీనికిముందు బిహార్ ప్రజలనుద్దేశించి మోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారని ధ్వజమెత్తారు.

## బీహార్ ప్రజలు మార్పు కోరుతున్నారు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 20 ఏళ్ల నితీష్ పాలనలో బీహార్‌లో దిగజారిన అభివృద్ధి, కేంద్ర రాష్ట్రాలలో నరేంద్రమోదీ నితీష్‌కుమార్ పాలనా వైఫల్యాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు చేరవేయాలని సూచించారు. నవంబర్‌లో జరిగే పోలింగ్‌లో ఎన్డీయే కూటమికి ఊహించని షాక్ ఇవ్వాలని, 14వ తేదీన ఫలితాలతో సిఎం నితీష్ కుమార్ ప్రభుత్వాన్ని దించాలని మంత్రి పొంగులేటి కోరారు. ఎన్డీఎ దుష్టపాలన పట్ల ఓటర్లలో మరింత అవగాహన కల్పించాలన్నారు. రెండు దశాబ్దాలుగా బీహార్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, నిరుద్యోగం, రైతుల ఇబ్బందులు, మహిళల భద్రత, కార్మికుల స్థితిగతులు, మౌళిక వసతుల లోపాలు వంటి వాటిని గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా మహాఘట్ బంధన్ స్పష్టమైన ప్రణాళికలను రూపొందించిందన్నారు. బీహార్ అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా మహాఘట్ బంధన్ పనిచేస్తుందని యువత మహిళలు రైతులు కార్మికులు అందరూ కలిసి మహాఘట్ బంధన్‌కు చారిత్రాత్మక గెలుపును అందించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మహాఘట్ బంధన్ తరపున సిఎం అభ్యర్ధిగా తేజస్వి యాదవ్, డిప్యూటీ సిఎంగా సహానీ పేర్లను కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లాట్ ప్రకటించారని తెలిపారు. కానీ ఎన్డీఎ కూటమి తరపున సిఎం అభ్యర్ధిగా ఎవరినీ ప్రకటించలేని దుస్థితిలో ఉన్నారని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. ఇప్పటికే మహాఘట్ బంధన్ ఎన్నికల ప్రణాళిక, ప్రచారాన్ని చూస్తే ప్రజలు ఈ సారి కొత్తపాలనను కోరుకుంటున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయని, బలమైన అభ్యర్థులు రంగంలో ఉన్నందున గెలుపు తథ్యమని మంత్రి పొంగులేటి జోస్యం చెప్పారు.

# స్లీపర్ బస్సుల్లో ప్రమాదాలు ఎక్కువే

### ఇటీవలే రాజస్థాన్‌లో ఇలాంటి ఘోరమే

### స్లీపింగ్ సిస్టమ్‌తో ప్రమాదం నుంచి బయటపడలేని వైనం

**హైదరాబాద్,అక్టోబర్24(నినాదం):**

కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు సజీవ దహనమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 10 రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవే కాదు.. గత కొన్నేళ్లుగా స్లీపర్ బస్సుల్లో జరుగుతోన్న ప్రమాద ఘటనలు ప్రయాణికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు కఠిన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 30 నుంచి 36 బెర్త్‌లు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36`40 మంది ప్రయాణించవచ్చు. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు.. 2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. అయితే బెర్త్‌లను అనుసంధానించే గ్యాలరీతోనే ఇక్కడ సమస్య. ఈ గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. ప్రమాదాల సమయంలో ప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో పరిమిత స్థలం వల్ల ప్రయాణికుల కదలికలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్లే ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువ మంది లోపల చిక్కుకుపోతున్నారని అభిప్రాయపడుతున్నారు. ఇక, స్లీపర్ బస్సుల ఎత్తు కూడా మరో సమస్యగా మారుతోంది. సాధారణంగా వీటి ఎత్తు 8`9 అడుగుల వరకు ఉంటోంది. ఒకవేళ బస్సు ఉన్నట్టుండి ఒక వైపునకు ఒరిగిపోయినప్పుడు.. ప్రయాణికులు కిటికీలను లేదా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లను చేరడం కష్టంగా మారుతోంది. ఈ ఎత్తు వల్ల రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా ఆటంకం కలుగుతోంది. బస్సు ఎక్కి ప్రయాణికులను బయటకు తీసేలోపు మృతుల సంఖ్య పెరుగుతోందని నిపుణులు భావిస్తున్నారు. 300 నుంచి 1000 కిలోమీటర్ల దూరం ఉండే ప్రయాణాలకు స్లీపర్ బస్సులను అధికంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈ బస్సులు రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రయాణిస్తాయి. దీంతో డ్రైవర్‌కు అలసట లేదా మగత వచ్చే ముప్పు కూడా ఎక్కువగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నా.. వాటి పనితీరు, సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. డ్రైవింగ్ సమయంలో తాము నిద్ర మత్తులో ఉంటున్నామని 25శాతం మంది డ్రైవర్లు అంగీకరించినట్లు 2018లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల్లోపు డ్రైవర్లు నిద్రలోకి జారుకునే అవకాశం ఉందని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి. ప్రమాదాల సమయంలో మొదటి రెండు నిమిషాల్లో ప్రతిస్పందించే తీరే అత్యంత కీలకమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు నిద్రలోనే ఉంటారు. సీట్లలో మెలకువగా ఉన్నవారు లేదా ప్రమాదం జరిగిన వెంటనే తేరుకున్న వారు ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక, అప్పర్ బెర్త్‌ల్లో ఉన్నవారు బయటపడటం చాలా క్లిష్టంగా ఉంటోందని అంటున్నారు.ఈ స్లీపర్ బస్సులు తొలుత పశ్చిమదేశాల్లో నడిపేవారు. సిటీల మధ్య వినోద ప్రయాణాల కోసం వీటిని వినియోగించేవారు. ఆ తర్వాత సాధారణ ప్రజా రవాణాలో ఇవి భాగమయ్యాయి. అయితే, వీటిల్లో జరుగుతోన్న ప్రమాదాల



కారణంగా కొన్ని దేశాలు స్లీపర్ బస్సుల వినియోగాన్ని తగ్గించుకుంటున్నాయి. చైనాలో 2009 తర్వాత నుంచి 13 స్లీపర్ బస్సు ప్రమాదాలు జరిగి 252 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో 2012లో వీటి రిజిస్ట్రేషన్లను చైనా నిలిపివేసింది.

**వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమాలు**

**డయ్యూ డమన్లో రిజిస్ట్రేష్..ఆల్టరేషన్**

**సీటింగ్ బస్సును స్లీపర్ బస్సుగా మార్పు**

**తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతూ దందా**

కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని విగత జీవులుగా చేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమ బాగోతం తేటతెల్లం అయ్యింది. ఆ సంస్థ నిర్వహించిన ఈ బస్సు సీటింగ్ క్యారియరే కానీ స్లీపర్ సర్వీస్ కాదని తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్‌లలో టూరిస్టు పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది. తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కమార్ ఈ బస్సును కొనుగోలు చేసి తీసుకుని కేంద్ర పాలిత ప్రాంతమైన డయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడే వేమూరి కావేరి సంస్థ అక్రమానికి తెరలేపింది. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో డయ్యూ డామన్‌లో చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. డయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ .. ఒడిశాలోని రాయగడలో ఆల్టేషన్, ఫిట్‌నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు అల్టేషన్, ఫిట్‌నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు. కేవలం ప్రమాదానికి గురైన బస్సుకు 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ మాత్రమే ఇచ్చారు. కానీ కావేరి ట్రావెల్స్ సంస్థ స్లీపర్ క్యారీయర్‌గా మార్చింది. ఇలా మార్చడం బస్సు సామర్థ్యాన్ని అధిగమించడమే. డయ్యూ డామన్‌లో సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సు రవాణా పన్ను ఒక్క సీటుకు రూ.450 మాత్రమే అదే స్లీపర్ సీటు అయితే రూ.800 అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఛార్జీలు చాలా ఎక్కువ. తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సీటుకు రూ.4500 పన్ను చెల్లించాలి. అదే స్లీపర్ సీటుకు అయితే రూ.12వేల చొప్పును ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఇలా ట్యాక్స్‌లను ఎగవేసేందుకే వేమూరి కావేరి ట్రావెల్స్ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్, ఆల్టేషన్ చేయించింది.

## కావేరి బస్సుపై తెలంగాణలో 16 చలాన్లు

**పెండింగ్‌లో రూ.23,120 ఫైన్లు**

**అనేక ఉల్లంఘన కేసులు ఉన్నట్లు గుర్తింపు**

హైదరాబాద్ :

కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదానికి గురైన బస్సుపై తెలంగాణలో 16 చలాన్లు ఉన్నాయి. రూ.23,120 ఫైన్లు పెండిరగ్‌లో ఉన్నాయి. 2024 జనవరి 27 నుంచి 2025 అక్టోబరు 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిసింది. 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి ప్రవేశించడంతో జరిమానాలు పడ్డాయి. హైస్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ ఉల్లంఘనల పైనా చలాన్లు పడినట్లు తెలిసింది. ప్రమాదానికి గురైన బస్సు 9490 నంబరుతో రిజిస్టర్ అయినట్లు ఏపీ రవాణా శాఖ వెల్లడిరచింది. ఈ బస్సు ఫిట్‌గానే ఉందని, బైక్‌ను బలంగా ఢీకొట్టడం వల్లే బస్సులో మంటలు వచ్చాయని తెలిపింది. 'కావేరి ట్రావెల్స్ పేరిట రిజిస్ట్రేషన్ చేసి బస్సు నడుపుతున్నారు. 2018 మే 2న బస్సును డామన్ డయ్యూలో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ బస్సుకు 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్ జారీ అయ్యింది. ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌గా ఉంది. 2027 మార్చి 31 వరకు ఫిట్‌నెస్ ఉంది. 2026 ఏప్రిల్ 20 వరకు బస్సుకు ఇన్సూరెన్స్ ఉంది. బైక్‌ను బలంగా ఢీకొట్టడం వల్లే బస్సులో మంటలు వచ్చాయి. అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నాం. దర్యాప్తు నివేదిక మేరకు భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం అని రవాణా శాఖ పేర్కొంది.2024 జనవరి 27 నుంచి 2025 అక్టోబరు 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిసింది. 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి ప్రవేశించడంతో జరిమానాలు పడ్డాయి. హైస్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ ఉల్లంఘనల పైనా చలాన్లు పడినట్లు తెలిసింది. అయితే ఇప్పటి వరకు వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాన్యం ఇంక స్పందించిక పోవడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది.



## సిఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

### పెళ్లికి ఆహ్వానిస్తూ పత్రిక అందచేత

**హైదరాబాద్, నినాదం:**

టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ బ్యాచిలర్ లైఫ్ కు గుడ్ బై చెప్పనున్నారు. తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నారు. నటి శిరీష లేళ్లతో వివాహ బంధంలో అడుగుపెట్టనున్నారు. నారా కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. పెళ్లి పనుల్లో బిజీగా ఉన్న నారా రోహిత్.. శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన వివాహానికి రావాలని సీఎంను ఆహ్వానించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నారా రోహిత్ ` శిరీషల వివాహం ఈ నెల అక్టోబర్ 30న హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వివాహ వేడుకలను ఏకంగా నాలుగు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నారా కుటుంబం ఏర్పాట్లు చేస్తోంది. అక్టోబర్ 25న హల్దీ వేడుకతో పెళ్లి సంబరాలు మొదలవుతాయి. అక్టోబర్ 26న సంప్రదాయబద్ధంగా పెళ్లికొడుకు కార్యక్రమం జరగనుంది. అక్టోబర్ 28న మెహందీ వేడుక, 29న సంగీత్ నైట్ నిర్వహించనున్నారు. చివరగా, అక్టోబర్ 30న రాత్రి 10:35 గంటలకు శుభ ముహూర్తాన రోహిత్, శిరీష ఒక్కటవ్వనున్నారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాల నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ` భువనేశ్వరి దంపతులు పెద్దలుగా ఈ వివాహ వేడుకలో పాల్గొననున్నారు. రోహిత్, శిరీషల పరిచయం వెనుక ఒక ఆసక్తికరమైన నేపథ్యం ఉంది. వారిద్దరూ కలిసి నటించిన 'ప్రతినిధి?2' సినిమా షూటింగ్ సమయంలోనే స్నేహం ఏర్పడిరది. అది క్రమంగా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో గత ఏడాది అక్టోబర్ 13న హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో వీరి నిశ్చితార్థం ఘనంగా జరిగింది. అయితే, నిశ్చితార్థం జరిగిన కొద్ది కాలానికే రోహిత్ తండ్రి నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూయడంతో పెళ్లిని వాయిదా పడిరది. దాదాపు ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి తేదీ ఖరారు చేశారు. సినీ పరిశ్రమలో ఈ వివాహం'ఈ ఏడాది అత్యంత ఆకర్షణీయమైన స్టార్ వెడ్డింగ్'గా నిలవనుంది.

## బీసీలను రౌడీలు అనడం.. కేసీఆర్ దొరకు అలవాటే

బీసీలను రౌడీలు అనడం కేసీఆర్ దొరకు అలవాటేనని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కుటుంబాన్ని రౌడీ కుటుంబం అని కేసీఆర్ అగ్రకుల దురహంకారంతో మాట్లాడటం తగదని తీవ్రంగా ఖండించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ దొర పాలనలో నవీన్ యాదవ్ పై ఎన్ని కేసులున్నాయో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నిక జరుగుతున్న ఈ సమయంలో రౌడీషీటర్లను, పోక్సో కేసులున్న వారిని బీఆర్ఎస్ పార్టీలో ఎందుకు చేర్చుకుంటున్నారో కేసీఆరే సమాధానం చెప్పాలన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రజల ఆదరణ పొందుతుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ సంపదను రాబందుల్లా దోచుకున్న కేసీఆర్ కుటుంబీకులు, ఖజానాను ఖాళీ చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించారని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ కూడా ప్రజా వ్యతిరేక విధానాలతో ఆదరణ కోల్పోయిందన్నారు. ఓట్ల కోసం జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి వచ్చే బీఆర్ఎస్, బీజేపీ నాయకులను ప్రజలు నిలదీయాలని, అధికార కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలని బండి సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కెనడీ, జాన్, జోసెఫ్, పీటర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకునేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగించాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరపున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరపున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరపున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరపున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడిరది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

**హైదరాబాద్, నినాదం:**

అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్దిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT AND SESSIONS JUDGE, R.R.DISTRICT,AT: L.B.NAGAR
O.S.No. 414 OF 2025

BETWEEN:
1.Kakularapu Rajitha, W/o. Late Kakularapu Janardhan Reddy,A/a:40yrs, Occ: House wife, R/o. H.No.1-7-195/15/4, Ward No.7, Sri Nagar Colony, Suryapet Municipality & Dist.
2.Kakularapu Kalambica, D/o.Late Kakularapu Janardhan Reddy, A/a:20yrs, Occ:Student, R/o.H.No. 1-7-195/15/4, Ward No.7, Sri Nagar Colony, Suryapet Municipality & District.
3.Kakularapu Meghana, D/o.LateKakularapu Janardhan Reddy, A/a:18 yrs, Occ:Student, R/o.H.No. 1-7-195/15/4, Ward No.7, Sri Nagar Colony, Suryapet Municipality & Dist.
4.Kakularapu Ramulamma, W/o. Venkat Reddy, A/a:65yrs, Occ: Senior Citizen, R/o. Ward No.8, Sri Nagar Colony, Suryapet Munici pality & District. All are presently Residing at Plot No.1, H.No.2-63 /1, Thulasivanam Colony, Munaganoor Village, Abdullapur-met Mandal, R.R.Dist, TS.
.....Plaintiffs

AND

1.The Tahsildar, Abdullapurmet Mandal R.R.Dist, TS.
2.All the Concerned ...Defendants

NOTICE TO ALL CONCERNED

Please take notice that in the above matter the Petitioner had filed case against you (All concerned) and the same is posted for your appearance on 10.11.2025. You are advised to appear on 10.11.2025 at 10.30 A.M. before the said court either in person or through an Advocate filing which, the case will be decided Exparty.

:: SUIT SCHEDULE PROPERTIES ::

SCHEDULE -A:-
An Open Plot bearing No.3, ad measuring 350.5 Sq. yards in Sy No.79/A situated at Munaganoor Village, Hayathnagar Mandal R.R.Dist, and now Abdullapurmet Mandal, Thurkayamjal Municipa- lity, R.R.Dist, T.S, and the boundaries are mentioned in below: NORTH: Plot No.4, SOUTH: Plot No.2, EAST : 30" Wide Road WEST : Plot No.1

SCHEDULE -B:-
All that piece and parcel of the Ground+ First Floor and Second Floor (Ground Floor G-1 &G-2, First Floor, F1 and Second Floor S-1) Having plight area Ground Floor 364 Square feets, First floor 1328 Sq.Feets and Second floor 1328 square feet's total built-up area 3020 Square feet along with undivided share of land admeasuring 167 square yards or 139.62 square meters out of 334 square yards on plot No.1 in Sy No.69/AA, 70/AA, 79/AA, 79/aa, 79/ee and 79 /EE situated at Munaganoor Village, erstwhile under Hayath-nagar Mandal, presently under Abdulla-purmet Mandal, Thurkaya-mjal Municipality, R.R.Dist, T.S, Boundaries for Ground Floor Flat No.G-1 and G-2, NORTH : Parking Area, SOUTH:30 wide road, EAST : Z.P.Road, WEST: Flat No.G-3, Boundaries for First Floor Flat No. F1, NORTH: Open to sky, SOUTH: Open to sky, EAST: Open to sky, WEST: Stair case, Corridor & Flat No.F2, Boundaries for Second Floor Flat No.S1, NORTH : Open to sky, SOUTH: Open to sky, EAST: Open to sky, WEST: Stair case, Corridor & Flat No.S-2

SCHEDULE -C:-
An open plot bearing No.330, East Part, admeasuring 155.5 Square yards in Sy No.530, 533, 524, 531, 532, 540, 541, 542, 547, 537, 538, 529 and 539 situated at Nadurgull Village, Balapur Revenue Mandal, Under Badangpet Municipal Corpo -ration, R.R.Dist, T.S, and the boundaries are mentioned in below: NORTH: Plot No.358, SOUTH: 40 Wide Road, EAST : Plot No.329, WEST : Plot No.330 West Part

SCHEDULE -D:-
An Open plot bearing No.317, admeasuring 202 square yards equivalent to 169 square meters in Sy No.526,527 & 528 situated at Nadurgull Village, Balapur Reven-ue Mandal, Under Badang pet Municipal Corporation, R.R.Dist, T.S, and the boundaries are mentioned in below:NORTH:Neigh bors Land, SOUTH: 30" Wide Road, EAST : Plot No.316, WEST: Plot No.318

SCHEDULE -E:-
An Open plot bearing No.268, ad measuring 101 square yards in Sy Nos. 526, 527 and 528 situated at Nadurgull Village, Balapur Reven- ue Mandal, Under Badangpet Municipal Corporation, Ranga Reddy District, Telangana State and the boundaries are mentioned in below:NORTH: 30" Wide Road SOUTH: Plot No.267, EAST : Plot No.269, WEST : 25" Wide Road

SCHEDULE -F:-
All that the piece and parcel of an Agriculture land in Sy No. 542/ 2/A A, (Ac 0.22 guntas), 542/3/AA (Ac. 0.20 guntas) Total admeasuring Ac.1.02 guntas situated at Nadur-gull Village, Balapur Revenue Mandal, Under Badangpet Munici pal Corporation, R.R.Dist, T.S, and the boundaries are mentioned in below:;NORTH: Neighbors Land , SOUTH: Cart Track and Neigh bors land, EAST : Road, WEST : Agriculture land belongs to vendee

SCHEDULE -G:-
All that piece and parcel of an open plot No.24, admeasuring 120 square yards in Sy No.25 situated at Koheda Village, under Turkaya- mjal Municipality, Abdullapurmet Mandal, R.R.Dist, T.S, and the boundaries are below mentioned; NORTH:Neighbours land in Sy No.25 part, SOUTH: Plot No.23 EAST : Plot No.13, WEST : 30 feet wide road

SCHEDULE -H
The Residential House bearing No.H.No.1-7-195/15/4, Ward No. 17th black, B.Madharam Revenue Village, in Sy No.225 to an admeasuring 136 square yards Suryapet Municipality and Dist, T.S, and the boundaries are mentioned in below: NORTH: 20 feet wide road, SOUTH: Nune Venkatanarayana Place, EAST : Open space of Sangu Kalavathi, WEST : 20 feet wide road

//BY THE ORDER OF THE COURT//
VEERA BABU GANDU
V.ANDEEP KUMAR, Advocates
Off: Plot No. 1, H.No.2-63/1, Thulasivanam Colony, Munaganoor (V), Abdullapurmet (M), R.R.District. Pin: 501 505
Cell: 90300 88996 ,9603636247
Counsel for Petitioners/Plaintiffs

## నేడు నాగుల చవితి

**మల్లూర్ అక్టోబర్ 24 (నినాదం):** నాగుల పుట్ట కు పూజలు పాలు పోస్తే నాగదోషంతో పాటు మొత్తం దోషాలు అన్నీ కూడా తొలగిపోతాయని చాలా మంది నమ్మకం నాగుల చవితి నాడు నాగులను పూజించడం వలన సర్వ రోగాలు తొలగిపోతాయని, సౌభాగ్యవంతులవుతారని నమ్ముతారు. సర్పాలను పూజిస్తే సర్వరోగాలు తొలగిపోతాయట. వైవాహిక జీవితంలో సంతోషం ఉంటుంది అని దాంపత్య దోషాలు, తొలగిపోతాయని నమ్ముతారు. నేడు నాగుల చవితి నాగుల చవితి వేళ నాగులకు పాలు పూజలు వలన మంచి జరుగుతుందని నాగులకు పూజలు చేయడం వలన నాగదోషంతో పాటు మొత్తం దోషాలు అన్నీ కూడా తొలగిపోతాయని అంటారు. అలాగే సౌభాగ్యవంతులవుతారని నమ్ముతారు. నాగుల చవితిని ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా జరుపుతారు. కొన్ని ప్రాంతాల వారు దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక చవితిని నాడు నాగుల చవితిగా జరుపుతారు. అలాగే మరి కొంత మంది శ్రావణ శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితిని జరుపుతారు. నాగుల చవితి నాడు తక్షకుడు, వాసుకి, కర్కోటకుడు, శేషుడు వంటి 100 మంది నాగ ప్రముఖులు పుట్టారని అంటారు. అలాగే వైవాహిక జీవితంలో సంతోషం ఉంటుంది. దాంపత్య దోషాలు, గర్భదోషాలు, అనారోగ్య సమస్యలు తొలగిపో తాయని నమ్ము తారు. కుజ దోషం, కాలసర్ప దోషా నికి అధినేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కనుక పుట్టకు పూజ చేస్తే దోషాలన్నీతొలగిపోతాయని చెబుతారు. కుజదోషం ఉంటే నాగుల చవితి నాడు పూజ చేయడం ఎంతో శుభప్రదం. అని చాలా మంది నమ్మకం

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ రమావత్ వాలు .....రుణగ్రహీత, 2. శ్రీమతి రమావత్ సుజాత, 3. శ్రీమతి రమావత్ దులియా ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-102, తిమ్మాపురం తూర్పు, తిమ్మాపురం బాబుసాయిపేట, తిమ్మాపురం మండలం, దామరచర్ల, మిర్యాలగూడ, తెలంగాణ, ఇండియా - 508207. రుణ ఖాతా నెంబు. AP/HYD/NLGD/A000000280. | 15/05/2025 రూ. 3,78,784/- | 23-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఇండియా -508207, తెలంగాణ, మిర్యాలగూడ, దామరచర్ల, తిమ్మాపురం మం॥, తిమ్మాపురం బాబుసాయిపేట, తిమ్మాపురం తూర్పు వద్ద 20 సంవత్సరాల వయస్సు గల భవనము, మొత్తం 268 చ॥గ॥లు లేదా 224.04 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 341 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్, బ్లాక్ నెం. 02, ఇంటి నెం. 2-102 గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఆర్. హాస్య ఇల్లు, దక్షిణం: జిపి రోడ్డు, తూర్పు: డి. హరియ భూమి, పడమర: డి. సైదా భూమి. | | |
| 2 | 1. శ్రీ శ్రీనివాసులు పూసల ...రుణగ్రహీత, 2. శ్రీమతి రాములమ్మ పూసల ...సహ-రుణగ్రహీత, [illegible] AP/KPL/KMPL/A000000028. | 26/06/2025 రూ. 11,63,260/- | 23-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 3 | 1. కుమారి వీణా కుమారి మాలకొండ ...రుణగ్రహీత, 2. శ్రీ సుజిత్ కుమార్ మాలకొండ ...సహ-రుణగ్రహీత, [illegible] రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 509207. రుణ ఖాతా నెం. AP/HDB/HYDB/A000000837. | 20/06/2025 రూ. 10,02,396/- | 22-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 4 | 1. శ్రీ సర్వేయా మంగలి ...రుణగ్రహీత, 2. శ్రీ కృష్ణ మంగలి, 3. శ్రీమతి అలివేలు మంగలి ...సహ-రుణగ్రహీత, [illegible] 544/1, అమీర్‌పేట్ గ్రా॥, మహేశ్వరం మం॥, రంగారెడ్డి జిల్లా - 509325. రుణ ఖాతా నెం. AP/HDB/HYDB/A000000629. | 20/06/2025 రూ. 9,40,488/- | 23-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] ఆంధ్రప్రదేశ్-509325, హైదరాబాద్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం [illegible] ర్ కాలనీ వద్ద 99 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 5-26 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి [illegible] ఇల్లు, తూర్పు: కుమ్మరి బాలామణి ఇల్లు, పడమర: జిపి రోడ్డు. | | |

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 25.10.2025 (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ అనిల్ భోల హెలవి (రుణగ్రహీత) ఎ/పి - ఇంటి నెం. 3-37, 1, గోవిందు తాండ, బొమ్మలరామారం, మెట్రో, నల్గొండ, తెలంగాణ, ఇండియా - 508126, రుణ మంజూరు తేది: 03/20/2025 (నెల/తేది/సంవత్సరం), మంజూరు మొత్తం - 13,00,000/- (రూపాయలు పదమూడు లక్షలు మాత్రమే), రుణ నెం. KA/CHK/CHKD/A000000373. | 10/6/2025 | 10/16/2025 @ రూ. 13,35,701/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బెలగావి జిల్లా, రాయిబాగ్ తాలూకా, నందికూరలి గ్రామ పంచాయతీ పరిధి వద్ద RDPR E-swattin నెం. 150400801700120234, జి.పి.నెం. 7/529, కొలతలు తూర్పు-పడమర: 9.7536 మీటర్లుమరియు ఉత్తరం-దక్షిణం: 9.7536 మీటర్లు = 101.07 చ॥మీ॥లు గల నివాస ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సొంతము, పడమర: [illegible] | | |

తేది: 25.10.2025, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
రిజిస్టర్డ్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinance.com

అనుబంధము-IV-ఎ (రూల్ 8(6))లోని నిబంధనలు చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ) (రూల్ 9(1))

[illegible]

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనత తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ సత్యనారాయణ ... [illegible] AP/HDB/BNGN/A000000018. | 11/09/2023 & రూ. 64,07,155/- | 07/10/2025 | రూ. 56,33,712/- | 17-నవంబర్-2025న 11:00 గంటలు-14:00 గంటలు |
| 2 | [illegible] AP/HDB/TRKP/A000000068 | 16-11-2024 & రూ. 46,01,996/- | 18-02-2025 | రూ. 43,20,000/- | 17-11-2025న 11:00 గంటలు-14:00 గంటలు |

[illegible]

ప్రదేశం: హైదరాబాద్, తేది: 25.10.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## స్వంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**హుస్సేనీపురాలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, అక్టోబర్ 24(నినాదం) :** పది సంవత్సరాలు బిఆర్ ఎస్ ప్రభు త్వంలో ప్రజలు మోసపో యా రని డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ఊదర గొట్టి ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని ఆనాడైన ఈనాడైన ఇండ్లు నిర్మించి ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. హుస్సేనీ పురా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధిదారు లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భాధ్యు లు షబా నా మహమ్మద్,సమద్ నవాబ్, హనీఫ్,మీరజ్, మసుమ్,ఖలీల్, బషీర్, జాఫర్, ముల్కలా కవిత, అస్తపురం తిరుమల, ఊరడి లత తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09. రీజినల్ ఆఫీస్ : మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా : శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016.

**సవరణ**

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు : హరిప్రియా మెడికల్ & జనరల్ స్టోర్స్, రుణ ఖాతా నెం.లు : 31150310కు సంబంధించి వేలము అమ్మకము ప్రకటన కొరకు ఇ-వేలము అమ్మకము ప్రకటన తేది : 23.10.2025 ఈ వార్తా పత్రికలలో తేది : 24.10.2025న ప్రచురించబడినది. ఈ నోటీసులో వేలము తేది & సమయమును తేది : 30.11.2025కు **బదులుగా 29.11.2025గా చదువుకోవలెను.** మరియు బయానాకు ఆఖరి తేది మరియు సమయమును తేది : 29.11.2025కు **బదులుగా 28.11.2025గా చదువుకోవలెను.** మిగిలిన అన్ని అంశాలలో ఎటువంటి మార్పు లేదు.

తేది : 25.10.2025
ప్రదేశం : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
SHANKARAPALLY
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 24.01.2026 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Elevated Ground floor, H.NO: 5-143/1D/A1, Plot No. 6, Sy No. 218, Near Sub Registration Office, Shankarapally, Ranga Reddy District, Telangana State, Pin - 501203.
Phone No - 08417222494, 09188902298, 08138911814.
Email id : mgsha3898@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

దివ్యశక్తి లిమిటెడ్
(పూర్వపు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్)
దివ్యశక్తి కాంప్లెక్స్,
ఫ్లాట్ నెం.లు 301-304, 3వ అంతస్తు,
7-1-58, అమీర్‌పేట్,
హైదరాబాద్-500 016. ఇండియా
CIN No: L99999TG1991PLC012764

**నోటీసు**

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (LODR) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33ని రెఫర్ చేస్తూ, ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా **30 సెప్టెంబర్ 2025** నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆమోదించి మరియు రికార్డులలోకి తీసుకొనుటకు హైదరాబాద్ వద్ద వీడియో కాన్ఫరెన్సింగ్ (VC)/ ఇతర ఆడియో విజ్యువల్ విధానాల (OVAM) ద్వారా **31.10.2025న ఉ॥ 10.30 గం॥లకు** కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశమును నిర్వహించబడును.

**దివ్యశక్తి లిమిటెడ్ తరపున**
సం/- (ఎన్. హరి హర ప్రసాద్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00354715

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24.10.2025

## కాలనీ వాసుల సమష్టి కృషితో కార్యాలయం నిర్మాణం



**కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి**


**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కాలనీ వాసుల సమష్టి కృషితో కార్యాలయం నిర్మాణం జరిగిందని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం చందానగర్ డివిజన్‌లోని వేమన రెడ్డి కాలనీలో నూత నంగా నిర్మించిన వేమన రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల సమష్టి కృషితో కార్యాలయం నిర్మాణం పూర్తయిన సందర్భంగా, అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి నివాసితుల సంక్షేమానికి ఈ నూతన కార్యాలయం కేంద్రంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు, కాలనీ పెద్దలు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (నినాదం) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు కట్ట మినీ ట్యాంక్ బండ్ పై గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆయనకు మత్స్యకారులు ఘనంగా స్వాగతం పలికారు.వనపర్తి నియోజకవర్గం పరిధిలోని మత్స్యకారుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుం టానన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మత్స్య సహకార సంఘ సభ్యులు, మత్స్యకారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో పత్తి కూలీలకు తీవ్ర గాయాలు



**వేములవాడ, అక్టోబర్ 24(నినాదం) :** చేనులో పత్తి సేకరిస్తుండగా తేనెటీగలు దాడి చేయడంతో 17 మంది కూలీలకు తీవ్ర గాయాలైన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలో చోటు చేసుకుంది. కనగర్తి గ్రామానికి చెందిన 17 మంది కూ లీలు ఉదయం వెంకట్రావుపేట పత్తి చేనులో పని చేస్తుం డగా సమీపంలోని తేనెపట్టు నుంచి ఒక్కసారిగా తేనెటీ గల గుంపు వారిపై దాడి చేసింది. తేనెటీగల దాడి తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలు భయంతో పరుగు లు తీశారు. కూలీల ఆర్తనాదాలు విన్న స్థానికులు, చుట్టు పక్కల పొలాల్లో ఉన్న రైతులు వెంటనే సంఘటనా స్థలా నికి చేరుకు న్నారు. వెంటనే గాయపడిన కూలీలను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

**కూలీలను పరామర్శించిన చల్మెడ..**

తేనెటీగల దాడిలో గాయపడిన కూలీలను బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు పరామర్శించారు. కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలో పత్తి కూలీలపై తేనెటీగలు దాడి చేయగా వేములవాడ, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న చల్మెడ లక్ష్మి నరసింహారావు ఆసుపత్రికి చేరుకొని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మంతెన సంతోష్, గున్నాల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

**కోదాడ పట్టణ సీఐ శివశంకర్**

**కోదాడ, అక్టోబర్ 24(నినాదం):** రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని కోదాడ పట్టణ సీఐ శివ శంకర్ అన్నారు.. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.అనంతరం రక్తదానం చేసిన వారికి సీఐ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ... అసాంఘిక శక్తుల నుంచి సమాజాన్ని కాపాడే ప్రయత్నంలో అనేక మంది పోలీసులు ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. మనమందరం ప్రశాంతంగా ఉన్నామంటే వారి త్యాగాల ఫలితమేనని తెలిపారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం నిర్వహించామని తెలిపారు. రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ దశరథ్,టౌన్ ఎస్ఐ సుధీర్, ట్రాఫిక్ ఎస్సై




అంజిరెడ్డితదితరులు సిబ్బంది పాల్గొన్నారు

## "చెత్త" శుద్ధికి పాట్లు..

**దీపావళి టపాసుల షాపులతో అద్వానంగా ప్రకాశం స్టేడియం..**
**వర్షాల మూలంగా కష్టతరంగా వ్యర్థాల తొలగింపు**
**కార్మికులకు ప్రహసనంగా మారిన పరిస్థితి**
**క్రీడాకారులు, వాకర్స్ కు తప్పని తిప్పలు..**
**తొలగింపునకు మరో రెండు రోజులు పట్టే అవకాశం**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్24(నినాదం) :** దీపావళి పండుగ సందర్భంగా ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన దుకాణాల్లో టపాసులు కొని ఎంతో సంబురంగా వేడుకలు చేసుకుని ఆనందాల వెలుగులు నింపుకున్నాం. కానీ ఈ షాపుల మూలంగా ఏర్పడిన చెత్త తొలగింపు మాత్రం కార్మికులకు ప్రహసనంగా మారింది. దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రకాశం స్టేడియంలో పండుగకి మూడు రోజుల ముందు నుండి ఇక్కడ షాపులు ఏర్పాటు చేసి అమ్మకాలు చేపట్టారు. పండగకి తర్వాత రోజు వరకూ కూడా ఇక్కడ షాపులు నిర్వహించారు. అయితే వాటిని తొలగించడంతో ప్రకాశం స్టేడియంలో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయింది. వాటి తొలగించేందుకు సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవడంలో ఆలస్యం కావడంతో ఈ లోపు వర్షాలు పడ్డాయి. దీంతో గ్రౌండ్ లో చెత్త మొత్తం చిత్తడిగా మారింది. ఇది తొలగించాడానికి కార్మికులకు పెద్ద సమస్యగా మారింది. దీంతో ఉదయం, సాయంత్రం సమయాల్లో గ్రౌండ్ కి వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఈ చెత్త తొలగింపునకు కార్మికులకు మరో రెండు రోజుల పాటు సమయం పట్టే అవకాశం ఉంది. ప్రకాశం స్టేడియంలో నిర్వహణ విషయంలో సింగరేణి అధికారులు తగిన శ్రద్ధ తీసుకోవడం లేదని, వెంటనే సమస్యలు పరిష్కరించి క్రీడాకారులకు, వాకర్స్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి దుర్గా కంపెనీలో డ్రగ్స్‌పై యుద్ధం

## మాదకద్రవ్యాల నిర్మూలనంపై ప్రతిజ్ఞ చేపించిన డిఎస్‌పి




**మణుగూరు అక్టోబర్ 24 (నినాదం):** మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ సరఫరా వినియోగంపై మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు యుద్ధం ప్రకటించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలన సరఫరాపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. శుక్రవారం సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న దుర్గా కంపెనీలో వందలాది మంది కార్మికులు పనిచేస్తు న్నారు. ఆకస్మికంగా దుర్గా కంపెనీ లో పనిచేస్తున్న కార్మికుల గృహాలు నివాస స్థలాలపై మెరుపు దాడు లు నిర్వహించారు. అనంతరం డ్రగ్స్‌పై కలిగే ప్రభావా లను అక్కడ పనిచేస్తున్న కార్మికులకు వివరిస్తూ హెచ్చరికలతో కూడిన వివరణ అందించారు. ఈ సందర్భంగా మణుగూరు డిఎస్పీ రవీంద్రారెడ్డి మాట్లా డుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజల్లో చైతన్యం రిచేందుకు డ్రగ్స్ వినియోగం సరఫరాపై అవగాహన కల్పిస్తూ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిం చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పనిచే స్తున్న కార్మికుల పరిస్థితులపై వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్ వినియోగం సరఫరాపై కలిగే అనర్ధాలను అవగాహన సదస్సులో కార్మికులకు వివరించారు. దీనిలో భాగంగానే మణుగూరు సబ్ డివిజన్లో డ్రగ్స్‌గంజాయి మాదిగ ద్రవ్యాలకు అల వాటు పడుతున్న యువతను చైతన్యపరిచేందుకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ గంజాయి వలన కార్మికులు గాని ,యువకులు గాని సర్వస్వం కోల్పోయి నిర్వాగ్యులాగా మిగిలిపోతు న్నారని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగించిన యువకులలో అనేక రోగాలతో బాధపడుతున్నారని డ్రస్సు వినియోగంలేని రోజుల్లో శరీరంలో ముఖ్య మైన భాగాలు పనిచేయక అయోమయంలో గురవు తున్నారని యువతను హెచ్చరించారు. మత్తు పదా ర్ధాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చా రు. మత్తుపదార్దాలకు అలవాటు పడినకుటుం బాలు చిన్నాభిన్నం అయిపోయి రోడ్డు న పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు గాని యువకులు గాని గంజాయి డ్రగ్స్ లాంటి మత్తుపదా ర్ధాలకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. చట్ట విరుద్ధంగా గంజాయిని సేవించిన సరఫరా చేసిన మరి ఇతర సంబంధాలు కలిగి ఉన్న కఠిన చర్యలు తీసుకుంటామని అటువంటి వారిపై పిడి యాక్ట్ చట్టాలను నమోదు చేసి జైలుకు పంపి స్తామని హెచ్చరించారు. దుర్గాకంపెనీలో పనిచేస్తున్న కార్మికు లతో గంజాయి డ్రగ్స్ మత్తుపదార్దాలను పూర్తిగా నిషేధిస్తామని కార్మికులందరి తో డి.ఎస్.పి ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలోఎస్సై నగేష్ స్థానిక పోలీసులు సీఐవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మున్నేరు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: కలెక్టర్ అనుదీప్

### భూ సేకరణ, రిటైనింగ్ వాల్, తీగల వంతెన పనులపై సమీక్ష




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 24(నినాదం)** ఖమ్మం మున్నేరు నదిపై జరుగుతున్న అభి వృద్ధి పనులు నిర్దేత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్ర వారం కలెక్టర్ నగరంలో మున్నేరు నది రిటైనింగ్ వాల్, తీగల వంతెన (కేబుల్ బ్రిడ్జ్) నిర్మాణ పనులు, అలాగే భూ నిర్వాసి తులకు కేటా యించే లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిపుణుల కమిటీ రూపొందించిన డిజైన్‌ల ప్రకారం మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ రెండు వైపులా సమాంత రంగా నిర్మాణం కొనసాగించాలని పేర్కొన్నా రు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసర మైన భూ సేకరణను వేగంగా పూర్తి చేయా లని, ఇందుకోసం అదనపు బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్వా సితులకు అందించనున్న 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వెంచర్‌లో ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు, ఓవర్ బ్రిడ్జ్, కనెక్టివిటీ వంటి సదుపాయాలతో ప్రత్యేక అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు కేటాయించే భూముల వివరాలు, లేఔట్ నిర్మాణం, రహదారి సదుపాయాలపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని అన్నారు. మున్నేరు కేబుల్ బ్రిడ్జ్ పనులు వేగంగాసాగు తున్నాయని, నిర్దేత గడువులోపు పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందించా లన్నారు. వంతెన నిర్మాణం వల్ల ఎవరూ నష్టపో కుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్‌అండ్‌బీ ఎస్‌ఇ యాకూబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ డిఇ రమేష్‌రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదు లు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మంలో డా.తుమ్మల యుగంధర్ పర్యటన



**ఖమ్మం, అక్టోబర్ 24(నినాదం):** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఖమ్మం నగరంలోని పలు డివిజన్లో ప్రకటించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని 37,38,39,42 డివిజన్ లోని పలు ప్రాంతాల్లో పర్యటన లో భాగంగా ఉదయం 6 గంటల నుండి ఖిల్లా ప్రహరీ గోడ ప్రాంతం మొత్తం కలియ తిరిగి గోడ ప్రాంతంలో ఉన్న పిచ్చి చెట్లను , వ్యర్ధాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్లో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనమాను పరామర్శించిన మెయిన్ ప్రెస్‌క్లబ్



**మధిర, అక్టోబర్ 24 (నినాదం):** ప్రమాదవశాత్తు కాలుఫ్రాక్చర్అయిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత గౌరవాధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి)ను ప్రెస్‌క్లబ్‌సభ్యులు శుక్రవారం పరామర్శించారు. వారి ఆరో గ్యం విషయంపై మధిర మెయిన్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి పార్శ్వపు అరుణ్,కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, సహాయ కోశాధికారి యడవల్లి శ్రీధర్, సహాయ కార్యదర్శి చారు గుండ్లలక్ష్మీ, నరసింహమూర్తి, బాణాల శంకరాచారి తదితరులు అడిగి తెలుసుకున్నారు.

### కాంగ్రెస్ కొత్త కార్యాలయానికి

## ప్రభుత్వం భూమి కేటాయింపు



**ఖమ్మంప్రతినిధి,అక్టోబర్ 24 (నినాదం):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కొత్త కార్యాలయం నిర్మించడా నికి ప్రభుత్వం ఒక ఎకరం భూమిని కేటాయించింది. ఈ ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం గురువారం ఆమోదించింది ప్రస్తుతం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం పాతభవనంలో ఉండటంతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకుస్థలం తగినంత లేదు ఈ నేపథ్యంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త కార్యాలయం అవసరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ 2024 ఫిబ్రవరి 21న రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అం దించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఈవినతిని సానుకూలంగాపరిగణించి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖరాసిపార్టీకి శాశ్వత కార్యాల యం ఏర్పాటుకుభూమి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో బుర్హాన్‌పు రంలోని ఎన్ఎస్పీ సర్వే నంబర్ 93లో భూమి కేటాయింపును ఆమో దించారు. మంత్రి వర్గ నిర్ణయంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు ధన్యవాదాలు తెలిపారు. ఈచారిత్రాత్మక నిర్ణయం తో ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సా హం వ్యక్తమైంది. భవిష్యత్తులో ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త కార్యాలయం నిర్మించబడేలా ప్రణాళికలు మొదలయ్యాయి.

## శ్రీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్24(నినాదం):** రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా పేదల సొంతింటి కల సాకారం చేసిన జనహృదయ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి స్థానిక నాయకులు కార్యకర్తలు జరుపుకోవాలని తెలిపారు. దీనికి సంబందించిన ప్రణాళిక రూపకల్పన వివరాలను సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాసరెడ్డి, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, పోస్ట్ ఆఫీస్ వాసు, కేకే శ్రీను, గొల్ల శ్రీను, కున్సోత్ కిషన్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు రామ్మూర్తి, మహిళ నేతలు రుక్మిణి, హైమావతి, రమాదేవి, పుష్ప, వాణి, సంద్య, అరుణ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి, ప్రసన్న కృష్ణ




**ఖమ్మం, అక్టోబర్ 24(నినాదం):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46 డివిజన్ పరిధిలోని ప్రధాన పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించి వాడికి సిబ్బందితో కలిసి కార్పొరేటర్ పరిష్కరించారు. శుక్రవారం కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ డివిజన్‌లో ఉన్న సమస్యలను పర్యవేక్షించారు. ప్రధానంగా మంత్రి తుమ్మల సహకారంతో ఇటీవల నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఎప్పుడు మురికి నీళ్లు నిలువ ఉండి ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నందున, ప్రత్యేక వాహనం ద్వారా మురుగును తొలగించి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. అదేవిధంగా ఫిషరీస్ ఆఫీస్ వెనుక భాగం నుండి ఎస్బిఐ బైపాస్ రోడ్ వరకు గల కాలువలో గల మురికి వ్యర్థాలను జెసిబి తో తొలగించడం జరిగింది. సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, మున్సిపల్ శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, జవాన్ శ్రీనివాస్, నాయకులు ఎమ్మే రామకృష్ణ, నర్సిరెడ్డి, మురళి, ఓరుగంటి రాజనరేష్, మున్సిపల్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# డివిజన్లోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

### ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసిన డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం, అక్టోబర్ 24(నినాదం ):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్లో ఉన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. శుక్రవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ను కలిసి సమస్యలతో ఉన్న వినీత పత్రాన్ని అందిం చారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్ ల కార్పొరేటర్, ముఖ్య నాయకులతో మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమావేశం అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లో ఉన్న సమస్యలపై వారు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారని యుగంధర్ అన్నారు. ఈ సందర్భంగానే మంత్రి ఆదేశాల ప్రకారం స్థానిక నాయకులతో కలిసి డివిజన్ లో ఉన్న సమస్యలను పరిశీలించడం జరిగిందని అన్నారు.

# ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ



**గుండాల, అక్టోబర్ 24 (నినాదం):** గుండాల మండలంలో పగడిద రాజు గద్దెల వద్ద జిల్లా అధ్యక్షులు దుగ్గారపు వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశానికి తుడుం దెబ్బజాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని కొన్ని అంశాలపైన సుదీర్ఘంగా చర్చించి కొన్ని తీర్మానాలు చేసుకోవడం జరిగింది. తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నవంబర్ 3న లంబాడాలను తొలగించాలని డిమాండ్ తో ఏటుర్నా గారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తుడుందెబ్బ కార్యకర్తలను ఉద్దేశించి పిలుపునివ్వడం జరిగింది. 1976లో లంబాడాలను ఎస్టీ తెగలలో కలపడం వలన వివిధ రాష్ట్రల నుండి వలసలు పెరిగి ఆదివాసీలకు చెంద వలసిన ఉమ్మడి రిజర్వేషన్లను విద్యా,ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లను అనుభవిస్తున్నారు. ఏజెన్సీలో లేక పోయినా ఏజెన్సీ సర్టిఫికెట్ పొంది ఏజెన్సీలో ఉన్న పెట్రోల్ బంకులు, గ్యాస్ డీలర్లు, వైన్స్ షాపులు పొంది ఆదివాసులుకు చెందకుండా అక్రమంగా లాక్కుంటున్నారు. ఉన్నత మైన చదువులు ఐఏఎస్,ఐపీఎస్,ఎంబీఏ, ఎంబిబిఎస్ సీట్లను ఆదివా సులకు రాకుండా అడ్డుకుంటున్నారు. ఈ విధంగా అనేకవిధాలుగా అడ్డుకుంటున్నారు. ఇంకా సుదీర్ఘ కాలం ఎస్టి తెగలలో లంబాడీలు కొనసాగితే ఆర్థికంగాఎదిగి మనలను ఏజెన్సీలో కూలీలుగా, పాలేర్లుగా మార్చే అవకాసం ఉన్నది లంబాడాలను ఎస్టి జాబితా నుండి తొలగిం చాలని డిమాండ్‌తో ఐటిడిఏ ఎటూరినాగారం ముట్టడి కార్యక్రమాని విజయవంతం చేయాలనిఆదివాసీలకు పిలుపు నిస్తున్నాం. ఈ సమా వేశంలో చేసిన తీర్మానాలు 5 డిమాండ్ల తో నవంబర్ 15 వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీ ధర్నా తహసీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వడం. నవంబర్ 20వ తేదీన ఐటిడిఏ ముందు ధర్నా పిఓ కి వినతి పత్రాలు ఇవ్వడం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వట్టం కన్నయ్య రాష్ట్ర అధ్యక్షులు, ధనసరి రామమూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు, పూనెమ్ శ్రీనివాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వజ్జ యర్రయ్య జిల్లా ఉపాధ్యక్షులు, మోకాళ్ళ కన్నయ్య జిల్లా కార్యదర్శి, ఇమ్మడి నాగేశ్వర్ రావు జిల్లా సహాయ కార్యదర్శి,ఈసం సాంబయ్య జిల్లా ప్రసార కార్యదర్శి,కుంజకుమార్ జిల్లా ప్రచార కార్యదర్శి, గోవింద్ నర్సింప రావు గుండాల మండల అధ్యక్షులు,పడిగ నారాయణ మణుగూరు మండల అధ్యక్షుడు, వట్టం నాగేంద్ర టేకులపల్లి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం... తల్లీ, బిడ్డ క్షేమం



**కల్వకుర్తి, అక్టోబర్ 24 (నినాదం) :** 108 అంబులెన్స్ లో గర్భిణీ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చిన ఘటన శుక్రవారం కల్వకుర్తి మండలంలో చోటుచేసుకుంది. వివ రాలు ఇలా ఉన్నాయి. కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామానికి చెందిన మహేశ్వరి (25)కి నెలలు నిండాయి. శుక్రవారం మధ్యాహ్నం పురిటి నొప్పులు వచ్చాయి. ఎలాంటి వాహనాలు లేకపోవడంతో గర్భిణీ కుటుంబ సభ్యులు 108కి సమాచారం ఇచ్చారు. దీంతో 108 వాహనంలో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న దారిలో పురిటి నొప్పులు అధికం అయ్యాయి. దాంతో మార్గ మధ్యలో కుర్మిద్ద శివారులో అంబులెన్స్ ఆపి అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వరప్రసాద్, పైలట్ అశోక్‌లు గర్భిణీ కుటుంబ సభ్యుల సహకారంతో అంబులెన్స్‌లోనే సుఖప్రసవం చేశారు. మహేశ్వరి పం డంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. వారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు తల్లి,బిడ్డను పరీక్షించి తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.

## పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

### మధిర డిపో మేనేజర్ డి శంకర్



**మధిర, అక్టోబర్ 24 (నినాదం):** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా భక్తుల కోరిక మేరకు పుణ్యక్షేత్రాలకు బస్సు లు నడుపుతున్నట్లు మధుర డిపో మేనేజర్ డి శంకర్ తెలిపారు. అన్నవరం, పంచారామాలు, అరుణాచలంకు సంబంధించిన కరపత్రమును డిపో మేనేజర్ శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. డిపో మేనేజర్ మాట్లా డుతూ పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శైవ క్షేత్రాలకు మధిర డిపో నుండి పంచారామాలకు, అన్నవరం కు అదేవిధంగా అరుణాచలానికి (కార్తీక పౌర్ణమి కి) బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఈ సదవకాశాన్ని మధిర, పరిసర ప్రాంతాల ప్రయాణికులు, భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. చార్జీ వివరములు. అన్నవరం (ఒకవైపు చార్జి మాత్రమే) పెద్ద లకు రూ.770, పిల్లలకు రూ.430 పంచారామాలు (రాను పోను కలిపి) పెద్దలకు రూ.2000, పిల్లలకు రూ.1020.వివరాలకు 6301151730 నెంబర్లను సంప్రదించగలరు.

## పలు కుటుంబాలకు లింగాల కమల్‌రాజు పరామర్శ





**మధిర, అక్టోబర్ 24 (నినాదం):** బోనకల్లు మాజీ జెడ్పిటిసి (బాణావతి కొండ) బావ అయిన కొండ ఇటీవల అనారోగ్యంతో మరణించటం జరిగింది అలాగే రామాపురం గ్రామ మాజీ సర్పంచ్ అయినా గుడిపూడి వీరభద్రం మరణించడం జరిగింది అలాగే కలకోట గ్రామ మత్స్య సహకార సంఘం మాజీ చైర్మన్ జాషువా మరణించడం జరిగింది. మరణించిన వారి పార్థివదేహాలకు ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజ్ నివాళులు అర్పించి తదనంతరం మరణించిన వారి కుటుంబాలను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో బోనకల్లు మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల నాయకులు పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, కొమ్మినేని ఉపేందర్, యం గల కనకయ్య, కొండలరావు, రాధాకృష్ణ, అబ్బూరి బాబు, వీరితోపాటు మార్జీ సర్పంచులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మావోయిస్టు బంద్..

### క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ



**గుండాల, అక్టోబర్ 24(నినాదం):** గుండాల మండలంలోని రోళ్లగడ్డ సమీపంలో సీఐ రవీందర్, ఎస్సై సైదా రఫూఫ్ లు సిబ్బందితో కలిసి శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగించే ప్రతీ వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మావోయిస్టు బంద్ నేపథ్యం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని తెలిపినారు. మావోయిస్టులకు ఎవరైనా సహకరించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే వారికి తగిన గుర్తింపు

### తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ పిలుపు





**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 24: (నినాదం):** రాజకీయంలో రాణించాలనుకునే యువ తకు తమ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుం దని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలం గాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తృత మైన ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు కార్యాచరణ రూపొం దించామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం యువతీ యువకులకు కనిపిస్తున్నామని, సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పిటీసీ, ఇతర ఎన్నికల్లో జరిగిన ఆ ఎన్నికలలో పోటీ చేసేందుకు తమ పార్టీ అవకాశం కల్పిస్తుంది అన్నారు. బి ఫామ్ తక్షణమే అందజేసి వాటికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ మరింత బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే అనేక జిల్లాలలో పర్యటనలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నామని, ప్రజా ప్రతినిధు లుగా ఎన్నిక అయ్యేందుకు తమ పార్టీ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని, యువతీ యువకులు రాజకీయ చైతన్యం కలిపినప్పుడే ఈ సమాజం మరింత ముందుకు వెళుతుందని, ప్రజలకు సేవ చేయాలని దృక్పథం కలిగి ఉండాలని అటువంటి వారిని తమ పార్టీ సంపూర్ణంగా ఆహ్వానిస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ స్టార్ క్యాంపినర్, ఐ ఐ ఎస్ రిటైర్డ్ అధికారి కోనప్పరెడ్డి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర నేతలు స్టీవెన్, మేకల సారయ్య, చెరుకూరి రత్నరాజు, జాను ప్రభాకర్, జన్ను జాన్ తదితరులు పాల్గొన్నారు.

# యువ కమ్యూనిస్టులతో పార్టీకి పూర్వ వైభవం : కూనంనేని

### సీపీఐలో చేరిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల రమేష్

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబరు24(నినాదం)** యువ కమ్యూనిస్టులతోనే కమ్యూనిస్టు పార్టీ సీపీఐకి పూర్వ వైభవం వస్తుందని,కామ్రేడ్ చింతల. రమేష్ పార్టీలో చేరడంతో చాలా సంతోషంగా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని. సాంబశివరావు వెల్లడించారు. స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో సీపీఐ జిల్లా కార్యాలయంలో సిపిఎం యువజన విభాగం డి.వై. ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు చింతల.రమేష్, చిమ్మపూడి గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శి రెమల్లె.జైపాల్, శాఖ సభ్యులు జ్యోతిబస్,చంద్రమ్మ, మల్లెంపాటి. రమేష్ లతోపాటు మరికొంతమంది కార్యకర్తలు సిపిఎంకి మూకుమ్మడిగా రాజీనామాలు చేసి సీపీఐ రాష్ట్ర కార్య దర్శికూనంనేని. సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులుభాగం. హేమంత్ రావు,జిల్లా కార్యదర్శి దండి. సురేష్ ఇతర జిల్లా నాయకత్వం సమక్షంలో సీపీఐ పార్టీలో చేరడం జరిగింది. చింతల. రమేష్‌కి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, యం.ఎల్.ఏ కూనంనేని. సాంబశివ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగ ఆహ్వా నించడం జరిగింది. సభలో ఆయన మాట్లాడుతూ యువ కమ్యూనిస్టులతోనే కమ్యూనిస్ట్ పార్టీలు బలో పేతం అవుతాయని, చిమ్మపూడి గ్రామం నుండి గత 15 సంవత్సరాలుగా వామపక్ష ఉద్యమా లలో పనిచేసిన చింతల.రమేష్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. డిసెంబర్ 26న కమ్యూనిస్ట్ పార్టీ వందేళ్ల వేడుక ఉద్యమాల గుమ్మం ఖమ్మం అయిందని అయిదు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని ఖమ్మం జిల్లాలో ఉన్న పార్టీ శ్రేణులు అహర్నిశల కృషి చేసి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసభలో సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు భాగం. హేమంత్ రావు,రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మెన్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి. సురేష్ గార్లు మాట్లా డుతూ జిల్లాలో డిసెంబర్ 26న జరిగే భారీ బహిరంగ సభ ద్వారా సీపీఐపార్టీకి పూర్వవైభవం తీసుకురా వాలని, పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయా లని పార్టీని బలోపేతం చేయాలనివారు పిలుపుని చ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు జానీమి యా, గోవిందరావు, సలాం, సింగు నరసింహారావు, మేకల శ్రీనివాసరావు, పోటు కళావతి, సీతామహాలక్ష్మి, తాటి వెనకటేశ్వరావు పగడాల మల్లేష్, యానాల సాంబ శివారెడ్డి, రఘునాథ పాలెం మండల కార్యదర్శి శాకమూరి శ్రీనివాస్ విద్యార్థి, యువజన నాయకులు నానా బాల రామకృష్ణ, ఇటీకల రామకృష్ణ, మడిపల్లి లక్ష్మణ్ సమితి సభ్యులు తాటి నిర్మల, శ్రావన్, సైదా, నాగుల్ మీరా, జూల. వెంకటేశ్వర్లు, ప్రొదు టూరు. వెంకటరెడ్డి, గాడిచర్ల. సత్యనారాయణ రఘుంధపాలెం మండల, చిమ్మపూడి గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు నవీన్

## ఆరుగురిని కాపాడిన యువకుడు

**కర్నూలు, అక్టోబర్24(నినాదం):** జిల్లాలో ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి దగ్ధం కావడం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపింది. ఈ సమయంలో ఓ యువకుడు సమయస్ఫూర్తి ప్రదర్శించి ఆరుగరిని కాపాడాడు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును బైక్ ఢీకొనడంతో చెలరేగిన మంటలు పలువురి ప్రాణాలను బలి తీసుకున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 39మంది ప్రయాణికులు ఉన్నారు. మంటల్లో చిక్కుకుని 19మంది సజీవ దహనం కాగా.. మిగతా ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. అద్దాలు పగలగొట్టి బస్సు నుంచి బయటపడిన కొందరు ప్రాణాలను దక్కించుకున్నారు. ప్రయాణికుల్లో కొందరిని నవీన్ అనే వ్యక్తి తన కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. క్షతగాత్రుల పాలిట ఆపద్బాంధవుడిలా నిలిచారు. ఆ సమయంలో ఏం జరిగిందనే విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. హిందూపూర్ నుంచి నంద్యాలకు తాను వెళుతుండగా ఘటనా స్థలంలో బస్సు మంటల్లో దగ్ధమవుతూ కనిపించిందని నవీన్ చెప్పారు. బస్సులో నుంచి బయటపడ్డ ఆరుగురిని తన కారులో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. బస్సు చుట్టూరా మంటలు వ్యాపించాయని, వాహనాన్ని సమీపించే అవకాశమే లేకుండా పోయిందని వాపోయారు. రమేశ్ అనే ఓ ప్యాసెంజర్ బస్సు అద్దం పగలగొట్టుకుని బయటకు వచ్చినట్టు అతడు తెలిపారు. అది మనిషి పట్టేంత వెడల్పు కూడా లేకపోవడంతో కొందరికి గాజు గుచ్చుకుని గాయాలయ్యాయని వెల్లడించారు. ఆరుగురు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ఇక పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమా రెడ్డి.. బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి పోలీసులు సమాచారం అందించారు. బస్సును బైక్ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. టూ వీలర్ నడుపుతున్న వ్యక్తి పక్కకు పడిపోగా బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఈ క్రమంలో పెట్రోల్ లీక్ కావడంతో ఒక్కసారిగా చెలరేగిన మంటలు బస్సును దగ్ధం చేశాయి. బస్సు డ్రైవర్లలో ఒకరు పరారవ్వగా.. మరొకరు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు.

# మంటలు గుర్తించి కిందకు దూకా..

## ప్రాణాలతో బయటపడ్డ ఆకాశ్

**కర్నూలు, అక్టోబర్24(నినాదం):** కర్నూలు జిల్లాలో వేమూరి కావేరి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురి కావడంతో పలువురు సజీవదహనమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాద సమయంలో కొందరు ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. ప్రాణాలతో బయటపడిన ప్రయాణికుడు ఆకాశ్.. ప్రమాదం జరిగిన తీరును వివరించారు. తాను దీపావళికి హైదరాబాద్ వచ్చి తిరిగి బెంగళూరు వెళ్లేందుకు బస్సు ఎక్కగా పెద్దఎత్తున మంటలు వచ్చాయి. వెంటనే బస్సు అద్దం పగలగొట్టి బయటకు దూకేశాను. నాతో పాటు బస్సులో నుంచి మరో ఇద్దరు బయటకు దూకారని ఆకాశ్ వివరించారు.

HINDUJA HOUSING FINANCE

# హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015

## అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీసును జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామాలు | రావలసిన బకాయి మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | భౌతికముగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ రేనాటి సత్యనారాయణ రెడ్డి, తండ్రి కేశవ రెడ్డి ..రుణగ్రహీత 2. శ్రీమతి రేనాటి అమరావతి, ..సహ-రుణగ్రహీత. అందరి నివాసం: డోర్ నెం. 2-395, ముత్తాల, పాపంపల్లి, ఆత్మకూర్, అనంతపూర్ జిల్లా - 515751. LAN NO : AP/ANP/ANPR/A000000068. | 08.10.2025 నాటికి రూ. 10,78,416/- (రూపాయలు పది లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల పదహారు మాత్రమే) | 13.01.2025 మరియు మొత్తం రూ. 10,00,279/- | 18-10-2025 |
| | **ఆస్తి వివరణ:** అనంతపూర్ జిల్లా, ఆత్మకూర్ మండలం, గొరిదిండ్ల/ ముత్తాల గ్రామ పంట పొలాల పరిధిలో అనంతపూర్ రూరల్ ఎస్ఆర్‌డి మరియు అనంతపూర్ ఆర్‌డిలో గల ఆస్తి. భూమి స్వభావం: ప్రభుత్వ మెట్ట సర్వే నెం. 136, ఎ . 0.02.95 పైకి, హెచ్.ఎస్. 0.0.004. సరిహద్దులు: తూర్పు: రాస్తా, దక్షిణం: చిన్న గంపన్న భూమి, పడమర: ముత్యాల ఇల్లు, ఉత్తరం: రాస్తా. కొలతలు: తూర్పు-పడమర: 40' లేదా 12.19 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 32' లేదా 9.75 మీటర్లు విస్తీర్ణము 2.95 సెంట్లు లేదా 142.22 చ.గ.లు ఇంటి ట్యాక్స్ రశీదు ప్రకారం డి.నెం. 2-395, అసెస్‌మెంట్ నెం. 590. | | | |
| 2 | 1. శ్రీ కంసాలి బాలు (మరణించినారు) ...రుణగ్రహీత. 2. శ్రీమతి కె.భారతి భర్త కె.బాలు. నివాసం: ఇ.నెం. 11-47/1ఎ, కొత్తపేట, డోన్ (గ్రా॥ & మం॥) కర్నూలు జిల్లా పిన్ కోడ్ 518222. ....సహ-రుణగ్రహీత. 3. శ్రీ కె. గిడ్డయ్య ఆచారి తండ్రి కె.పుల్లప్ప ఆచారి, నివాసం: ఇ.నెం. 3-93ఎ సేసంగుంతల (గ్రా॥), డోన్ (మం॥), కర్నూలు జిల్లా పిన్ కోడ్ 518222. ....సహ రుణగ్రహీత, శ్రీ కంసాలి బాలు (మరణించిన చట్టబద్ధ వారసులు) 1. కంసాలి బాలాజీ తండ్రి కె. బాలు 2. కంసాలి మంజు తండ్రి కె. బాలు. ఇరువురి నివాసం: ఇ.నెం. 11-47/1ఎ, కొత్తపేట, డోన్ (గ్రా॥&మం॥) కర్నూలు జిల్లా పిన్ కోడ్ 518222. LAN NO : AP/KUR/KURL/A000000048 & AP/KUR/KURL/A000000589 | 05.02.2025 నాటికి రూ. 13,62,710/ (రూపాయలు పదమూడు లక్షల అరవై రెండు వేల ఏడు వందల పది మాత్రమే) | 13.11.2024 మరియు మొత్తం రూ. 12,62,077/- | 23-10-2025 |
| | **ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, డోన్ మరియు కర్నూల్ పరిధిలో కర్నూల్ జిల్లా, డోన్ మండలం, ఉంగరానిగుండ్ల గ్రామ పంచాయతీ, సేసంగుంతల గ్రామంలో సర్వే నెం. 37లోని నెం. 3/38 గల ఇల్లు యావత్తు. సరిహద్దులు: తూర్పు: విక్రయదారుల స్థలం, పడమర: రంగారెడ్డి ఇల్లు, ఉత్తరం: రాస్తా, దక్షిణం: బత్తిని కృష్ణయ్య స్థలం (బిల్డింగ్ నిర్మిత ఏరియా గ్రౌండ్ ఫ్లోర్: 1214.169 చ.అ.లు) | | | |
| 3 | 1. శ్రీ తలారి అనేష్ తండ్రి తలారి పెద్దన్న ...రుణగ్రహీత. 2. శ్రీమతి తలారి లక్ష్మి దేవి ...సహ-రుణగ్రహీత. అందరి నివాసం: ఇ.నెం. డి.నెం. 1-53బి, ముత్తాల, ఆత్మకూరు, అనంతపూర్ జిల్లా, పిన్ కోడ్ 515751. LAN NO : AP/ANP/ANPR/A000000085 | 15.11.2024 నాటికి రూ. 5,58,091/- (రూపాయలు ఐదు లక్షల యాభై ఎనిమిది వేల తొంభై ఒకటి మాత్రమే) | 15.11.2024 మరియు మొత్తం రూ. 5,58,091/- | 18-10-2025 |
| | **ఆస్తి వివరణ:** అనంతపూర్ జిల్లా, ఆత్మకూర్ మండలం, పంట పొలాలలో ముత్తాల పంచాయతీలోని గొరిదిండ్ల గ్రామ పొలం అనంతపూర్ ఎస్ఆర్‌డి మరియు అనంతపూర్ ఆర్‌డిలో గల ఆస్తి. భూమి వివరము: సర్కారు ఖుష్కి, సర్వే నెం. 147, పైకి ఎ . 0.02.77, హెచ్.ఎస్. 0.011. డోర్ నెం. 1-53బి, అసెస్‌మెంట్ నెం. 448, సరిహద్దులు: తూర్పు: గంతి శివాజికి చెందిన ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: చాకలి నాగమ్మ ఇల్లు, దక్షిణం: గంతి రవీంద్ర ఇల్లు. కొలతలు: తూర్పు-పడమర: 22' లేదా 6.70 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 55' లేదా 16.76 మీటర్లు విస్తీర్ణము 134.44 చ.గ.ల స్థలం ఆర్‌సిసి భవనముతో. | | | |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.

ప్రదేశము: కర్నూల్, తేది: 25.10.2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం

మంటల్లో కాలి బూడిదైన బస్సు
ప్రమాదంలో 19 నిండు ప్రాణాలు బుగ్గి
బైకును ఢీకొని తగులబడ్డ బస్సు
ప్రమాదం గుర్తించని డ్రైవర్లు
బతికి బయటపడ్డ 22మంది
పలువురికి గాయాలు.. ఆస్పత్రిలో చికిత్స



**కర్నూలు, అక్టోబర్24(నినాదం):** యాతకందని విషాదం.. తెల్లవారుజామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని కాలిబూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటిక అవుతుందని..అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైకును ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరు తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలు ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవ్వగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. మొదట బైకును బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికులలో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే యువకుడు బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమారెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# ప్రమాదంలో మొత్తం 19 మంది మృతి

మృతుల్లో ఇద్దరు చిన్నారులు
క్షతగాత్రులకు మంత్రులు
అనిత తదితరుల పరామర్శ
మృతుల కుటుంబాలకు 5లక్షలు, క్షతగాత్రులకు
2లక్షల పరిహారం
డిఎన్ఎ పరీక్షల ఆధారంగా
ఆనవాళ్లు అప్పగింత
డ్రైవర్లు ఇచ్చిన సమాచారం
ఆధారంగా దర్యాప్తు
వివరాలు వెల్లడించిన
హోంమంత్రి అనిత




**కర్నూలు, అక్టోబర్24(నినాదం):** బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారని వెల్లడించారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని ఎస్పీ వివరించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారిని మంత్రులు పరామర్శించి వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రుల వెంట డీజీపీ హరీశ్ గుప్తా, ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి ఉన్నారు.

# బస్సు ప్రమాదంలో బైకర్ శివశంకర్ మృతి

## ఆస్పత్రి వద్ద కన్నీరుమున్నీరైన కుటుంబసభ్యులు

**కర్నూలు, అక్టోబర్24(నినాదం):** కర్నూలు జిల్లా శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘోర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో మొత్తం 19 మంది ప్రయాణికులు, ఒక బైకర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బైక్ నడిపిన వ్యక్తి పేరు శివశంకర్‌గా తెలుస్తోంది. శివశంకర్ కర్నూలు పట్టణంలోని ప్రజానగర్‌కి చెందిన వ్యక్తి. శివశంకర్ మృతిచెందాడని సమాచారం అందిన వెంటనే ఆయన కుటుంబసభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలివచ్చారు. ఈ సందర్భంగా శివశంకర్ కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద కన్నీటి పర్యంతం అయ్యారు. శివశంకర్ గ్రానైట్ పనికి వెళ్లాడని, గురువారం రాత్రి ఇంటికి వచ్చాడని తల్లి చెబుతూ కన్నీరు మున్నీరుగా విలపించింది. శుక్రవారం తెల్లవారుజామున పనికోసం వెళ్లాడని తెలిపింది. తన పని అయిపోయిన తర్వాత ఇంటికి వస్తానని శివశంకర్ చెప్పాడని అతని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. గ్రానైట్ పనులతో పాటు పెయింటింగ్ పనులకి కూడా రోజూవారీ కూలిగా వెళ్లాడని శివశంకర్ సోదరుడు చెప్పాడు. శివశంకర్ ఎక్కువగా గ్రానైట్ పనులకి పల్సర్ బైక్ పైనే వస్తుండేవాడని గ్రానైట్ యజమాని తెలిపారు. ఆ బైక్‌నే శివశంకర్ వినియోగిస్తుంటాడని గ్రానైట్ యజమాని పేర్కొన్నారు.

# ప్రమాద ఘటనపై డిప్యూటీ సిఎం పవన్ దిగ్భ్రాంతి



**అమరావతి, అక్టోబర్24(నినాదం):** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేకువజామున మంటలు చెలరేగాయి. బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కర్నూలు జిల్లా బస్సు దుర్ఘటన

## కావేరీ యాజమాన్యంతో పాటు డ్రైవర్‌పై కేసు



**కర్నూలు, అక్టోబర్24(నినాదం):** కర్నూలు జిల్లా బస్సు దహన ఘటనకు సంబంధించి కావేరీ ట్రావెల్స్ బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై కర్నూలు జిల్లా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆ బస్సులో ప్రయాణించిన ప్రయాణికుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు పెట్టారు. ఇప్పటికే ఆ బస్సుకి చెందిన ఒక డ్రైవర్ శివ నారాయణ పోలీసుల అదుపులో ఉన్నారు. అయితే, పరారీలో మరో డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్య ఉన్నారు. ముత్యాల లక్ష్మయ్యపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. బస్సు ప్రమాదంలో 19 మంది ప్రయాణికుల మృతికి కారణమయ్యారని కావేరి బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై పోలీసులు కేసులు పెట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా డీఐజీ కోయ ప్రవీణ్ సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. బస్సు ప్రమాద ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు చిన్నటేకూరు వద్ద మంటల్లో కాలిపోయింది. బైక్ ఢీకొనడంతో మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో 19 మంది ప్రయాణికులు, ఒక బైకర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులకి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

HINDUJA HOUSING FINANCE

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

## డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి వల్లూరు సింధు తండ్రి వి. సత్యనారాయణ రావ్ ....రుణగ్రహీత, 2. శ్రీ వి. సత్యనారాయణరావ్ తండ్రి వి. వెంకోబ రావ్ ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 10-101, బ్రాహ్మిన్స్ వీధి, కొతాలం, కర్నూలు జిల్లా - 518344. రుణ మొత్తం: రూ. 30,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KUR/KURL/A000000823. | 06-10-2025 | 14-10-2025 10-10-2025 నాటికి రూ. 29,49,872/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఆర్‌ఓ కర్నూలు, ఎస్ఆర్‌ఓ కొస్గి, కర్నూలు జిల్లా, కొతాలం గ్రా॥ మరియు మం॥ లో ఉన్న సర్వే నెం. 330/1లో 105.55 చ॥గ॥ల విస్తీర్ణము గల ఇంటి నెం. 4-7-17 (పాతది), 10/101 (కొత్తది), అసెస్‌మెంట్ (1357) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు అమ్మకందారు మిగిలిన స్థలం మరియు సిసి రోడ్డు, దక్షిణం: చిన్న ఈరన్న మరియు పెద్ద ఈరన్న ఇల్లు, ఉత్తరం: హోటెల్ నాగరాజు ఇల్లు, పడమర: ఈరన్న ఇల్లు. | | |
| 2 | 1. శ్రీమతి తలారి చల్లమ్మ భర్త టి. మునియప్ప ....రుణగ్రహీత, 2. శ్రీ టి. మునియప్ప తండ్రి టి. చనప్ప ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-16/ఎ, గోనుమాకులపల్లి, అప్పినపల్లె, చిత్తూరు జిల్లా - 517432. రుణ మొత్తం: రూ. 8,80,000/-. రుణ దరఖాస్తు నెం. AP/MAD/KAIG/A000000001. | 06-10-2025 | 15-10-2025 10-10-2025 నాటికి రూ. 8,63,913/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** చిత్తూరు జిల్లా, పలమనేరు ఉపజిల్లా, చిత్తూరు జెడ్.పి, పెద్దపంజాణి మండలం, చామనేరు గ్రామ పంచాయతీ మరియు చామనేరు గ్రామ ఖాతాలు మరియు మజారా, గోనుమాకులపల్లి గ్రామం, గ్రామకంఠం సర్వే నెం. 213 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 5 అడుగుల వెడల్పు గల రోడ్డు మరియు నాగరాజు స్థలం, పడమర: నాగరాజు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఆర్. భాస్కర్ రెడ్డి స్థలం. ఈ మధ్య కొలత, తూర్పు నుండి పడమర 51 అడుగులు లేదా 15.554 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 27 అడుగులు లేదా 8.229 మీటర్లు, 1377 చ॥అ॥లు లేదా 153 చ॥గ॥ల స్థలం, దానిలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 714 చ॥అ॥లు. | | |
| 3 | 1. శ్రీ టి. జగదీష్ తండ్రి టి. నాగరాజు ....రుణగ్రహీత, 2. శ్రీమతి టి. జయమ్మ భర్త టి. నాగరాజు ...సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి టి. పవిత్ర కేరాఫ్ టి. జగదీష్ ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 7-9-141, నల్లకుంట, గద్వాల్ జోగులాంబ జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 509125. రుణ మొత్తం: రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KUR/KURL/A000000376. | 06-10-2025 | 14-10-2025 10-10-2025 నాటికి రూ. 14,33,909/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధి, జోగులాంబ గద్వాల్, గద్వాల్ టౌన్ మరియు మం॥, పెద్ద హరిజనవాడ వద్ద సర్వే నెం. 449, ప్లాట్ నెంలు. 15,16,17,18,19,20 మరియు 21 లలో 71.8 చ॥గ॥ల అవిభాజ్యవాటా మరియు 1467.36 చ॥అ॥ల విస్తీర్ణము కలిగి పద్మావతి రెసిడెన్సీ లోని 3వ అంతస్తు గల ఫ్లాట్ నెం. 401 యావదాస్తి. ఫ్లాట్ నెం. 401 కొరకు సరిహద్దులు: తూర్పు: 7 అడుగుల వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: స్టైయిర్‌కేస్, పడమర: ఖాళీ ప్రదేశం. పద్మావతి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ కొరకు సరిహద్దులు: తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: డా॥ ఎ. నరసింగ రావ్ ప్లాటు, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు. సాక్షిలో మొదటి భాగంలోని పార్టీ ఈ రోజు నెల మరియు సంవత్సరం మొదటగా తమ చేయి చాపింది పైన వ్రాయబడింది. | | |
| 4 | 1. శ్రీమతి ఎస్. శార్మన్ భర్త షేక్ నౌషద్ ....రుణగ్రహీత, 2. శ్రీ షేక్ నౌషద్ తండ్రి ఎస్. మహబూబ్ బాష ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 15-489, సరవణపురం, చిత్తూరు జిల్లా - 517001. రుణ మొత్తం: రూ. 9,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/CTR/CHTR/A000000245. | 06-10-2025 | 10-10-2025 10-10-2025 నాటికి రూ. 9,81,044/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** చిత్తూరు జిల్లా, చిత్తూరు ఉప జిల్లా, చిత్తూరు మండలం మరియు మున్సిపల్ కార్పొరేషన్, అనుపల్లె రెవెన్యూ గ్రామ ఖాతాలు, సర్వే నెం. 26-1, వై.ఎస్.ఆర్. కాలనీ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇ. దేవి ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: ఇతరుల ఆస్తి, దక్షిణం: రోడ్డు. కొలతలు: తూర్పు- పడమర: 33 1/2 అడుగులు లేదా 10.217 మీటర్లు, ఉత్తరం- దక్షిణం: 26 అడుగులు లేదా 7.93 మీటర్లు, 871 చ॥అ॥లు లేదా 96.77 చ॥గ॥ల స్థలంలో కొత్తగా నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి 792 చ॥అ॥లు. | | |
| 5 | 1. శ్రీమతి డి. రాదమ్మ భర్త వై. అరుముగం ....రుణగ్రహీత, 2. శ్రీమతి డి. సుబ్బమ్మ తండ్రి డి. వెంకటేష్ బోయుడు ...సహ-రుణగ్రహీత, నివాసం: కె.టి. రోడ్డు, కె.టి. క్వార్టర్స్ నెం. 127, తిరుపతి టౌన్ మరియు జిల్లా - 517501. రుణ మొత్తం: రూ. 9,10,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000244. | 06-10-2025 | 15-10-2025 10-10-2025 నాటికి రూ. 9,23,890/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్ ఉప జిల్లా, చిత్తూరు జెడ్.పి, ఐరాల మండలం, కమినాయనిపల్లి గ్రామ పంచాయతీ మరియు కమినాయనిపల్లి గ్రామ ఖాతాలు, యగువ కమినాయనిపల్లి గ్రామకంఠం సర్వే నెం. 367, పంచాయతీ డోర్ నెం. 12-5, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు ఆర్‌సిసి ఇల్లు ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాజా వీధి, పడమర: ఎ. మునిశేఖర్ కు చెందిన స్థలం, ఉత్తరం: శబరేష్ కు చెందిన ఇల్లు, దక్షిణం: మునెమ్మ కు చెందిన ఇల్లు, తూర్పు - పడమర: 35 1/4 అడుగులు, ఉత్తరం - దక్షిణం 23 1/2 అడుగులు, 828.37 చ॥అ॥లు లేదా 92.04 చ॥గ॥ల స్థలం పూర్తిగా ఆ స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి గ్రౌండ్ పై అంతస్తు ఇల్లు, తూర్పు - పడమర 35 1/4 అడుగులు, ఉత్తరం - దక్షిణం 23 1/2 అడుగులు 828.37 చ॥అ॥ల ఆర్‌సిసి పై విస్తరించి ఉంది మొదటి అంతస్తు నిర్మించిన ఇల్లు కొలతలు. తూర్పు - పడమర 35 1/4 అడుగులు, ఉత్తరం - దక్షిణం 23 1/2 అడుగులు, 828.37 చ॥అ॥లు అమర్చబడిన తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, అడుగుల భూమి, స్లాబ్, వెంటిలేటర్లు, కరెంట్ సర్వీస్, అసెస్‌మెంట్ నెం: 465 మరియు దానిపై. | | |
| 6 | 1. శ్రీ ఆర్. గోపాలప్ప తండ్రి ఆర్. వెంకట రామప్ప ....రుణగ్రహీత, 2. శ్రీమతి పరమేశ్వర్ గారి గ్రేసి భర్త ఆర్. గోపాలప్ప ...సహ-రుణగ్రహీత, నివాసం: నారాయణమ్మ కాలనీ, వాటర్ ట్యాంక్ దగ్గర, పెనుకొండ, అనంతపూర్ జిల్లా - 515110. రుణ మొత్తం: రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000298. | 06-10-2025 | 10-10-2025 10-10-2025 నాటికి రూ. 14,62,056/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 631/2020, తేది: 27.02.2020 ప్రకారం ఎస్ఆర్‌ఓ పెనుకొండ, శ్రీ సత్య సాయి, హిందూపూర్ రెవెన్యూ డివిజన్, పెనుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము మరియు ఎస్ఆర్‌ఓ, నారాయణమ్మ కాలనీ, కోనపురం రోడ్డు దగ్గర, మడకసిర రోడ్డు, రెవెన్యూ వార్డు నెం. 1, సర్వే నెం. 680-2 లో 97.5 చ॥గ॥ల విస్తీర్ణము గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు-పడమర: 26.6 చ॥అ॥లు, ఉత్తరం-దక్షిణం: 33 చ॥అ॥లు, తూర్పు: రోడ్డు, పడమర: మునిమడుగు శ్రీనివాసులు ఇల్లు, ఉత్తరం: పద్దే వెంకటేశ్వర్లు ఇల్లు, దక్షిణం: రోడ్డు. | | |
| 7 | 1. శ్రీమతి పులియాలం హేమలత కేరాఫ్ వి. కృష్ణమూర్తి ....రుణగ్రహీత, 2. శ్రీ వి. కృష్ణమూర్తి తండ్రి వి. జయరాం ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 4-50, నెల్లిమండ్లపల్లి, ఇ. కొత్తూరు, ఐరాల మం॥, చిత్తూరు జిల్లా - 517130. రుణ మొత్తం: రూ. 5,02,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000267. | 06-10-2025 | 10-10-2025 10-10-2025 నాటికి రూ. 5,17,499/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల ఉప జిల్లా, ఎం.జి. కొత్తూర్ పోస్ట్, పెరెహగారిపల్లె గ్రామ పంచాయతీ, నాంపల్లె గ్రామం, నెల్లిమంధ గ్రామం, సర్వే నెం: 891/1, 61-22 చ॥గ॥ల విస్తీర్ణము గల ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వి. రానెమ్మకు చెందిన ఇల్లు, పడమర: ఓ. మునిరత్నం కు చెందిన ఆస్తి, ఉత్తరం: పి. జయమ్మకు చెందిన ఇల్లు, దక్షిణం: పి. కాంతమ్మకు చెందిన ఇల్లు, ఈ సరిహద్దులలో అన్ని సౌలభ్య హక్కులతో 61-22 చ॥గ॥ల ఖాళీ భూమి విస్తీర్ణం. | | |
| 8 | 1. శ్రీ బి. నందమూరి తండ్రి బి. చిన్నబ్బ ....రుణగ్రహీత, 2. శ్రీమతి బి. వకుల భర్త బి. నందమూరి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 6-4, చెంగల్‌రాయపురం, వి కొట్టూరు, పూతలపట్టు, చిత్తూరు జిల్లా - 517112. రుణ మొత్తం: రూ. 6,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000378. | 06-10-2025 | 15-10-2025 10-10-2025 నాటికి రూ. 6,70,998/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, వేణుతనపల్లి మజారా, చెంగల్రాయపురం గ్రామం, గ్రామకంఠం సర్వే నెం: 584 లోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్, పడమర: సిసి రోడ్, ఉత్తరం: బి. వకుళ ఇల్లు, దక్షిణం: పి. పవన్ ఇల్లు. సరిహద్దుల్లో 1922 చ॥అ॥లు లేదా 213.55 చ॥గ॥ల ఖాళీ స్థలం మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 9 | 1. శ్రీమతి ఎన్. సునంద తండ్రి ఎన్. రామరత్నం ....రుణగ్రహీత, 2. శ్రీ ఎన్. శ్రావణ్ కుమార్ తండ్రి ఎన్. బాబు ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-144/బి, ఎర్రచెరువుపల్లి గ్రా॥, పూతలపట్టు, చిత్తూరు జిల్లా - 517124. రుణ మొత్తం: రూ. 8,60,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000442. | 06-10-2025 | 15-10-2025 10-10-2025 నాటికి రూ. 8,65,637/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, యెర్రచెరువుపల్లె గ్రామపంచాయతీ, యెర్రచెరువుపల్లె గ్రామకంఠం సర్వే నెం: 290, 46.22 చ॥గ॥లు గల ఇంటి స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సి. చెంగయ్యకు చెందిన ఖాళీ స్థలం, పడమర: ఎన్. అరుణకు చెందిన ఇల్లు, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: పి. లక్ష్మయ్యకు చెందిన పాత ఇల్లు, సరిహద్దుల్లో 46.22 చ॥గ॥ల స్థలంలో అన్ని హక్కులతో నిర్మించబడిన ఆర్‌సిసి ఇల్లు. | | |
| 10 | 1. శ్రీమతి నక్కలి మాదలక్షమ్మ భర్త ఎస్. సుందర్ రాజు ....రుణగ్రహీత, 2. శ్రీ ఎస్. సుందర్ రాజు తండ్రి ఎస్. రోశన్న ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-30, ఉయ్యాలవాడ, ఓర్వకల్ (మం॥), కర్నూలు జిల్లా - 518002. రుణ మొత్తం: రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KUR/KURL/A000000629. | 06-10-2025 | 14-10-2025 10-10-2025 నాటికి రూ. 8,54,743/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఆర్‌ఓ కర్నూలు మరియు ఎస్ఆర్‌ఓ ఓర్వకల్, ఓర్వకల్ మం॥, ఉయ్యాలవాడ గ్రా॥ మరియు జి.పి, వార్డు నెం. 1, సర్వే నెం. 474 పైకి లో ఉన్న 61.33 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 1-30 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాస్తా, దక్షిణం: సాయిగారి రంగన్న ఇల్లు, ఉత్తరం: బుడ్డన్నగారి మదన్న ఇల్లు, పడమర: రాస్తా. | | |
| 11 | 1. శ్రీ కదారి జాసుబాయి టైలర్ ఫిరోజ్ బాష తండ్రి కె. మహబూబ్ బాష ....రుణగ్రహీత, 2. శ్రీమతి సైద ప్రవీణ్ బాబి భర్త కె. జాసుబాయి టైలర్ ఫిరోజ్ బాష ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 6-1-388-10, జన్మభూమి రోడ్డు, లక్ష్మి నగర్, అనంతపూర్ టౌన్ & జిల్లా - 515001. రుణ మొత్తం: రూ. 30,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000231. | 06-10-2025 | 10-10-2025 10-10-2025 నాటికి రూ. 29,17,943/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఎస్ఆర్‌ఓ అనంతపురం, రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్ట్ నెం: 6070/2004, తేదీ: 26-06-2004 ప్రకారం అనంతపురం ఎస్ఆర్‌ఓ మరియు జిల్లా, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మండలం లోని కక్కలపల్లి గ్రామంలోని సర్వే నెం: 42-1బి లోని ఇంటి నెం: 6-1-388-10, వార్డ్ నెం: 6, విస్తీర్ణం 300 చ॥గ॥లు విస్తీర్ణము గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం: 12, పడమర: ప్లాట్ నెం: 10, ఉత్తరం: 33 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం: 15 మరియు 16. | | |
| 12 | 1. శ్రీ ఎస్. గంగాధరప్ప తండ్రి ఎస్. నరసింహప్ప ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎస్. అరుణమ్మ భర్త ఎస్. గంగాధరప్ప ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-130, శ్రీరంగరాజుపల్లి, పరిగి, అనంతపూర్ జిల్లా - 515212. రుణ మొత్తం: రూ. 5,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/HND/HNPR/A000000077. | 06-10-2025 | 14-10-2025 10-10-2025 నాటికి రూ. 5,12,840/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపూర్ ఎస్ఆర్‌ఓ మరియు ఎస్‌డిఓ, జి.పి పరిగి మం॥ మరియు శ్రీ రంగరాజుపల్ల గ్రా॥లోని సర్వే నెం. 534/1ఎ లో 156 చ॥గ॥ల విస్తీర్ణములో 544 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన ఇంటి నెం. 1-150 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు-పడమర: 53 అడుగులు మరియు ఉత్తరం-దక్షిణం: 26 1/2, తూర్పు: రోడ్డు, దక్షిణం: నర్సప్ప భార్య అంజమ్మ స్థలం, ఉత్తరం: లక్ష్మి నరసమ్మ ఇల్లు, పడమర: డోసీ ఖాళీ స్థలం. | | |
| 13 | 1. శ్రీమతి సి. కవిత భర్త సి. రమేష్ రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీ సి. రమేష్ రెడ్డి తండ్రి సి. వెంకట రమణా రెడ్డి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-76-1, యర్రతివారిపల్లి, సోడం, చిత్తూరు జిల్లా - 517123. రుణ మొత్తం: రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/MAD/GRMK/A000000213. | 06-10-2025 | 15-10-2025 10-10-2025 నాటికి రూ. 9,33,101/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** చిత్తూరు జిల్లా, పీలేరు సబ్-రిజిస్ట్రార్, సోడం మండలం, యర్రతివారి గ్రామపంచాయతీ మరియు గ్రామం, ఆర్.ఎస్. నెం: 4/4, 4/5 పైకి, 284.44 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇంద్రసేనా రెడ్డి స్థలం, పడమర: ఎస్.పి. చిట్టి రెడ్డి ఇల్లు, ఉత్తరం: ఎస్.పి. మోహన్ రెడ్డి ఇల్లు, దక్షిణం: సి.సి. రోడ్డు | | |
| 14 | 1. శ్రీ బోమిరెడ్డి బోగేశ్వర రెడ్డి తండ్రి బి. జయ రంగారెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి బోమిరెడ్డి విమలమ్మ భర్త బి. బోగేశ్వర రెడ్డి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 8-1-170-4, కొత్తపేట, డోన్, కర్నూలు జిల్లా - 518222. రుణ మొత్తం: రూ. 48,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KUR/DHNE/A000000037. | 06-10-2025 | 14-10-2025 10-10-2025 నాటికి రూ. 48,60,732/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** కర్నూలు జిల్లా, డోన్ ఎస్ఆర్‌ఓ మరియు ఎస్‌డిఓ, జిపి మున్సిపల్ కార్యాలయ పరిధి మరియు డోన్ గ్రా॥లోని సర్వే నెం. 372/1లో 266.66 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన 7వ వార్డు, విజయ థియేటర్ దగ్గర, ఇంటి నెం. 7-9-26-25-12 గా గల యావదాస్తి. 2399.94 చ॥అ॥ల గల స్థలం సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: జంగల నరసప్ప స్థలం, ఉత్తరం: 15 అడుగుల రోడ్డు, పడమర: నేరల్లపల్లి వాసంతి స్థలం. | | |
| 15 | 1. శ్రీమతి ఆరేటి భువనేశ్వరి భర్త ఎ. మురళి ....రుణగ్రహీత, 2. శ్రీ ఎ. మురళి తండ్రి ఎ. గోవిందయ్య ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-29, ఎస్ఎస్ఆర్ పురం, హెచ్/దబ్ల్యు, శ్రీరంగరాజపురం, చిత్తూరు జిల్లా - 517167. రుణ మొత్తం: రూ. 7,40,000/-. రుణ దరఖాస్తు నెం. AP/CTR-CHTR/A000000261. | 06-10-2025 | 10-10-2025 10-10-2025 నాటికి రూ. 6,28,370/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** చిత్తూరు జిల్లా, కార్వేటినగరం ఉపజిల్లా, మరియు మండలం మరియు ఎస్ఎస్ఆర్ పురం గ్రామం, అనుపల్లె, సర్వే నెం. 154/1సి, 121-33 చ॥గ॥ల విస్తీర్ణం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిద్ధమ్మకు చెందిన ఖాళీ స్థలం, పడమర: ఎస్. మల్లికకు చెందిన ఇల్లు, ఉత్తరం: వీధి సిసి రోడ్డు, దక్షిణం: వీధి. ఈ సరిహద్దులలో 121-33 చ॥గ॥ల విస్తీర్ణంలో అన్ని సౌలభ్య హక్కులతో ఖాళీ భూమి. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 25.10.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు
అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్
బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం



**అమరావతి, అక్టోబర్24(నినాదం):** కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు. అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## బంగారం ధరలను నిర్ణయించేదెవరు?



బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతిపెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలుతగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్లే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళ్లుతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాల మీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుమంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసిపోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండిబంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగుదలతో బంగారం ధరలు ఆల్ టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపొలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం,వెండి ధరలుకొంత తగ్గాయి.అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటంవల్లధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవు తున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తాంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3 వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ఢమాల్ మని అనవచ్చు. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు.కనుక అంత వరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆదవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్లకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి.వాటిపై బ్యాంకు రుణాలి స్తున్నాయి. మానవారి అవసరాలుతీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమం లోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్ మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడి పెట్టేవారు. అలా పెట్టుబడి పెట్టి మోసపోయిన వారూ ఉన్నారు. కాబట్టి ఈ పెరుగుదలతో ఆనందపడరాదు. మోసపోరాదు.

ఎడిటోరియల్

# టెక్నాలజీపై అతివిశ్వాసం - రాష్ట్ర భద్రతకు పెనుముప్పు!

## ప్రగతి పేరుతో వందలాది కుటుంబాలను రోడ్డున పడేసిన సర్కారు నిర్ణయం!

తెలంగాణలోనిఅంతర్రాష్ట్ర ఆర్టీఏచెక్ పోస్టుల న్నింటినీహుటాహుటినఎత్తివేస్తూ, వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అత్యాధునిక సాంకేతిక విధానాన్ని ప్రవేశపెట్టాలని తీసుకున్న నిర్ణయం రాష్ట్రరవాణా వ్యవస్థలో ఒక తీవ్రచర్చకు దారితీ సింది. రవాణాశాఖ కమీషనర్ అక్టోబర్ 22న జారీ చేసిన ఈఉత్తర్వులు, ఒకవైపు రవాణాలో పారదర్శకతను పెంచే ప్రయత్నంగా కనిపిస్తున్నా, మరోవైపు వందలాది మంది సిబ్బంది భవిష్యత్తు, రాష్ట్ర భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతు న్నాయి. ఈ నిర్ణయం కేవలం 'సాంకేతిక సంస్క రణ' కాదని, పాత ఉద్యోగుల భవిష్యత్తును బలితీ సుకుంటూ, భద్రతా వ్యవస్థను బలహీనం చేసే ఆందోళనకరమైన ప్రయోగంగా విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.




### టెక్నాలజీ మాటున ఉద్యోగాల కుదింపు, సిబ్బందికి అన్యాయం

ప్రభుత్వం అధికారికంగా అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పనిచేస్తున్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర రెగ్యులర్ సిబ్బం దిని రవాణా శాఖలోని ఖాళీ పోస్టుల్లో నియమి స్తామని ప్రకటించింది. ఈ ప్రకటన వినడానికిఊరటనిచ్చినా, ఇది కేవలం కంటి తుడుపు చర్య మాత్రమేనని ఉద్యోగ సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. ఈ70మంది కాకుండా, ఈ చెక్ పోస్టుల మీద ఆధారపడి జీవనం సాగించే కాంట్రాక్ట్ సిబ్బంది, దినసరి కార్మికులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు వంటి వందలాది మంది కార్మికుల ఉపాధి పూర్తిగా ప్రమాదంలోపడింది.వీరికి కొత్తఉద్యోగాల గురించి ప్రభుత్వం ఎక్కడా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో, ఆయా కుటుంబాలు ఇప్పుడు రోడ్డునపడే పరిస్థితి ఏర్పడింది. ఏళ్ల తరబడి సరిహద్దు ప్రాంతాలలో పని చేసి, అక్కడే స్థిరపడిన ప్రభుత్వ ఉద్యోగులను, సరైన ప్రత్యామ్నాయ శిక్షణ లేకుండా కొత్త టెక్నాలజీ ఆధారిత పాత్రల్లోకి బలవంతంగా నెట్టడం అనేది మానవతా దృక్పథాన్ని పూర్తిగా విస్మరించడమే. ఒక ఉద్యోగికి తన ప్రాంతంలో, తనకు అలవాటైన పనిలో భద్రత లేకుండా, కొత్త బాధ్యతల పేరుతో దూర ప్రాంతాలకు బదిలీ చేయబడటం ఉద్యోగ భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. రవాణాలో పారదర్శకత అనేది ముఖ్యం అయినప్పటికీ, పారదర్శకత పేరుతో వందలాది కుటుంబాల జీవితాలను బలిచేయడం ఎంతవరకు సమంజసమనే తీవ్రమైన ప్రశ్న వినిపిస్తోంది.

### భద్రతకు ముప్పు, అడ్వాన్స్ కెమెరా కళ్లు కప్పి వస్తే

ANPR (ఏఎన్‌పిఆర్ )విధానం ఎంత అడ్వాన్స్‌డ్ కెమెరా సిస్టం అయినప్పటికీ, ఇది కేవలం నంబర్‌ప్లేట్‌ను గుర్తించగలుగుతుంది, కానీ కంటెం ట్‌ను లేదా మానవ తప్పిదాలను గుర్తించలేదు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర భద్రతకు తీవ్ర ముప్పు తెచ్చిపెట్టే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సరిహ ద్దుల్లో పనిచేసే అధికారులు కేవలం పర్మిట్లను మాత్రమే కాకుండా, వాహనంలోని వ్యక్తులను, సరుకును కళ్లారా చూసి అనుమానం వస్తే తనిఖీ చేస్తారు.అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు లేకపోవ డంతో, అంతరాష్ట్రదొంగతనాలు, అక్రమ చొర బాట్లు యథేచ్ఛగా సాగే ప్రమాదం ఉంది. ఒక వేళ దొంగిలించిన వాహనాలకు నకిలీ నంబర్ ప్లేట్లు వాడినా, లేదా కెమెరా కండ్లు కప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి ప్రవేశిస్తే, ఈ టెక్నాలజీ ఏమాత్రం పనిచేయదు. అంతర్జాతీయ చెక్ పోస్టుల వద్దే డ్రగ్స్, దొంగతనాలు, అక్రమ చొరబాట్లు జరుగుతుండగా, అంతర్రాష్ట్ర సరిహ ద్దుల్లో మానవ నిఘా తగ్గితే ఈ సమస్యలు మరిం త పెరిగే అవకాశం ఉంది. అక్రమ సరుకు సరఫరా విషయంలో కూడా ANPR (ఏ ఎన్ టి ఆర్) నిస్సహాయంగానే ఉంటుంది.

### మొబైల్ స్క్వాడ్‌పై అతి విశ్వాసం .. అడ్డదా రులకు అడ్డుకట్ట సాధ్యమా

ANPR (ఏఎన్‌టిఆర్) వ్యవస్థలో భద్రతా లోపాలను కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం మొబైల్ స్క్వాడ్‌లను రంగంలోకి దించుతామని చెబు తోంది. అయితే, రాష్ట్ర సరిహద్దులు దాదాపు వేలాది కిలోమీటర్లు ఉండగా, కేవలం కొద్దిసంఖ్యలో ఉండే మొబైల్ స్క్వాడ్‌లు, ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వచ్చే వేలాది వాహనాలను అడ్డుకోవడం అనేది సాధ్యం కానిపని. అడ్వాన్స్ కెమెరా సిస్టంద్వారా సమస్యలు గుర్తించబడినా, దానిని క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు మానవ వనరులు సరిపోకపోతే,ఈటెక్నాలజీ ఉపయోగం శూన్యం. "ఎన్ని టెక్నాలజీలు వచ్చినా అడ్డ దారులను అడ్డుకోగలమా?" అనే ప్రశ్న ఇక్కడ ముఖ్యంగా వేసుకోవాలి.టెక్నాలజీని దాటవే య డానికి అక్రమార్కులు ఎప్పుడూ కొత్త దారులను వెతుకుతూనే ఉంటారు. పారదర్శకత కోసమని చెక్‌పోస్టులను తొలగించడం, వాస్తవానికి, నిఘా , భద్రతా వ్యవస్థను బలహీనం చేయడమే. ప్రభు త్వం ఈ నిర్ణయంపై పునరాలోచించి, ఉద్యోగుల జీవితాలు, రాష్ట్ర భద్రతకు సంబంధించిన అన్నిఅంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు, భద్రతా విశ్లేషకులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో, ఈ నిర్ణయం రవాణా సౌలభ్యం కంటే, సమస్యల సంక్లిష్టతనే పెంచుతుందనేది నిస్సందేహం.



వెంక గారి భూమయ్య,
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

## ఐక్యరాజ్య సమితి పనితీరు అందుకు తగ్గట్లుగా లేదు
## భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్



**న్యూఢిల్లీ,అక్టోబర్24(నినాదం):**ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళ్తుందని భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ అన్నారు. ఐక్య రాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానించారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదిఅత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బల మైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జై శంకర్ పేర్కొన్నారు. ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటు గా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమ బద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది. ముందు వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించింది. మరోవైపు.. పహల్గాంలో పౌరులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించినప్పటికీ.. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. యూఎన్ సమావేశాల్లో పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావిం చడంతోపాటు భారత్‌పై నిందలు మోపే ప్రయ త్నాలు చేస్తుంది. అయితే, భారత్ వీటిని ఎప్పటి కప్పుడు తిప్పికొడుతుంది. ఈ పరిణామాల నేప థ్యంలో జై శంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇక, గురువారం యూఎన్‌లో జరిగిన సమావేశాల్లో పాక్ దౌత్యవేత్తలు ఉగ్రవాదులను స్వాతంత్య్ర సమ రయోధులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే, భారత్ వీటిని తీవ్రంగా వ్యతిరేకించింది.

# భారత సంతతి వ్యక్తిపై మూన్‌లైటింగ్ ఆరోపణలు

## కేసు రుజువయితే 15 ఏళ్ల జైలు ఖరారు

వాషింగ్టన్,అక్టోబర్24(**నినాదం**):భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు.మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు.ఇమెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆబాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘిం చాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుం టూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయిం చాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీలాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరు పరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు.అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.




# సమాజాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణ సంఘ బలోపేతానికి పునరంకితం

## తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు

**హైదరాబాద్,(నినాదం):**సమాజఅభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణ సంఘం మరింత బలోపేతానికి పునరంకితమౌదామని తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచం పల్లి రమణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నాగోల్ బండ్లగూడ రాజీవ్ సద్భా వనలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచం పల్లి రమణారావు అధ్యక్షతన జరిగిన సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్ రావు సమన్వయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనరసింహారావు,కోశాధికారి ఉరే ప్రసాద్ రావు, సహకోశాధికారి,గూడ రాజేశ్వరరావు, ఉపాధ్య క్షులు చెన్నూరి రాధాకృష్ణన్ రావు, మీడియా ఇం చార్జి మంత్రి ప్రగఢ శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి గూడ జయరాం సమావేశంలో రాష్ట్ర స్థాయి కార్య వర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారీగా బ్రాహ్మణ సంఘ కార్యవర్గాల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని, బ్రాహ్మణ బంధువుల కోసం వివిధ సేవా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని, సమాజ అభివృద్ధి దిశగా సంఘాన్ని విస్తరించి మరింత బలోపేతం, యువత బ్రాహ్మణ సాంస్కృతిక వారసత్వం, సాంప్రదాయాలు, సేవా భావం పట్ల అవగాహన పెంపొందించాలని, సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెలలో భువనగిరి లో "కార్తీక వన సమారాధన" కార్యక్రమాన్ని బ్రాహ్మణ సంఘాల సమన్వ యంతో నిర్వహించేందుకు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ భవిష్యత్తు సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు సామాజిక సేవా ప్రాజెక్టుల రూపకల్పన శ్రీకారం చుట్టాలని, సమాజ ఐక్యత, సేవా స్ఫూర్తి అభివృద్ధి కోసం అంతా కదం తొక్కి ముందుకు కదలి రావాలని పిలుపు నిచ్చారు. టీబీఎస్ఎస్ లక్ష్యాలు, ఆదేశాలు సేవా కార్యక్రమాల అమలులో ఐక్యంగా కృషి చేసేందుకు సంకల్పం తీసుకోవాలని పేర్కొన్నారు.



# మన మహిళల వద్ద 24 నుంచి 25వేల టన్నుల బంగారం

## నెటిజన్ పోస్ట్‌పై స్పందించిన ఆనంద్ మహీంద్రా

**న్యూఢిల్లీ,అక్టోబర్24(నినాదం):**కొన్ని రోజులుగా భారత్‌లో బంగారం వార్తలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. భారత ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు పసిడి అంటే మక్కువ ఎక్కువ. వారివద్ద 24వేల నుంచి 25వేల టన్నుల బంగారం ఉందని, అది అమెరికా, జర్మనీ వంటి దేశాల వద్ద ఉన్న పుత్తడి కంటే ఎంతో ఎక్కువ అని ఓనెటిజన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.మంచి ఉద్దేశంతోపాటు ఆలోచిం పజేసేలా ఉండే సందేశాలను ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. తాజా గా చిన్ననాటి అనుభవాన్ని నెటిజన్లతో పంచుకు న్నారు. భారత ప్రజల ఐక్యతను ప్రతిబింబించిన సందర్భాన్ని వెల్ల డించారు. ఓ నెటిజన్ వేసిన అంచనాకు సంబంధించి ఆనంద్‌మహీంద్రా స్పందించారు.'ఆకట్టుకునే గణాంకాలు' అంటూ బదులిచ్చిన ఆయన.. ఈ గణాంకాలు 60 ఏళ్ల క్రితం దేశ ప్రజల సాటిలేని దాతృత్వాన్ని గుర్తుచేస్తున్నాయి. 1962లో చైనాతో యుద్ధం నడుస్తోంది. అందుకు కావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ డిఫెన్స్ ఫండ్‌ను ఏర్పాటుచేసి, దేశ రక్షణ చర్యల కోసం బంగారం, ఆభరణాలు విరాళంగా ఇవ్వాలని పౌరులను కోరింది. ఈనాటి ధరల ప్రకారం వేల కోట్ల రూపాయల విలువైన పుత్తడిని సేకరించారు.ఒక్క పంజాబ్ నుంచే 252కిలోల బంగారం విరాళంగా అందిందట. అప్పుడు నా వయసు 7సంవత్సరాలు. దేశం ఎలాంటి పరిస్థితుల్లోనైనా తట్టుకొని నిలబడగలిగే సామర్థ్యం విధాన పరమైన చర్యలపై మాత్రమే గాకుండా ప్రజల సమష్టి సంకల్పంపైనా ఆధారపడి ఉంటుంది. అందుకు ఇదొక ఉదాహరణఅని మహీంద్రా వెల్లడించారు. ఇటీవల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియా బంగారం నిల్వలు పెంచుకుంటోంది. ఆనిల్వల మొత్తం 880మెట్రిక్ టన్నులు దాటేసింది. గతనెల 26 నాటికి ఈబంగారం విలువ 95.02 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8.36 లక్షలకోట్లు). ఆర్‌బీఐ వద్ద ఉన్న 700.24 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు ద్రవ్యంలో ఈ మొత్తం 13.5 శాతానికి సమానం. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర రూ.లక్ష పైనే ఉన్న సంగతి తెలిసిందే.

# నేడే నాగుల చవితి పర్వదినం

## పుట్టలో పాలు పోయడం ఆచారం




హిందూ సంప్రదాయంలో పండగలకు, ఆచారా లకు విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వచ్చే అనేక పర్వదినాలు, పూజలు ఇందుకు నిదర్శనం. ఇందులో భాగంగా శనివారం వచ్చే నాగులచవితికి గాను పాములకు పాలు పోయడం అన్నదానికి విశేషమైన ప్రాధ్యాన్యత ఉంది. పాము లను పూజించడం హిందూ ఆచారంలో ఓ భాగం. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండు గను జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శ్రావణ శుద్ధ పంచమి రోజు కూడా జరపుకుంటారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక మాసంలో నాగుల చవితి పండుగ ఆచరిస్తారు. ఈఏడాది ఈనాగుల చవితి ఈనెల 25న అంటే శనివారం జరుపుకోనున్నా రు. వ్యవసాయానికి దన్నుగాపాములు సహా యకా రికగా ఉంటాయని ప్రతీతి. ముఖ్యంగా పంటలు నాశనం చేసే ఎలుకలను పాములు పట్టుకుని తిం టాయి. ఇలా పాములకు కృతజ్ఞతగా చవితి రోజు పుట్టలో పాలు పోయడమనే ఆచారం పుట్టిందని అంటారు. ప్రకృతి, జంతువుల పట్ల గౌరవ సూచి కంగా కూడా వేడుకను చేసుకుంటారు. నాగ దేవతల పూజకు శుభ ముహూర్తం అంటూ ఏదీ ఉండదు. వేకువ జామున లేచి పుట్టలో పాలు పోయడమే ఆచారంగా వస్తోంది. నాగుల చవితి పండుగరోజు భక్తులు పుట్టలో ఆవు పాలతో పాటు గుడ్లు వేస్తారు. చలిమిడి, చిమ్మిరి నైవేద్యంగా చేసి నాగదేవతకు సమర్పిస్తారు. అలాగే జంట నాగుల విగ్రహాలకు పాలు, పసుపు, కుంకుమతో అభిషే కం చేస్తారు. మహిళలు సౌభాగ్యం కోసం, సంతా నప్రాప్తి కోసం సర్పపూజ చేస్తారు. నాగుల చవితి రోజు నాగదేవతను పూజించడం వల్ల రాహువు గ్రహం యొక్క దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చన్న ప్రచారం కూడా ఉంది. అలాగే కుజ దోషం, కాల సర్ప దోషాలు తొలగిపోతాయని నమ్మకం. ఇక పురాణాల ప్రకారం నాగుల చవితి పండుగ గురిం చి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దాదాపు ప్రతి దేవాలయంలో నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి.అయితే నాగుల చవితి రోజున నాగేంద్రుడు పరమేశ్వరుడికి వాసుకిగా, శ్రీమహావిష్ణువుకి ఆదిశేషుగా మారి తోడుగా ఉం టాడట. అందుకే ఈ పవిత్రమైన నాగుల చవితి రోజున భక్తులందరూ నాగదేవతను పూజిస్తే సర్వ రోగాలు తొలగిపోతాయని నమ్మకం. అంతే కాకుండా ఈరోజున సంతానం లేని దంపతులు నాగారాధన చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని కూడా భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. నాగ దోషం, రాహు కేతు దోషాలు ఉన్న వారు కూడా నాగుల చవితి రోజున నాగేంద్రుడిని పూజిస్తే దోషాలన్నీ తొలగిపోతాయని విశ్వసిస్తారు.

# భారత్‌లో ప్రతి ఇంటికి తాగునీరే జల్ జీవన్ మిషన్ లక్ష్యం

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో శుభ్రమైన తాగునీరు లేకపోవడం అతిపెద్ద సమస్య. గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థలు సరఫరా చేసే నీరు సురక్షితం కానందున నీటి సంబంధిత ఎన్నో వ్యాధులు విస్తారంగా వస్తున్నాయి. భూగర్భంలోని నీటిని గొట్టపు బావులు ద్వారా పొందడం ప్రత్యామ్నాయంగా భావించబడుతుంది. కానీ భూ స్వరూపాన్ని బట్టి 20 నుండి 30 అడుగుల వరకు మంచి నీటిని పొందవచ్చు. కానీ 130 అడుగుల వరకే చేతిపంపల ద్వారా నీటిని పొందవచ్చు. ఆ తర్వాత లోతుకు మోటార్ల ద్వారానే నీటిని పొందగలరు.

దేశంలో తాగునీటి సరఫరా వర్తమానస్థితి: ఇండియాలో తగినంత అవస్థాపన సౌకర్యాలు ఉన్నప్పటికీ భారత దేశంలో 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన 35 పట్టణాల్లో ఏ ఒక్క పట్టణం కూడా కొన్ని గంటలకు మించి నీటి సరఫరాకు నోచుకోలేదు. నీటి సరఫరా లో తగినంత అవి చిన్నమైన వసతులు లేనందువల్ల నీటి సరఫరా ఉన్నప్పుడు కూడా నీటిని పొందడంలో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొం టూనే ఉన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఏఒక్క పట్టణం కూడా పనితీరును ప్రదర్శించడం లేదని ప్రపంచ బ్యాంకు తెలిపింది. 2007వ సంవత్సరం ఆసియా అభివృద్ధి బ్యాంకు 20 పట్టణాల్లో చే పట్టిన అధ్యయనం ప్రకారం. పట్టణాలలో సగటున రోజుకు 4.3 గంటలు మా త్రమే నీటి సరఫరా పొందగలుగుతున్నాయి. 20 పట్టణా లలో ఏ ఒక్క పట్టణంలో కూడా నిరంతరం నీటి సరఫరా కనిపించలేదు. 2006 వ సంవత్సరం భారత దేశ పట్టణా భివృద్ధి మంత్రిత్వ శాఖ చేపట్టిన అధ్యయనం ప్రకారం 28భారత దేశ పట్టణాల్లో సగటున రోజుకు మూడు 3.3మూడు గంటలు మాత్రమే నీటి సరఫరా లభిస్తుంది. ఈ పట్టణాల్లో నీటి సరఫరా మూడు రోజులకు ఒక గంటకు మించి రోజుకు 18 గంటల మేరకు లభిస్తుంది. పంపిణీ వ్యవస్థలో లోపాల కారణంగా ఢిల్లీలో రోజుకు కొన్ని గంటలు మాత్రమే నీటి సరఫరా లభిస్తుంది. తాగునీటి సరఫరాకు సంబంధించి మరికొన్ని వాస్తవాలను



పరిశీలిం చినట్లయితే 2008వ సంవత్సరం మొత్తం భారతదేశ జనాభాలో 88% మంది మాత్రమే మెరుగైన తాగునీటి సరఫరా పొందగలుగుతున్నారు. 1990వ సంవత్సరం కేవలం 68% మాత్రమే మొత్తం జనాభాలో 25 శాతం మాత్రమే తమ గృహాల్లో తాగునీటిని పొందగలుగుతున్నారు. తాగునీరు బాక్టీరియా రసాయనాలతో కలుషితమైనప్పటికీ భారతదేశంలోని 67% జనాభా శుద్ధికరించని నీటిని అలాగే సేవిస్తున్నారు. తాగునీటిని సమకూర్చే వారిలో 87 శాతం మంది స్త్రీలే వీరు అనేక సంఘటనలకు గురవుతున్నారు. భారత దేశంలో తాగునీటి సరఫరాకు సంబంధించి "జాతీయ నమూనా సర్వే సంస్థ" అందించిన ఎన్నో విషయాలు మనకు తెలియని విషయాలు ఉన్నాయి.

ఇండియాలో మంచినీటి సరఫరా పథకాలు: స్వాతంత్ర్య నంతరం భారతదేశంలో అనేక నీటి సరఫరా పథకాలను అమలుపరచడం జరిగింది. 1954వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం జాతీయా నీటి సరఫరా పారిశుద్ధ్య పదకాన్ని ప్రారంభించి రాష్ట్ర ప్రభుత్వాలకు సాంకేతిక సలహాలను అందించింది.1992బి 1993 వ సంవత్సరం నుండి రూరల్ వాటర్ సప్లై ప్రోగ్రాంను అమలుపరచి మార్చి 21, 2006వ సంవత్సరం వరకు రూ66 వేల కోట్లని హెచ్చించింది. రాజీవ్‌గాంధీ గ్రామీణ తాగునీటి పథకం పేరుతో ఈపథకం అమలులో ఉంది. ఈ పథకం ద్వారా 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో 798,967 నివాస ప్రాంతాలకు రక్షిత తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకోగా వాస్తవంగా సాధించిన ప్రగతి కేవలం 6,65,52 నివాస ప్రాంతాలు మాత్రమే. ఝార్ఖండ్ ఛత్తీస్గఢ్, నాగాలాండ్, మధ్యప్రదేశ్, ఒడిస్సా, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, రాష్ట్రాలు తమ లక్ష్యాలను మించి ప్రగతి సాధించగా సిక్కిం పంజాబ్ అస్సాం అరుణాచల్ ప్రదేశ్ జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలు 50%కంటే తక్కువ లక్ష్యాలను సాధించాయి. కేంద్ర ప్రభుత్వం అమలుపరిచే ప్రతిష్టాత్మకమైన భారత నిర్మా ణంలో తాగునీటి సరఫరా ఒక ముఖ్య మైన అంశం. భారత్ నిర్మాణ పథకం కింద తాగునీటి సరఫరాకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన వ్యయం 2005బి 2006 వ సంవత్సరంలో రూ. నలభై తొమ్మిది కోట్లు, కాగా 2012బి 2013 లో ఈకేటాయింపులు10,500 కోట్లకు పెరిగాయి.

పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా: పట్టణ ప్రాంతాలు తాగునీటి కల్పనకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టణ స్థానిక సంస్థలకు ప్రస్తుతం "జవహర్లాల్ నెహ్రూ జాతీయ పట్టణం పునర్నిర్మాణ మిషన్"2 ద్వారా సహాయం అందిస్తుంది. పట్టణ స్థానిక ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన పరిపాలనాపరమైన మార్పులను తెచ్చి తాగునీటి పారిశుద్ధ్య సేవలను నిరంతరయంగా అందించే ఈపథకం యొక్క ముఖ్య ఉద్దేశం. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని స్థానిక ప్రభుత్వాలు సాధారణంగా నీటిని కుళాయిల ద్వారా గృహస్థులకు సరఫరా చేస్తుంటారు. అలాంటి సౌకర్యం ఇంటి లోపల లేదా ఇంటి బయట ఉమ్మడి కుళాయిలద్వారా లభించవచ్చు. ఈ సౌకర్యం గృహస్థులకు ప్రధాన లేదా ఉప ఆధారంగా ఉండవచ్చు. ఎన్ఎస్ఎస్ ఓ సర్వే ప్రకారం భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో 1000 మంది గృహస్థుల్లో 753 మంది లేదా 75% పట్టణ ప్రాంతాల్లో వెయ్యి మంది గృహస్తిలో 781 మంది లేదా 78% గృహస్తులు ప్రతిరోజు కుళాయిల ద్వారా నీటిని పొందగలుగుతున్నారు. వివిధ రాష్ట్రాలను కేంద్ర ప్రాంత ప్రాంతాలను గ్రామీణ ప్రాంతాలను పరిశీలించినట్లయితే చత్తీస్గడ్ ఝార?ండ్ చండీగఢ్ దాద్రానగర్ హవేలీ పుదుచ్చేరి గ్రామీణ ప్రాంతాల్లోని మొత్తం గృహస్థులు 100% సర్వే కాలానికి ముందు రోజు వరకు 365 రోజులు ప్రతిరోజు నీటిని సరఫరాలు పొందినట్లు వెల్లడించారు. మిగిలిన రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ నిష్పత్తి 32నుండి 99.9 శాతం వరకు నమోదయింది. ఇంచుమించు ఇదే తీరును రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల పట్టణ ప్రాంతాల్లో మనం చూడవచ్చు.

తెలంగాణలో మిషన్ భగీరథ పథకం: తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించాలని ఉద్దేశంతో 43,791 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం ఈ మిషన్ భగీర థను ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామా లలో 100% ఇళ్లకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టును గోదావరి నది (53.68%) కృష్ణానది (32. 43%) టిఎంసిల నుండి సేకరించిన నీటి ద్వారా రాష్ట్రంలోని అన్ని గృహాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని దృఢ సంకల్పంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజలకు ఒక వర ప్రదాయినిగా చెప్పవచ్చు.



పందిరి. శ్రీనివాసులు.
ఎంఏ( జాగ్రఫీ),
బిఈడి, ఎంసీజే
(జర్నలిజం), పిజిడిసిజే
(జర్నలిజం), ఉస్మానియా
యూనివర్సిటీ

# పప్పు దినుసులను తినండి

పప్పు దినుసులను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. పప్పు దినుసులతో రోజూ రకరకాల కూరలు లేదా వంటకాలను చేస్తుంటారు. కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు ఇలా మనకు అనేక రకాల పప్పు దినుసులు అందుబాటులో ఉన్నాయి. అయితే పోషకాహార నిపుణులు పప్పు దినుసులను పోషకాలకు గనిగా చెబుతుంటారు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు పప్పు దినుసుల్లో ఉంటాయి. వీటిని తినడం వల్ల క్యాలరీలు పెద్దగా లభించవు. కానీ పోషకాలు అనేకం లభిస్తాయి. ముఖ్యంగా ప్రోటీన్లను పెద్ద ఎత్తున పొందవచ్చు. ఇవి మనకు శక్తిని అందిస్తాయి. పప్పు దినుసుల్లో ప్రోటీన్లతోపాటు ఫైబర్, జింక్, ఐరన్, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు లభిస్తాయి. కనుక పప్పు దినుసులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే పప్పు దినుసులను పోషకాహార నిపుణులు సూచించినట్లు తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.



**ఇలా తినాలి...**
పప్పు దినుసులను కొందరు డ్రై ఫ్రూట్స్‌తో కలిపి తింటారు. ఇలా అసలు తినకూడదు. వీటిని వేర్వేరుగా తినాల్సి ఉంటుంది. అలాగే కనీసం గంట గ్యాప్ ఇచ్చి తింటే మంచిది. లేదంటే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకోలేదు. పైగా గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి. అలాగే పప్పు దినుసులను నానబెట్టి తింటే అధిక మొత్తంలో పోషకాలు లభిస్తాయి. సోయా జాతికి చెందిన గింజలను అయితే మొలకెత్తించి తింటే మంచిది. పప్పు దినుసులను అన్నంతో అయితే 1/3వ వంతు తినాల్సి ఉంటుంది. అంటే తినే అన్నంలో పప్పు దినుసులు 33 శాతం మేర ఉండాలి. దీని వల్ల అధిక మొత్తంలో పోషకాలను పొందవచ్చు. అలాగే షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. జీర్ణ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇక చిరు ధాన్యాలతో పప్పు దినుసులను తింటే రెండింటినీ సమాన భాగాల్లో కలిపి తినాలి. అంటే చిరు ధాన్యాలను ఎంత తింటే పప్పు దినుసులను కూడా అంతే మొత్తంలో తినాలన్నమాట. ఈ విధంగా పప్పు దినుసులను తింటే పోషకాలను సరిగ్గా పొందవచ్చు.

**కనీసం 5 రోజులు అయినా...**
ఒక పప్పు దినుసులను ప్రతి రోజూ తిన్నా వచ్చే నష్టమేమీ ఉండదు. కానీ చాలా మంది రోజూ పప్పేనా అని పెదవి విరుస్తారు. వాస్తవానికి మన శరీరానికి పప్పు దినుసులు ఎంతో మేలు చేస్తాయి. కనీసం వారంలో 5 రోజులు అయినా సరే పప్పు దినుసులను తింటే మంచిది. భిన్న రకాల పప్పు దినుసులను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. పప్పు దినుసులను రోజూ కూరగానే కాక ఒకసారి ఉడకబెట్టి, ఒకసారి మొలకలుగా, ఒకసారి సలాడ్ రూపంలో తినాలి. దీని వల్ల పప్పు దినుసులను రోజూ తింటున్నామన్న భావన కలగదు. ఇలా తింటే జీర్ణాశయంపై కూడా ఒత్తిడి పడదు. పైగా జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**అనేక లాభాలు...**
పప్పు దినుసులను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా లభిస్తాయి. అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌ను పొందవచ్చు. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. అనేక లాభాలను అందిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. పప్పు దినుసుల్లో అనేక రకాల ఫైటో కెమికల్స్, సాపోనిన్స్, టానిన్స్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ముఖ్యంగా క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. పప్పు దినుసులను రోజూ తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ తగ్గుతుంది. అలాగే అధిక బరువును సైతం తగ్గించుకోవచ్చు. ఇలా పప్పు దినుసులను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# నెయ్యితో అద్భుత చర్మ సౌందర్యం



**నెయ్యిని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని నేరుగా తింటారు లేదా వంటల్లో వేస్తారు. నెయ్యిని కలిపి అన్నంతోపాటు తింటే ఎంతో రుచిగా ఉంటుంది. ఉత్తరాది వారు నెయ్యిని చపాతీలపై రాసి కూడా తింటారు. నెయ్యితో చాలా మంది ఎక్కువగా తీపి వంటకాలను చేస్తుంటారు. అవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే ఆయుర్వేద ప్రకారం నెయ్యి మనకు అనేక లాభాలను అందిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి వ్యాధులు రాకుండా చూస్తాయి. శరీరాన్ని సంరక్షిస్తాయి. అయితే ఆరోగ్యపరంగానే కాక సౌందర్య పరంగా కూడా నెయ్యి మనకు అనేక లాభాలను అందిస్తుంది. నెయ్యిని పలు విధాలుగా ఉపయోగించడం వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది.**

**నల్లని వలయాలకు...**
కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలను తొలగించేందుకు గాను నెయ్యి అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకు ఏం చేయాలంటే కొద్దిగా నెయ్యిని తీసుకుని రాత్రి పూట నిద్రించే ముందు నల్లని వలయాలపై నెమ్మదిగా రాయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. అయితే రాత్రి పూట వద్దనుకునేవారు ఉదయం కూడా రాయవచ్చు. రాసిన తరువాత 2 నుంచి 3 గంటలపాటు వేచి ఉండాలి. తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే డార్క్ సర్కిల్స్ తొలగిపోతాయి. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. చలికాలంలో పెదవులు సహజంగానే పగులుతుంటాయి. అయితే కొందరికి ఈ సమస్య ఎల్లప్పుడూ ఉంటుంది. అలాంటి వారు రాత్రి పూట పెదవులకు కొద్దిగా నెయ్యి రాస్తే మేలు జరుగుతుంది. రాత్రి పూట పెదవులకు నెయ్యి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తాయి. పెదవులు ఆరోగ్యంగా ఉంటాయి.

**శరీరానికి రాస్తే...**
స్నానం చేయడానికి ముందు కొద్దిగా నెయ్యిని శరీరానికి లేదా ముఖానికి రాయాలి. కాసేపు అయ్యాక స్నానం చేయాలి. ఇలా చేస్తుంటే చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. పొడిబారిన చర్మం ఉన్నవారికి ఈ చిట్కా ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే కొద్దిగా నెయ్యి తీసుకుని అందులో కాస్త శనగపిండి, పాలు వేసి కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల ముఖంలో కళ పెరుగుతుంది. కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు, ముడతలు తొలగిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు.

**ముఖ సౌందర్యానికి...**
గాయాలు, పుండ్లను తగ్గించేందుకు కూడా నెయ్యి అద్భుతంగా పనిచేస్తుంది. రాత్రి పూట గాయాలు, పుండ్లపై కాస్త నెయ్యి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే అవి



త్వరగా మానుతాయి. ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటాయి. అలాగే నెయ్యిని, తేనెను కలిపి మిశ్రమంగా చేసి ముఖానికి రాయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గిపోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా నెయ్యిని ఉపయోగించడం వల్ల చర్మ సౌందర్యాన్ని పెంచుకోవచ్చు. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# పెసరుపప్పు పకోడి... తయారీ విధానం

**కావలసిన పదార్థాలు..** పెసరుపప్పు : ఒక కప్పు, అల్లం : ఒక అంగుళం ముక్క, పచ్చిమిర్చి : రెండు, ఉల్లిపాయ : ఒకటి, కరివేపాకు : రెండు రెమ్మలు, కొత్తిమీర తరుగు : కొద్దిగా, పసుపు : పావు టీస్పూన్, గరం మసాలా : అర టీస్పూన్, కారం : అర టీస్పూన్, జీలకర్ర : ఒక టీస్పూన్, వాము : పావు టీస్పూన్, ఉప్పు : రుచికి తగినంత, నూనె : వేయించడానికి సరిపడా

**తయారీ విధానం...** పెసరుపప్పును శుభ్రంగా కడిగి.. ఒక గంట సేపు నానబెట్టాలి. నీళ్లను వంపేసి.. పప్పును మిక్సీజార్‌లోకి తీసుకో వాలి. అందులో అల్లం ముక్క వేసి.. కాస్త బరకగా రుబ్బుకోవాలి. ఓ గిన్నెలో సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కరివేపా కుతోపాటు కొత్తిమీర తరుగు, జీలకర్ర, వాము, ఉప్పు, పసుపు, కారం, గరం మసాలా వేసి బాగా కలపాలి. అందులోనే మిక్సీ పట్టు కున్న పెసరుపప్పును కూడా వేసుకొని మరోసారి బాగా కలపాలి. స్టవ్‌పైన కడాయి పెట్టి.. డీప్‌ఫ్రైకి సరిపడా నూనె పోసుకోవాలి. ఆయిల్ బాగా వేడెక్కిన తర్వాత.. మంటను సిమ్‌లో పెట్టుకొని, పిండిని కొద్దికొద్దిగా తీసుకుంటూ పకోడీలుగా వేసుకోవాలి. కడాయి నిండుగా పకోడీలు వేసుకున్న తర్వాత.. మంటను మీడియం ఫ్లేమ్‌లోకి మార్చుకోవాలి. పకోడీలను గంటెతో కలుపుతూ.. రెండు వైపులా ఎర్రగా, కరకరలాడేలా వేయించుకుని వేరే ప్లేట్‌లోకి తీసుకోవాలి. వర్షం పడుతున్నప్పుడు



వీటిని వేడివేడిగా.. గ్రీన్ చట్నీ లేదా టమాటా సాస్‌తో కలిపి తింటే అద్భుతంగా ఉంటాయి.

## మార్కెట్



# పరీక్ష మిస్.. ఇన్ఫోసిస్‌లో ఛాన్స్

## కెరీర్‌ను మార్చేసిన నీలేకని పొరబాటు

విద్యార్థిగా ఉన్న సమయంలో తాను ఓ పరీక్షను మిస్ చేసుకోవడం వల్లే ఇన్ఫోసిస్‌లో స్థానం సంపాదించుకోగలిగినట్లు సంస్థ సహ వ్యవస్థాపకుడు నందన్ ఎం నీలేకని పేర్కొన్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నీలేకని మాట్లాడుతూ.. ఇన్ఫోసిస్‌లో చేరడానికి తనకు ఏవిధంగా అవకాశం వచ్చిందనే విషయాన్ని పంచుకున్నారు. ఏదైనా పరీక్ష తప్పడం ఎప్పటికీ ఓ చేజారిన అవకాశంలా పరిగణిం చకూడదని.. మరో కొత్త అవకాశాన్ని వెతుక్కోవాలని చెప్పారు. తాను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాంబే ( బాంబే) నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అనంతరం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లో చేరడానికి ప్రవేశ పరీక్ష రాయాలని అనుకున్నట్లు తెలిపారు. అయితే అదే సమయంలో తనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో పరీక్ష రాయలేదన్నారు. జీమాట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి కూడా బద్ధకించినట్లు తెలిపారు. అనంతరం ఒక చిన్న టెక్ సంస్థ పట్ని కంప్యూటర్ సిస్టమ్స్ గురించి తెలుసుకొని అందులో చేరినట్లు నీలేకని (%ఛీఘఅఋఊ చీఱశ్రీవఋఊఱ% తెలిపారు. అందులోనే తాను నారాయణమూర్తిని కలిశానని.. నాటితో తన జీవితం కొత్త మలుపు తిరిగిందన్నారు. సొంతంగా కంపెనీని స్థాపించాలనే ఆయన ఆలోచన నచ్చి.. ఆయనతో కలిసి ముందడుగు వేసినట్లు తెలిపారు. 1981లో తమలాంటి భావాలే ఉన్న మరికొంతమందితో కలిసి ఇన్ఫోసిస్‌ను స్థాపించామన్నారు. నాటి నుంచి తాము వెనక్కి చూడలేదని.. ఓ పెద్ద లక్ష్యాన్ని పెట్టుకొని అందరం కష్టపడడంతో కంపెనీ లాభాల బాటలో సాగిందన్నారు.

**ఐరాస నిర్ణయాలు ప్రపంచ ఐ ప్రాధాన్యాలను ప్రతిబింబించవు: జై శంకర్**
తాను విద్యార్థిగా ఉన్న సమయంలో ప్రవేశ పరీక్ష రాసి ఐఐఎంలో చేరకపోవడం, విదేశాలకు వెళ్లకపోవడం వంటి అనేక పొరబాట్లు చేసినప్పటికీ.. అవి తనకు ఈ రకంగా ఉపయోగపడ్డాయన్నారు. విదేశాలకు వెళ్లకపోవడం వల్లే టెక్ రంగంలో తనదైన ముద్రను నెలకొల్పిన ఇన్ఫోసిస్‌లో స్థానం సంపాదించానన్నారు. అందుకు తాను ఎప్పుడూ గర్వపడతానన్నారు. నీలేకని మార్చి 2002 నుంచి ఏప్రిల్ 2007 వరకు ఇన్ఫోసిస్ సీఈఓ గా పనిచేశారు.

# బ్యాంకింగ్ రంగంలోకి మరో విదేశీ పెట్టుబడి

## ఫెడరల్ బ్యాంక్‌లో బ్లాక్‌స్టోన్‌కు 10% వాటా

దేశీయ బ్యాంకింగ్ రంగంలోకి విదేశీ పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఇటీవల ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ 3 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రైవేటు బ్యాంకింగ్ రంగంలో ఇదే అతిపెద్ద పెట్టుబడిగానూ నిలిచింది. తాజాగా మరో ప్రైవేటు బ్యాంక్ ఫెడరల్ బ్యాంకులో న్యూయార్క్‌కు చెందిన బ్లాక్‌స్టోన్ కంపెనీ 9.99 శాతం వాటాను కొనుగోలు చేయనుంది. బ్లాక్‌స్టోన్ అనుబంధ ఆసియా టోప్కో ద్వారా రూ.6,196.51 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. కోచికి చెందిన ఫెడరల్ బ్యాంక్ ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 272.97 మిలియన్ వారెంట్లను బ్లాక్‌స్టోన్‌కు జారీ చేయనుంది. రూ.2 ముఖ విలువ కలిగిన ఈ షేర్లను రూ.227 వద్ద వీటిని కన్వర్ట్ చేసుకోవచ్చు. ఈ వారెంట్ల కింద ఫెడరల్ బ్యాంకులో బ్లాక్‌స్టోన్‌కు 9.99 శాతం వాటా దఖలు పడనుంది. ఈ పెట్టుబడికి నియంత్రణ సంస్థలు, వాటాదారుల నుంచి ఆమోదానికి లోబడి ఉంటుంది. ఈ వారెంట్లను అలాట్ చేసిన తేదీ నుంచి 18 నెలల గడువు ఉంటుంది. సబ్‌స్క్రిప్షన్ సమయంలో 25 శాతం బ్లాక్‌స్టోన్ పెట్టుబడి పెడుతుంది. మిగిలిన 75 శాతం పెట్టుబడిని వారెంట్లను ఈక్విటీగా మార్చుకున్న సమయంలో చెల్లింపులు చేస్తుంది. ఈ ఒప్పందంలో భాగంగా బ్యాంక్ బోర్డులో ఒక నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను బ్లాక్‌స్టోన్ నియమించుకోవచ్చు.

**బ్యాంకు ఖాతాకు నలుగురు నామినీలు.. ప్రయోజనాలేంటి?**
బ్లాక్‌స్టోన్ పెట్టుబడికి సంబంధించి నవంబర్ 19న ఫెడరల్ బ్యాంక్ అసాధారణ సమావేశం (ఈజీఎం) నిర్వహించనుంది. వీడియో కాన్ఫరెన్స్ రూపంలో జరిగే ఈ సమావేశంలో ప్రిఫరెన్షియల్ ఇష్యూ, బోర్డు నామినేషన్ రైట్స్‌కు సంబంధించి వాటాదారుల నుంచి ఆమోదం తీసుకోనున్నారు. మరోవైపు ఇటీవల కాలంలో మిడ్‌సైజ్ ప్రైవేటు



బ్యాంకుల్లోకి విదేశీ పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఆర్‌బీఐఎల్‌లో ఎమిరేట్స్ ఎన్‌బీడీ తాజాగా పెట్టుబడి పెట్టగా.. జపాన్‌కు చెందిన ఎస్‌ఎంబీఈసీ యెస్ బ్యాంకులో 24 శాతం వాటాను పొందింది. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో వార్‌బర్గ్ పింకస్, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ 877 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాయి.

# ఓలా, ఉబర్‌కు పోటీగా 'భారత్ ట్యాక్సీ'

## వచ్చే నెల నుంచి రయ్‌రయ్!

ఓలా, ఉబర్‌కు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీని తీసుకొచ్చింది. ప్రైవేటు సంస్థలను సవాల్ చేసేలా ఈ సహకార ట్యాక్సీని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ అభివృద్ధి చేసింది. పైలట్ ప్రాతిపదికన నవంబర్ నుంచి దిల్లీలో ఈ సేవలు ప్రారంభంకానున్నాయి. తొలుత 650 మంది సొంతవాహనాలు కలిగిన డ్రైవర్లు దేశ రాజధాని నగరంలో ఈ సేవలు అందించనున్నారు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సహకార్ ట్యాక్సీ గురించి గతంలో కేంద్ర సహకార మంత్రి అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసిందే. సహకార సంఘాల మాదిరిగా ఇది పనిచేస్తుంది. దీంతో ఇందులో నమోదు చేసుకున్న డ్రైవర్లకు మేలు చేకూరుతుంది. టూవీలర్, ఆటోలు, ఫోర్ వీలర్లు సహకార్ ట్యాక్సీలో భాగంగా సేవలందిస్తాయని అమిత్ షా చెప్పారు. ఇందులోని లాభాలన్నీ ఏ ఒక్క కంపెనీకో పరిమితం కాకుండా.. డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు.

**ఫెవికాల్, క్యాడ్‌బరీ డెయిరీమిల్క్ ప్రకటనల రూపకర్త .. పీయూష్ పాండే కన్నుమూత**
యాప్ ఆధారిత ట్యాక్సీ సర్వీసులపై కొన్ని సంవత్సరాలుగా వినియోగదారుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధరలు, క్యాన్సిలేషన్లతో పాటు తమ ఆదాయం నుంచి కంపెనీలు 25 శాతం వరకు కమీషన్ తీసుకోవడంపై డ్రైవర్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటికీ సమాధానం ఇచ్చేలా కేంద్రం భారత్ ట్యాక్సీని తీసుకొస్తోంది. ఇందులో నమోదు చేసుకున్న ట్యాక్సీ డ్రైవర్లు ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరం ఉండదు. మెంబర్‌షిప్ కింద స్వల్ప మొత్తం ఫీజు చెల్లిస్తే



సరిపోతుంది. 2026 మార్చి నాటికి మెట్రో నగరాల్లో ఈ భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2030 నాటికి లక్ష మంది డ్రైవర్లను ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం చేయాలని చూస్తోంది. సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ కింద ఈ ట్యాక్సీ సేవలు అందనున్నాయి. ఆ సంస్థను 2025 జూన్‌లో ఏర్పాటు చేశారు.

# ఆరు రోజుల వరుస లాభాలకు బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. విదేశీ పెట్టుబడిదారుల విక్రయాలు, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల వంటివి ప్రభావం చూపాయి. దీంతో ఆరు రోజుల వరుస లాభాలకు బ్రేక్‌పడింది. సెన్సెక్స్ 340 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 96 పాయింట్ల మేర క్షీణించింది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65.92 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4066 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఈ ఉదయం 84,667.23 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్..



తర్వాత నష్టాల బాట పట్టింది. చివరకు 344.52 పాయింట్లు నష్టపోయి 84,211.88 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 96.25 పాయింట్ల నష్టంతో 25,795.15కి చేరింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.83గా ఉంది. సెన్సెక్స్ 30లో ప్రధానంగా హిందుస్థాన్ యునిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, టైటాన్, కొటక్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, బీఈఎల్, సన్ ఫార్మా, ఐటీసీ షేర్లు లాభపడ్డాయి.

## బ్యాంకు ఖాతాకు

# నలుగురు నామినీలు

బ్యాంకు ఖాతాలు, లాకర్లు ఉన్న వారికి ఇప్పటిదాకా ఒక్కరినే నామినీగా పేర్కొనే అవకాశం ఉండేది. కానీ, ఇకపై నలుగురిని నామినీగా ఉంచే వీలుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు నవంబరు 1, 2025 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మార్పుల వల్ల ఖాతాదారులకు ఎలాంటి ప్రయోజనాలుంటాయో చూద్దామా..? మన దేశంలోని బ్యాంకుల్లో దాదాపు రూ.67,000 కోట్లకు పైగా డబ్బు ఎవరూ వెనక్కి తీసుకోకుండా అలా ఉండిపోయింది. ఖాతాదారుడు మరణించిన తర్వాత, ఉన్న ఒక్క నామినీ అందుబాటులో లేకపోవడం, లేదా క్లెయిం చేసుకోకపోవడం వల్ల ఇలా జరుగుతోంది. దీంతో కుటుంబ సభ్యులు, డబ్బులు వెనక్కి తీసుకోవడం కోసం పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఇవి బ్యాంకు పొదుపు ఖాతా, ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్ ఖాతాలతో పాటు, లాకర్లకూ వర్తిస్తాయి. ఒకేసారి నలుగురి నామినేషన్: మీరు మీ ఖాతాకు ఒకేసారి నలుగురిని నామినీలుగా పేర్కొనవచ్చు. అంతేకాదు, ఎవరికి ఎంత వాటా (శాతం) వెళ్లాలి అన్నదీ మీరే నిర్ణయించుకోవచ్చు. ఉదాహరణకు జీవిత భాగస్వామికి 50 శాతం, మిగతాది పిల్లలకు అన్నట్లు పంపకాలు చేయొచ్చు. ఒకరి తర్వాత మరొకరు: నలుగురు నామినీలను వరుస క్రమంలోనూ ఏర్పాటు చేయొచ్చు. అంటే, మొదటి నామినీ అందుబాటులో లేకపోతే, రెండో నామినీకి అర్హత వస్తుంది. వారూ లేకపోతే మూడో వారికి... ఇలా ఒకరి తర్వాత మరొకరికి అవకాశం ఉంటుంది. డిపాజిట్ ఖాతాలకు పైన చెప్పిన రెండు పద్ధతుల్లో మీకు నచ్చిన విధానాన్ని ఎంచుకోవచ్చు. లాకర్లలోని వస్తువులను పంచడం కష్టం కాబట్టి, కేవలం ఒకరి తర్వాత ఒకరు అనే పద్ధతిలో మాత్రమే నామినేట్ చేయాలి. నామినీ పేర్లను నమోదు చేసేటప్పుడు, వారి ఫోన్ నంబరు, ఇ-మెయిల్ ఐడీ వంటి వివరాలూ ఇవ్వాలి. దీనివల్ల అవసరమైన సందర్భంలో బ్యాంకు వారిని సులభంగా సంప్రదించగలదు. లాభాలేమిటి? మీ డబ్బు ఎవరికి చెందాలనే విషయంలో మీకు పూర్తి స్వేచ్ఛ, స్పష్టత ఉంటాయి. ఖాతాదారుడి మరణానంతరం కుటుంబ సభ్యులు డబ్బులను వెనక్కి తీసుకోవడానికి ఇబ్బంది పడక్కర్లేదు. వారసత్వ గొడవలు, చట్టపరమైన సమస్యలూ తగ్గుతాయి. బ్యాంకుల్లో ఎవరూ పట్టించుకోని డబ్బు మొత్తం గణనీయంగా తగ్గే వీలుంది. ఈ కొత్త విధానం కేవలం బ్యాంకు ఖాతాలకే పరిమితం కాదు. త్వరలోనే మ్యూచువల్ ఫండ్లు, డీమ్యాట్ ఖాతాలు, ఇన్సూరెన్స్ పాలసీలకూ రానుంది. దీనివల్ల ఈ ఖాతాల్లోని సొమ్మును క్లెయిం చేసుకోవడం సులభం అవుతుంది. ఏం చేయాలి? ఈ కొత్త నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత మీ బ్యాంకు ఖాతాలు, లాకర్ల నామినేషన్ వివరాలను ఒకసారి తనిఖీ చేసుకోండి. అవసరమైతే కొత్త పద్ధతి ప్రకారం నామినీలను మార్చుకోండి. లేదా కొత్త సభ్యులను నామినీగా చేర్చండి. బ్యాంకు శాఖకు వెళ్లడం, నెట్ బ్యాంకింగ్, మొబైల్ యాప్ ద్వారా ఈ పనిని సులభంగా చేయొచ్చు. వీలునామా లేనివారు తప్పనిసరిగా నామినేషన్ వివరాలను నమోదు చేయడం మంచిది.



## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

### భీమ్ భరత్



**వికారాబాద్, అక్టోబర్ 24(నినాదం):** జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం మైతాబ్ ఖాన్ గూడలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ భీమ్ భరత్ శుక్రవారం నూతన దాబాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి మార్గామను ఎంచుకోవాలన్నారు. వ్యాపారం లో మెలుకువలు నేర్చుకుని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. వ్యాపారం లో రాణించినట్లాయితే మెరుగైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. ఉపాధికి ఉద్యోగమే సోపానం కాదని సంపాదనకోసం ఆయా మార్గాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటయ్య, వెంకట్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి , గణపురం ప్రసాద్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ , మల్లేశం మాదిరెడ్డి పల్లీ రాజు , సంజీవ రెడ్డి , రఘు మహేందర్ రెడ్డి దయాకర్ రెడ్డి నర్సింలు మీరాజ్ శ్యామ్,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేకబస్సులు



**అల్వాల్, అక్టోబర్ 25 (నినాదం):** కార్తీకమాసం సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ కుషాయిగూడ డిపో నుంచి అతి తక్కువ ధరలో పెళ్లిళ్లకు శుభకార్యములకు పుణ్యక్షేత్రాల సందర్శనకు బస్సులు అద్దెకు ఇవ్వబడునని డిపో మేనేజర్ వి.వేణుగోపాల్ తెలిపారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులుఅందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంచారామాలు, శ్రీశైలము, వేములవాడ, అరుణాచలం, కొమరవెల్లి మల్లన్న వాటి పుణ్యక్షేత్రాల కుభక్తులు కోరుకున్న యాత్రలకు బస్సులు ఇవ్వబడునని తెలిపారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా కీసర గుట్టకు ఈసీఐఎల్ బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్ట్ ఆవిష్కరణ



**అల్వాల్, అక్టోబర్, 24 (నినాదం):** హైదరాబాద్ నగరంలోని జలవిహార్, నెక్లెస్ రోడ్, ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీ టి. హరీశ్ రావు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువత హక్కుల సాధనకు, వారి భవిష్యత్తు కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజకవర్గ కార్పొరేటర్లు సబిత అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, జేఏసీ నాయకులు వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, ధర్మేష్ యాదవ్, జనార్ధన్, ప్రశాంత్ రెడ్డి, సాయి గౌడ్, వెంకటేష్, సంజీవ, ఉమాపతి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ఓటు వేయండి

### ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, అక్టోబర్ 24 ( నినాదం):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ డివిజన్ పరిధిలోని క్లస్టర్ 1 , ఆదిత్య రాయల్ ఫార్చ్యు విల్లాస్ కాలనీలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. వియ్యంకుడు మదన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసిజూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ పేట్ డివిజన్ ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ , మసీయుద్దిన్ బిఆర్ఎస్ నాయకులతో విజ్ఞప్తి చేయడం జరిగింది.

# భవిష్యత్‌లో పరిశ్రమగా చేపల పెంపకం

### మంత్రి శ్రీహరి





**వికారాబాద్, అక్టోబర్ 24(నినాదం):** మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య , క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాండూరు శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా కోట్ పల్లి చెరువులో మూడు రకాలతో కూడిన 10 లక్షల పై చీలుకు చేప పిల్లలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ముదిరాజు కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారు. భవిష్యత్తు లో చాపలు పెంపకం పరిశ్రమ గా అవతరించుకొనున్నదని అన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు. జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 5 లక్షల మత్స్య కారుల కుటుంబాలకు జీవనోపాధి కలిగే విధంగా 123 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మత్స్యకారులు ఏదైనా ప్రమాదాలకు గురి అయినట్లయితే కోటి 40 లక్షల ఉచిత బీమాకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మత్స్యకారుల సంఘాల్లో సభ్యత్వ సమస్య ప్రధానంగా ఉందని ఇట్టి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. తాండూరు నియోజకవర్గం లో శాసన సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని ఇందుకు ఎమ్మెల్యే కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాండూరు శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 120 కోట్ల నిధులను వెచ్చించి ముదిరాజుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కోట్ పల్లి ప్రాజెక్టులో ఎన్నడూ లేని విధంగా పది లక్షలకు పైగా చేప పిల్లలను వదలడంతో మత్స్యకారులకు ఆదాయ పరంగా లబ్ధి చేకూర్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స శాఖ కార్పోషన్ చైర్మన్ మట్టి సాయి కుమార్, మురిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్పోర్ట్స్ చైర్మన్ శివా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, ఏడి వెంకన్న, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో డానియల్, ముదిరాజ్ సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల కాలనీకి వెళ్లే రోడ్డు మరమ్మతులు చేపట్టండి





### కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**జవహర్‌నగర్, అక్టోబర్ 24 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం నుండి వికలాంగుల కాలనీకి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని మరమ్మత్తులు చేపట్టి బాగు చేయాలని కమిషనర్ వసంతకు ఎమ్మెల్యే మల్లారెడ్డి ఫోన్ చేసి ఆదేశించారు. ఈ మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వికలాంగుల కాలనీకి వెళ్లే గుంతల మయమైన రోడ్డు పనులు చేపట్టాలని కమీషనర్ కార్యాలయంలో శుక్రవారం వికలాంగుల కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ వర్షం పడినప్పుడు రోడ్డుపై వాహనాలు వెళ్ళలేని దుస్థితి నెలకొందని అత్యవసర సమయాల్లో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారని అన్నారు. కమిషనర్ వసంతకు ఎమ్మెల్యే మల్లారెడ్డి ఫోన్లో మాట్లాడి చెన్నాపురం నుండి వికలాంగుల కాలనీకి వెళ్లే రహదారి మరమ్మత్తులు పనులు చేపట్టాలని చెప్పారు. వెంటనే స్పందించిన కమిషనర్ త్వరలోనే పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండకింది ప్రసాద్, కేకే చారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పార్కుల అభివృద్ధిపై అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్



**కాప్రా, అక్టోబర్ 24 (నినాదం) :** మీర్పేట్ - హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్కు మరియు కృష్ణానగర్ పార్కు అభివృద్ధి విషయమై మరమ్మత్తు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెట్ల చుట్టు కూడా ఉన్నటువంటి కొమ్మలు తొలగించి శుభ్రం చేయడం జరిగిందని, పూర్తి పచ్చదనం కళ్ళకు కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని తెలిపారు. పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రాజీవ్ పార్కు సందర్శన అనంతరం కృష్ణానగర్ పార్కును సందర్శించి బయోవర్సిటీ పార్కు నమూనాలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కార్పొరేటర్ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ, హార్టికల్చర్ ఆఫీసర్ లోకేష్, అశోక్, దేవీరాజ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువ సైనికుడు మృతి

### అధికార లాంచనాలతో నేడు అంత్యక్రియలు





**వికారాబాద్, అక్టోబర్ 24(నినాదం):** దేశ సేవలో తరించాలనుకున్న ఆయన కల మృత్యువు రూపంలో అర్ధంతారంగా చేదిరి పోయింది. కన్న వారికి, కట్టుకున్న వారిని పుట్టెడు శోకంలో ముంచింది. వివరాల్లోకి వెళితే జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం వట్టిమీనపల్లికి చెందిన మోముల వెంకట్ రాంరెడ్డి చికిత్స పొందుతూ శుక్రవారం ఢిల్లీ ఆర్మీ ఆసు పత్రిలో మృతి చెందిన సంఘటన గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం దేశ సేవ చేయాలన్న ధృడసం కల్పంతో శ్రమించి ఎనిమిది సంవత్సరాల క్రితం వెంకట్ రాంరెడ్డి ఆర్మీలో సైనికునిగా ఎంపికైయ్యారు. కోరుకున్న వృత్తిలో సంతోషంగా విధులు నిర్వహిస్తున్నారు. ఓ ఇంటి వాడు కావాలని రెండు సంవత్సరాల క్రితం మనీషాను వివాహం చేసుకున్నాక చక్కగా సాగుతున్న వీరి దాంపత్య జీవితంలో వెంకట్ రాంరెడ్డిని అనారోగ్యం కబలించింది. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు బ్లడ్ క్యాన్సర్ గా నిర్ధారించి చికిత్స ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రెండు సంవత్సరాలనుండి వైద్యం పొందుతూ శుక్రవారం ఢిల్లీ లోని ఆర్మీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. స్నేహితులు, బంధువులు గ్రామానికి చేరుకుని వెంకట్ రాంరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సానుభూతిని తెలిపారు. నేడు స్వగ్రామం వట్టి మీనపల్లి లో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. వెంకట్ రాంరెడ్డి పార్థివదేహం ప్రత్యేక హెలికాప్టర్ లో బేగంపేట విమానాశ్రా యనికి రాత్రికి చేరుకొనుందని శనివారం స్వగ్రామం లో అంత్యక్రియలు నిర్వహిం చనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయనకు తల్లీ తండ్రి మోహన్ రెడ్డి, సావిత్రమ్మ, భార్య మనిషా, సోదరుడు శశివర్ధన్ రెడ్డి ఉన్నారు.

## బిజెపి అభ్యర్థిని గెలిపించాలి



**కాప్రా, అక్టోబర్ 24 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం బోరబండ డివిజన్ పరిధిలో దీపక్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతూ పలు కాలనీలలో బూత్ నంబర్ 314 ఇంచార్జ్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు అభిషేక్ నాయక్, నందకిషోర్, చందు, రవి నాచారం డివిజన్ కిసాన్ మోర్చా నాయకులు రాజిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, క్రాంతి కుమార్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవుల సదర్ మన రాష్ట్రానికే ఖదర్

### కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కురుమ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సదర్ సమ్మేళనంలో పాల్గొని దున్నరాజుల ప్రదర్శనను వీక్షించారు. అనంతరం సదర్ సమ్మేళన ఉత్సవ కమిటీ సభ్యులు వారి ఆచార సంప్రదాయాలతో మాజీ ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ యాదవుల సదర్ తెలంగాణ రాష్ట్రానికి ఖధర్ అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం కులవృత్తులా కూటీర పరిశ్రమ అని కొనియాడారు.యాదవ సోదరులు దున్నరాజులను పూజించి పాడి పశు సంపదను సంరక్షించుకొని ప్రతి సంవత్సరం సదర్ సమ్మేళనం జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. నా బాల్యం, నా జీవన విధంగా అన్ని కులాలతో ముడిపడిఉన్నదని సదర్ సమ్మేళనంలో గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో లింగం యాదవ్, బాలరాజ్, మోటే శ్రీనివాస్ యాదవ్, నవీన్ కురుమ, శ్రీకాంత్ యాదవ్, సాయి, అశోక్, కిరణ్ యాదవ్, అంజప్ప, రవి, తిరుమలయ్య మరియు కాలనీవాసులు యాదవ్ సంఘ కుటుంబసభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## చెత్త లారీల సమస్యను పరిష్కరించండి

### జేఎంసి బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షుడు కమలాకర్




**జవహర్‌నగర్, అక్టోబర్ 24 (నినాదం):** ఎన్నో ఏళ్లుగా జవహర్ నగర్ ను పట్టి పీడిస్తున్న డంపింగ్ యార్డ్ చెత్త లారీల సమస్య కు శాశ్వత పరిష్కారం చూపాలంటూ జవహర్ నగర్ లోని ప్రధాన రహదారి గుండా డంపింగ్ యార్డ్ చెత్త లారీలు రాకుండా పోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కలికోట కమలాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ స్పందిస్తూ ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ సీఎం రఘు ప్రసాద్ కు సూచనలు చేశారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న చెత్త లారీల సమస్య, డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తద్వారా జవహర్ నగర్ ను చెత్త రహిత కార్పొరేషన్ గా మార్చాలని కమిషనర్ కు విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా, జిల్లా బీజేపీ కార్యకర్త సన్ని, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రాజు నాయక్, రంగుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.


## సీనియర్ సిటిజన్ అసోసియేషన్ 15వ సర్వసభ్య సమావేశం



**అల్వాల్, అక్టోబర్ 24 (నినాదం):** అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ 15వ సర్వసభ్య సమావేశం మంజీరా నగర్ కాలనీలోనీ పార్కులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కిషన్ రావు మాజీ వైస్ ఛాన్సలర్ తెలుగు విశ్వవిద్యాలయం.కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. రాజేశ్వరరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్.సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సౌందర్యేషన్ జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రావు మాట్లాడుతూ సంవత్సరములో ఎన్నో ప్రజలకు , సీనియర్ సిటిజనులకు ఉపయోగపడే బ్లడ్ డొనేషన్ క్యాంపులు, నేషనల్ ఫెస్టివల్స్ పంద్రాగస్టు, రిపబ్లిక్ డే వంటి కార్యక్రమాలు, నవకల కేంద్రంలో టేక్ కేర్ సెంటర్, లైబ్రరీ సమకూర్చడం జరిగిందని తెలియజేశారు. సమావేశంలో ప్రొఫెసర్ కిషన్ రావు మాట్లాడుతూ అందరు కలిసి, ఆడుతు పాడుతు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడాలని సభ్యులను కోరారు. తదనంతరం అత్యంత సీనియర్ సిటిజన్ లను సన్మానించుకున్నారు. ఆటల పోటీల లో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ ప్రెసిడెంట్ గురునాధరావు, సూర్యప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఇంద్రారెడ్డి, రామచంద్రయ్య, సుదర్శన్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

## సర్వేయర్ల పరీక్ష నిర్వహణకు.. సరైన ఏర్పాట్లు చేయాలి

### అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్, అక్టోబర్ 24 (నినాదం ):** జిల్లాలో లైసెన్స్ సర్వేల పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో లైసెన్స్ సర్వేల పరీక్షల నిర్వహణ పై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని , జిల్లా లో ఈ నెల 26న ఆదివారము జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల (బాలుర ) వికారాబాద్ నందు లైసెన్సుడు సర్వేయర్ల అభ్యర్థులు 106 మంది, ఇదివరకు పరీక్ష రాసి ఫెయిల్ అయిన వారు 35 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షా సమయం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు రెండవ పరీక్ష ఉంటుందని. పరీక్షకు గంట ముందే రావాలని, ఎలాంటి పొరపాట్లు జరుగకుండ పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని , అధికారులను ఆదేశించారు. ఈ సమావేశము లో జెడ్ పి హెచ్ ఎస్ ఎచ్ ఎం రాజు ,ఎస్సై గిరి,ఏడి సర్వే ల్యాండ్ రామ్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో పలు వివాహాది శుభాకార్యాలకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## వివాహ వేడుకలకు హాజరైన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24 (నినాదం) :** దేవరంజల్ ఎం ఎస్ ఆర్ కన్వెన్షన్లు షాపూర్ నగర్ బిజెపి నేత బక్క శంకర్ రెడ్డి కుమారుడు వివాహంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# బాల వికాస సేవలు అభినందనీయం





**పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్**
**మున్సిపల్ కమిషనర్ ఆయాజ్**
**వృద్ధులకు చీరలు నిత్యవసర సరుకుల పంపిణీ**

**జమ్మికుంట, అక్టోబర్ 24 (నినాదం) :** బాలవికాస సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని బాలవికాస మేనేజర్ పప్పు సులోచన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ రామకృష్ణ గౌడ్ మున్సిపల్ కమిషనర్ ఆయాజ్. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫీల్డ్ కోఆర్డినేటర్ అమ్మాయి మాట్లాడుతూ, బాలవికాస సంస్థ దాదాపు ప్రతి సంవత్సరం 40 మంది వృద్ధులకు నిత్యవసర సరుకులతో పాటు వారికి కావలసిన సామాగ్రిని దాతల సహకారంతో అందిస్తున్నామని తెలిపారు. బాల వికాస సంస్థ అందిస్తున్న కార్యక్రమాలను చూసిన ఒక సాధారణ గృహిణి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారని ఆమె పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన శ్రీమతి అనే ఒక మహిళ తన తండ్రి జ్ఞాపకార్థం ఐదువేల రూపాయలను సెంటర్ మేనేజర్ పప్పు సులోచనకు అందించారు. అనంతరం పట్టణానికి చెందిన ఆయాజ్ అహ్మద్ అనే వ్యక్తి తన భార్య కుతూరు ఫాతిమా తన పుట్టినరోజు సందర్భంగా బాలవికాస సంస్థ అందిస్తున్న సేవలను చూసి పదివేల రూపాయలు చెక్కును సిఐ రామకృష్ణ గౌడ్ మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ చేతుల మీదుగా వారికి అందించారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సింగర్ కళాకారుడు రామచంద్ర భరత్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాలవికాస సంస్థకు ఇస్తానని సభాముఖంగా తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, సీఐ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, 40 మంది వృద్ధులకు నాణ్యమైన వస్తువులతో పాటు నిత్యవసర సరుకులను అందిస్తున్న బాలవికాస సంస్థ సేవలు అభినందనీయమని వారు అన్నారు. భవిష్యత్తులో బాలవికాస సంస్థకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఇకపై ఏ కార్యక్రమం చేసిన మమ్మల్ని ఆహ్వానిస్తే తప్పకుండా వచ్చి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ స్వాతి ఆసియా స్వాతి తో పాటు 40 మంది వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# శబ్ద కాలుష్యంపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు

**వేములవాడ, అక్టోబర్ 24(నినాదం):** శబ్ద కాలుష్యం పై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని రుద్రంగి ఎస్ఐ బి. శ్రీనివాస్ హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఓ మైనర్ వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21న రాత్రి సమయంలో సర్పంచ్ తండా గ్రామంలో అధిక శబ్దాలతో డీజే పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శబ్ద కాలుష్యంపై ఆగ్రహించిన గ్రామస్తులు వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు రుద్రంగి పోలీసులు హుటాహుటిన సర్పంచ్ తండాకు చేరుకున్నారు.అధిక శబ్దాలు చేస్తున్న డీజేను ఆపమని అక్కడున్న వ్యక్తులకు సూచించారు. ఈ క్రమంలో, డీజే ఆపడానికి నిరాకరించిన వారిలో ఒక వ్యక్తి పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో ఎస్ఐ బి. శ్రీనివాస్ ఆ మైనర్ వ్యక్తిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ మేరకు శుక్రవారం మైనర్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



**కరీంనగర్, అక్టోబర్ 24(నినాదం):** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగోలీ, వాల్ పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలో విస్తృత రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ అవగాహన కార్యక్రమంలో పాలుపంచుకున్నారని తెలిపారు. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా అనేకమంది డ్రగ్స్ కు బానిసలవుతున్నారని, మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. సమస్యను పరిష్కరించుకునేందుకు, ఒత్తిళ్లను అధిగమించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని అన్నారు. స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం, సామాజిక సేవ వంటి వాటితో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విధులు నిర్వర్తిస్తోందని తెలిపారు. ప్రజా రక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని, వ్యసనాన్ని గుర్తు చేశారు. డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు, అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారులు మత్తు పదార్థాల అనర్థాల గురించి విస్తృత ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత ఉత్సాహాన్ని, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతుందని అన్నారు. విద్యార్థులు, యువత ఒత్తిడిని అధిగమించేందుకు స్నేహితులు, తల్లిదండ్రులతో మాట్లాడటం, పుస్తకాలు చదవడం, క్రీడలు, ఆటలు ఆడడం వంటివి అలవర్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాల నివారణ పై చేసిన నృత్య రూపకం ఆకట్టుకుంది.

# పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఏఎంసీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం**
**జమ్మికుంటలో సీసీఐ కొనుగోలు ప్రారంభం**



**జమ్మికుంట, అక్టోబర్ 24 (నినాదం):** పత్తి రైతులకు గిట్టుబాటు ధరలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పత్తి మార్కెట్ యార్డు లో సీసీఐ ( భారత పత్తి సంస్థ ) పత్తి కొనుగోలు కేంద్రమును ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటన్ కార్పొరేషన్ అధికారి టిఎస్ ఆగ్రోస్ ఎండి రాములు, మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రైతులు పండించిన పంటను తేమ లేకుండా నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరలు పొందాలని, దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని పేర్కొన్నారు. రైతులు తప్పకుండా కపాస్ కిసాన్ యాప్ దారా స్లాట్ బుక్ చేసుకుని తమ ఉత్పత్తులను సిసిఐ కొనుగోలు చేసే కేంద్రాలకు తీసుకొని రావాలని సూచించారు. 8 నుండి 12 శాతం వరకు మాత్రమే తేమ ఉండేలా రైతులు చూసుకోవాలని అంతకంటే ఎక్కువగా ఉన్నట్లయితే సి సి ఐ మద్దతు ధరలు లభించవని పేర్కొన్నారు. గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం చేయడంతో పాటు రైతులను మోసం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ ఆర్డీఎం పద్మావతి , కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి షాబొద్దీన్ , తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి ఎంపీడీవో పద్మావతి, సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్ , వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి , పాలకవర్గం సభ్యులు,కాటన్ మిల్లుల అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి , అడ్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు , మార్కెట్ కార్యదర్శి మల్లేశం , ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా తో పాటు సిబ్బంది, రైతులు, గుమస్తాలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రక్షణ చట్టాలు కల్పించాలి

**బీసీ ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడు**
**మహమ్మద్ యూసుఫ్**



**జమ్మికుంట, అక్టోబర్ 24 (నినాదం):** ఎస్సీ, ఎస్టీలకు ఏ విధంగానైతే రక్షణ చట్టాలు ఉన్నాయో అదే మాదిరిగా బీసీలకు కూడా రక్షణ చట్టాలు కల్పించాలని బీసీ ముస్లిం తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడు మహమ్మద్ యూసుఫ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ, షెడ్యూల్ లో చేర్చాలనే డిమాండ్ తో నిర్వహించిన మహా ధర్నాలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ యూసుఫ్ మాట్లాడారు. అత్యంత వెనకబడిన బీసీ కులాలకు స్థానిక సంస్థల్లో ఉప వర్గీకరణ చేసి రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు సంబంధించిన బడ్జెట్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్, కార్పొరేషన్ పదవుల్లో సామాజిక న్యాయం పాటించి బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు దామాషా ప్రకారం నియమిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# 26న జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు



**కరీంనగర్, అక్టోబర్ 24 (నినాదం):** కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అనేక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలను, పోటీలు నిర్వహించడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి , అసోసియేషన్ అధ్యక్షులు కెప్టెన్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి , కార్యదర్శి సురభి వేణుగోపాల్, ప్రతినిధులు ఇ.రమేష్ , జగదీశ్వర చారి తో కలిసి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సైక్లింగ్ చేయడం వలన ఎన్నో లాభాలు చేకూరుతాయని ప్రధానంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని కార్యకలాపాలను చాలా హుషారుగా నిర్వర్తించవచ్చని చెప్పారు. సైక్లింగ్ యొక్క ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ వారి మార్గదర్శకమున ఇప్పటివరకు వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలుపుతూ ఈనెల 26వ తేదీన ఉదయం 6:30 గంటలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ లో అండర్-14, 17,19, 21, 21 సంవత్సరాలు పైగా బాలబాలికలకు పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని నవంబర్ 1, 2 తేదీలలో యాదాద్రి భువనగిరి లోని హామిటాస్ పాఠశాలలో రంగారెడ్డి సైకిలింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడే అంతర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.పోటీలలో పాల్గొనేవారు సైకిల్ తో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని రావాలని వారు చెప్పారు. మరిన్ని వివరాలకు 9032762247 నందు సంప్రదించగలనని చెప్పారు.డాక్టర్ కెప్టెన్ బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా జట్టుకు ఎంపికై మన కరీంనగర్ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు.ఈ సన్నాహక సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, అక్టోబర్ 24(నినాదం) :** రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం పోచెట్టిపల్లి, అర్బన్ మండలం గుర్రవానిపల్లె గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు పక్కా ఇల్లు ఉండాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశామని, వేములవాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఇళ్లు లేని వారికి గూడు కల్పించడం కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వడం లేదని, కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నాం అన్నారు. పేదల స్వంత ఇంటి కల నేడు ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసిందని తెలిపారు. పట్టణంలో గ్రామాల్లో పండగ వాతావరణం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే కొందరికి బేస్మెంట్ లెవెల్ పూర్తయి, కొందరికి స్లాబ్ దశలో ఉండి తమ తమ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు.

## సిసి కెమెరాలను ప్రారంభించిన ఏసీపీ మాధవి



**జమ్మికుంట, అక్టోబర్ 24 (నినాదం):** వీణవంక మండల పరిధిలో గల హిమ్మత్ నగర్‌లో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మి నారాయణ వీణవంక ఎస్సై తిరుపతి ప్రారంభించిన మార్నింగ్ వాక్ విలేజ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన 3 సోలార్ కెమెరాలు 4 ఫిక్స్ కెమెరాలు మొత్తం 7 కెమెరాలు హుజురా బాద్ ఏసీపీ మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లా డుతూ, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరాల నియంత్ర ణలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన ముఖ్య దాతలు మ్యాక రమేష్, మారం తిరుపతి రెడ్డి, గెల్లు మల్లయ్య, శ్రీకాంత్, వీరయ్య, భాస్కర్ రెడ్డి కొండల్ రెడ్డి నల్ల తిరుపతిరెడ్డి గెల్లు కొమరయ్య అంగన్వాడి టీచర్లు లావణ్య స్వరూప గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజు సమ్మయ్య గలతో పాటు దాతలందరిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుతో పాటు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గో రక్ష కార్యకర్తలపై

# దాడి హేయమైన చర్య

**జమ్మికుంటలో గోశాల ఏర్పాటు చేయండి**

**తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన విహెచ్‌పి నాయకులు**



**జమ్మికుంట, అక్టోబర్ 24 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలో గోశాల ఏర్పాటు చేసి గోవులను రక్షించాలని కోరుతూ జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన విశ్వహిందూ పరిషత్ నాయకులు దేవులపల్లి నవీన్. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, ఇటీవల కొంతమంది కుండాలు గోమాతలను తరలిస్తుంటే వాటిని అడ్డుకున్న గోరక్ష కార్యకర్తలపై జరిగిన దాడి హేయమైన చర్య అని అన్నారు. భారతీయ సంస్కృతిలో ఆవును పవిత్రమైన జంతువుగా భావిస్తారని గోమాతగా పూజిస్తారని అలాంటి గోమాతలను నిర్దాక్షిణ్యంగా చంపి విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే పట్టణంలో వాటికి వసతి లేక రోడ్లపై తిరుగుతున్న గోవులకు గోశాల ఏర్పాటు చేసి వాటి బాగోగులు చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దారును కోరినట్లు నవీన్ తెలిపారు. గో హత్యలు చేసే వారిని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభు శ్రీనివాస్ అరవిందు హరీష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చరిత్ర తిరగరాస్తాం

**ప్యానెల్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న**
**మా ప్యానల్ భారీ మెజార్టీతో విజయం సాధించబోతుంది**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**




**కరీంనగర్, అక్టోబర్ 24(నినాదం):** కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బలపరుస్తున్న ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకు ను ఒక మాడల్ గా తీర్చిదిద్దాలని రాజేందర్ రావ్ కంకణం కట్టుకున్నారని ఆయన నిర్ణయాన్ని అర్బన్ బ్యాంకు ఖాతాదారులు గౌరవిస్తూ, ఆయన బరపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగిత్యాలలోని ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానెల్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో ప్రచారము, పార్టీ అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు బలపరుస్తున్న ప్యానెల్ అభ్యర్థులకు తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని ఎమ్మెల్యే ప్రకటించారు. జగిత్యాల నియోజకవర్గం నుంచి తరఫున ఇద్దరు అభ్యర్థులను ప్రతిపాదించారు. ప్యానల్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా తన శాయాశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వెలిచాల రాజేందర్ రావు ఒక విజన్ ఉన్న నాయకుడు అని మంచి అభ్యర్థులను ఎంపిక చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీరందరిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. అర్బన్ బ్యాంకు సభ్యులందరినీ వ్యక్తిగతంగా కలుస్తూ వారి ఓటు మన ప్యానల్ అభ్యర్థులకు వేసేలా అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని పేర్కొన్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకు అభివృద్ధికి దోహదపడదామనీ, రాష్ట్రంలోనే ఒక మంచి పేరు తీసుకొద్దామని పేర్కొన్నారు. జగిత్యాల తో పాటు కరీంనగర్లో అభ్యర్థుల గెలుపునకు వ్యక్తిగతంగా తన శాయాశక్తుల కష్టపడి పని చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకు ప్యానల్ కోసం ఇద్దరు మున్నూరు కాపుసామాజిక వర్గానికి చెందిన మెరికాల్లాంటి ఇద్దరు యువకులను జగిత్యాల నుంచి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రతిపాదించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సంతోషం వ్యక్తం చేశారు.

# జిఎస్‌టి తగ్గింపుతో వాహన కొనుగోలు దారులకు లక్షల్లో ఆదా



**కరీంనగర్, అక్టోబర్ 24(నినాదం):** జీఎస్టీ తగ్గింపు రైతులకు వరంగా మారిందని ఒక్కో నూతన ట్రాక్టర్ కొనుగోలు పై ఏడు శాతం పన్నులు తగ్గడంతో ఒక్కో ట్రాక్టర్ పై నలభై వేల నుంచి లక్ష రూపాయల వరకు ధర తగ్గి రైతులకు మేలు కలుగుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నిర్వహిస్తున్న జీఎస్టీ సంబరాల మాసోత్సవంలో భాగంగా బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి పట్టణంలోని ట్రాక్టర్ షోరూమ్ సందర్శించారు. ఈ సందర్భంగా నూతన ట్రాక్టర్ కొనుగోలు చేస్తున్న రాగంపేట గ్రామానికి చెందిన సింగసాన్ని కనకయ్య ను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి అతని అనుభవాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో 19 వేల కోట్ల రూపాయల ఆదా కలుగుతుందని తెలంగాణ లో ఉన్న 84 లక్షల కుటుం బాలలో సగటున ఒక్కో కుటుంబానికి ఏటా 10 వేల నుండి 30 వేల రూపాయలు జీఎస్టీ తగ్గింపు తో ఆదా కలుగుతుందని కృష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ స్థానిక సంస్థల మండల కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, గన్ను నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, రాపల్లి శ్రీనివాస్ , దామర మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి రవి, గుండె వెంకటేష్, గొల్లపల్లి మునీందర్, మేకల రాములు, రాజేశం, సింగసాని నాగయ్య, కొమురయ్య, మల్లేశం, పోచమల్లు, సతీష్, ముత్యాల ప్రకాష్, కత్తెర్ల రాములు, కొమల్ల అంజయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్



**జమ్మికుంట, అక్టోబర్ 24 (నినాదం):** రైతులందరు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మడిపల్లి గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో రైతులకు సన్నాలకు బోనస్ కల్పిస్తూ రైతుల పక్షాన నిలుస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ నేరెళ్ల రాజమల్లు, మార్కెట్ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, మాజీ ఉపసర్పంచ్ సత్యం, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సంబశివారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాకమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పు యువత చేతుల్లోనే

**యువ చైతన్య సదస్సు విజయవంతం**
**కరీంనగర్ సదస్సులో మేధావుల దిశా నిర్దేశం**
**మహాదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**
**ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉరుమల్ల విశ్వం మహాదేవ**




**కరీంనగర్, అక్టోబర్ 24(నినాదం):** మహాదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన యువ చైతన్య సదస్సులో మేధాకవులు, మేధావులు, వందలాది యువతీ యువకులు పాల్గొని ప్రేరణతో ఊగిపోయారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉరుమల్ల విశ్వం సారథ్యంలో జరిగిన ఈ సాదస్సుకు ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపాక అధ్యక్షుడు వెన్న పూస బ్రాహ్మరెడ్డి పాల్గొన్నారు. మేధావులు మాట్లాడుతూ, నాయకుల వెంట తిరిగితే నాయకులు అయిపోరూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటేనే నువ్వు మార్పు దిశలో అడుగుపెడతావని పిలుపునిచ్చారు. సెల్‌ఫోన్ స్క్రీన్‌లలో కాదు, ఐలమ్మలాంటి పోరాటాలలోనే యువత భవిష్యత్తు దాగి ఉందన్నారు. విద్యతో పాటు సమాజానికి సేవ చేయాలనే తపన ఉండాలని సూచించారు. అలాగే, మూడు నమ్మకాలను వదిలి, మనపై విశ్వాసం, సమాజంపై బాధ్యత, దేశంపై నిబద్ధత ఇవి జీవితాన్ని మార్చే మంత్రాలని స్పష్టం చేశారు. విజ్ఞానం వైపు అడుగులు వేయాలని, సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక ప్రపంచంలో మనకు ఆయుధమని గుర్తుచేశారు. యువతీ యువకులు విద్యతో పాటు విలువలు, సంస్కారం, ఆత్మవిశ్వాసం కలగలిపి ముందుకు సాగాలని మేధావులు సూచించారు. మంచి వస్త్రధారణ, మనోధైర్యం, ఆత్మరక్షణ, ఇవే ఆధునిక యువతీ మణుల శక్తి చిహ్నాలన్నారు. సమాజంలో చైతన్యం రగిలించేది, కొత్త దిశ చూపేది యువతేనని స్పష్టం చేశారు. విమర్శ కాదు, విజ్ఞానం నేర్చుకో ఫిర్యాదు కాదు, ప్రయత్నం చెయ్యి అని మేధావులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యువతకు దిశానిర్దేశం చేశారు. చాకలి ఐలమ్మ ముని మను మరాలు చిట్యాల శ్వేత ఐలమ్మ, శ్రీ రామోజు అంజనాదేవి, పి. సుగుణాకర్ రావు, డా బిఎస్ రావు, కొరివి వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఆలయాల్లో కార్తీక సందడి

**-భీమేశ్వరాలయంలో భక్తజన జాతర**



**వేములవాడ, అక్టోబర్ 24(నినాదం) :** తెలంగాణలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన దక్షిణ కాశీ వేములవాడలో కార్తీక సందడి మొదలైంది. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయం భీమేశ్వరాలయంలో కార్తీక మాసం శుక్రవారం నాడు భక్తులు జాతరగా తరలి వచ్చారు. రాజన్న ఆలయ అభివృద్ధి సందర్భంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శన సౌకర్యం కల్పించిన నేపథ్యంలో భక్తులు కోడె మొక్కులు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవర ణలో మహిళలు, చిన్నారులు కార్తీక దీపాలు వెలి గించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 24 (నినాదం):** రానున్న రెం డు రోజులు వర్షాలు కురిసే అవకా శం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొను గోలు కేంద్రాలలో ధాన్యం తడవకుం డా కొనుగోలు కేంద్రాల నిర్వాహ కు లు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరా రు. శుక్రవారం ఆ మె రెవెన్యూ, పౌరసఫరాలు, వ్య వ సాయ, సంబంధిత శాఖల అధికా రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. వర్షాలను దృష్టిలో ఉంచు కొ ని ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి సరైన నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. కేంద్రా ల లో స్థలాభావాన్ని దృష్టిలో ఉంచు కొని కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధా న్యాన్ని రెగ్యులేట్ చేయాలన్నారు..ఈ అం శంపై డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు సమావేశం ఏర్పాటు చేసి హార్వెస్టర్లు, రైతులకు అవగాహన కల్పించా లన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం వర్షం వస్తే తడవకుండా టార్పాలిన్లను సిద్ధం చేసుకోవాలన్నారు.అదే విధంగా అలాగే వర్షం లేన ప్పు డు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడం, తూర్పార పెట్టడం వంటి వాటిని చేసేందుకు టార్పాలిన్ల తోపాటు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని కొను గోలు కేంద్రాలలో లారీలు సైతం సిద్ధంగా ఉంచాలి కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ట్యాగింగ్ చేయ డా న్ని పూర్తిచేయాలని, హడావుడిగా ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లు లకు పంపించే క్రమంలో చెత్త, చెదా రం వంటివి సంచులలో నింపవద్ద ని, అలాచేస్తే సెంటర్ నిర్వాహకుల తో పాటు, సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితులలో నాణ్యత లేని ధాన్యం మిల్లులకు వెళ్ళకూడదన్నా రు. తహసిల్దారులు వారి పరిధిలో ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పా రు.కొనుగోలు చేసిన ధాన్యానికి రై తులకు వెంటనే చెల్లింపులు చేయా లని, ఇందుకుగాను ఓపిఎంఎస్ వి ధానాన్ని వేగవంతం చేయాలని చె ప్పారు. రైస్ మిల్లర్లు ఇంకా ఎవరైనా బ్యాంక్ గ్యారంటీ సమర్పించనట్ల యితే తక్షణమే సమర్పించే విధంగా మిల్లర్లతో మాట్లాడి పూర్తి చేయాల ని రెవెన్యూ అదనపు కలెక్టర్ కు సూచించారు.ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రా లు ప్రారంభించనట్లయితే తక్షణం ప్రారంభించాలని, అక్కడ అవసర మైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. రెవెన్యూ అ దనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ధాన్యం సేకరణ పై కొనుగోలు కేంద్రాల నిర్వ హకులు, రైతులకు పలు సూచన లు చేశారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరు ఉన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**మిర్యాలగూడ అక్టోబర్ 23 (నినాదం) :** యోగసాధనతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, నేటి ఆధునిక కాలంలో వస్తున్న వివిధ రకాల అనారోగ్యాలకు యోగ సాధనే అత్యుత్తమ ఏకైక మార్గమని తెలంగాణా యోగ టీచర్స్ కో ఆరినేషన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.సత్యారెడ్డి అన్నారు. శుక్రవారం వేకువ జామున తెలంగాణా యోగ టీచర్స్ కో ఆరినేషన్ కమిటీ రాష్ట్ర కార్యవర్గం ఉపాధ్యక్షులు డా.కరణం లుగేంద్ర పిళ్ళై , ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కోలా సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచార్య శివ బృందం మిర్యాలగూడలోని వివిధ యోగ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం కోసం యోగ సాధన చేస్తున్న సాధకులను, వివిధ యోగ కేంద్రాల యోగ భోధకులను అభినందించారు. శివ దోమలపల్లి నాగయ్య శ్రీనివాస్ సరిత పైడిమర్రి నరసింహారావు జైని మురళి సీతంశెట్టి శ్రీనివాసరావు ప్రభాకర్ లక్ష్మయ్య కొందుటి రాచయ్య గోవింద్ రెడ్డి చీదళ వెంకటేశ్వర్లు కంచర్ల వెంకటేశ్వర్లు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి పైడిమర్రి సురేష్ గ పోలిశెట్టి నాగేశ్వరావు పోలా యాదయ్య యోగ గురూజీ చీదళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

## పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు



**మునుగోడు అక్టోబర్ 24 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం. లక్కారం గ్రామం వద్ద శుక్రవారం ఉదయం చౌటుప్పల్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా, టీఎస్ 28 టిబి 2550 గల డీసీఎం లో మొత్తం 10 పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్టు గుర్తించారు. అట్టి పశువులను కొత్తగూడెం సంతలో కొనుగోలు చేసి బహదూర్పుర హైదరాబాద్ తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఆ తర్వాత వాహనం డ్రైవర్ పేరు తెలుసుకొనగా, జవ్వాజి రాము తండ్రి వెంకన్న, వయస్సు (26 ) రామవరం విలేజ్, కొత్తగూడెం మండల్. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కు చెందిన వారిగా గుర్తించారు. డీసీఎం ఓనర్ మహమ్మద్ సమీర్ తండ్రి అబ్దుల్, వయస్సు (24) రామవరం విలేజ్ కొత్తగూడెం మండల్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా. అని తెలిసినది, పోలీసు వారు కేసు నమోదు చేసి చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**మహదేవపూర్ అక్టోబర్ 24, (నినాదం):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని నిర్మాణాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పలిమెల మండలంలోని లెంకలగడ్డ లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తో కలిసి ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు, గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. వేరువేరుగా ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ వెంకటేశ్వర్లు, డి సాయిలు, మహదేవపూర్ పలిమెల ఎంపీడీవోలు రవీంద్రనాథ్, ప్రకాష్ రెడ్డి,ఏపీవో, పంచాయతీ సెక్రటరీలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## భూసేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):** చిన్న కాళేశ్వరం చాలా ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ అని ప్రాజెక్టు పూర్తి చేయడంలో భూ సేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ మొదటి, రెండు దశలకు భూ సేకరణ ప్రక్రియపై, ఎస్‌డీసీ, ఎల్ఏ, ఆర్అండ్ఆర్, ఇరిగేషన్, మెగా కంపెనీ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులు, మ్యుటేషన్ ప్రక్రియలు, పరిహారం చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎస్‌డీసీ, భూ సేకరణ, ఆర్అండ్ఆర్, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనుల్లో ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు తగిన పరిహారం అందేలా, పునరావాస కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టు పురోగతిపై ప్రతి వారం సమీక్షలు నిర్వహించి, ప్రగతిని అప్‌డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

### సీనియర్ సివిల్ జడ్జి నాగరాజ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు రుచికరమైన బోజనం అందించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్ సూచించారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలంలోని ఎం. జె. పి స్కూల్, మోడల్ స్కూల్ లను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్ తరగతి గదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలన్నారు. లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడంకోసం పరిశ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘనపురం ఎస్ఐ ఆర్. అశోక్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ సంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో..

# జాతీయస్థాయి పోటీలు



**మిర్యాలగూడ అక్టోబర్ 24 (నినాదం):** మిర్యాలగూడ సంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి జరగనున్న పోటీలలో నందిని అవార్డ్స్-2025 పేరుతో జాతీయ పద్య నాటక సాంఘిక నాటిక పోటీలు శాస్త్రీయ జానపద నృత్య ప్రదర్శనలను నిర్వహిస్తున్నామని మిర్యాలగూడ సంస్కృతిక కళాకేంద్రం అధ్యక్షులు పరిమి రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి పుల్ల పట్ల వెంకట లక్ష్మీనారాయణ శర్మ, ప్రచార కార్యదర్శి ఉపేందర్ లు తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పద్య నాటక సాంఘిక నాటిక పోటీలకు నవంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరించబడతాయని వారు తెలిపారు. జాతీయ పోటీలు మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతిలో 7 మార్చి2026 నుండి 15 మార్చి2026 వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. వచ్చిన దరఖాస్తులలో 8 పద్య నాటకాలు 8 సాంఘిక నాటకాల సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి జనవరిలో పోటీలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇస్తామన్నారు. ఈసారి నాటక, నాటిక పోటీలలో పాల్గొనే కళాకారులకు పారితోషికం రూ 50 వేల రూపాయలు అందజేయన్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా జాతీయపద్య నాటక ప్రధమ బహుమతి రూ 50 వేల, ద్వితీయ బహుమతి రూ 40 వేల, తృతీయ బహుమతి 30 వేల రూపాయలు అందజేయన్నట్లు వారు తెలిపారు. సాంఘిక నాటిక పోటీలలో ప్రథమ బహుమతి రూ 25, వేలు, ద్వితీయ బహుమతి రూ 20, వేలు, తృతీయ బహుమతి రూ 15, వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు కళాకారులు అందరికీ సర్టిఫికెట్లు తోపాటు ఉత్తమ పద్య నాటక సాంఘిక నాటిక పోటీలలో ప్రతిభ చూపిన వారికి "నందిని అవార్డ్స్" అందజేయనున్నట్లు వారు వివరించారు. నూతన రచన నాటక, నాటికలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ప్రాథమిక పరిశీలనలో పాల్గొన్న న్యాయ నిర్ణేతల నిర్ణయం మేరకే నాటక నాటికలు ఎంపిక చేయబడతాయని ఎలాంటి ఆక్షేపణలు అంగీకరించబడవని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి ఆర్ వీర ప్రతాప్, సభ్యులు ఎల్లయ్య, సత్యనారాయణ తదితరులున్నారు.

## సదరం సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్



**నల్గొండ ప్రతినిధి అక్టోబర్ 24 (నినాదం) :** ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆధునీకరించిన వికలాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని (సదరం) సుందరంగా తీర్చిదిద్దడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని వికలాంగుల దృవపత్రం జారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. 15 లక్షల రూపాయల వ్యయంతో ఇదివరకు ఉన్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రాన్ని ఆధునికరించడం జరుగుతుందన్నారు. పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు . ఆమె వెంట డిఆర్డిఓవై. శేఖర్ రెడ్డి, ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి, డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, ఆర్ ఎం ఓ డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్లు రత్న, స్వప్న, రజని, వినయ్ తదితరులు ఉన్నారు.

## గిరిజన హక్కుల రక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



**నూతనకల్ అక్టోబర్ 24 (నినాదం):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన గిరిజనుల చట్టాలపై దాడులు చేస్తూ వాటిని నిర్వీర్యం చేసే దిశగా పాలన సాగిస్తున్నాయని వాటిని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి గిరిజన వ్యక్తికి ఉందని నూతనంగా ఎన్నికైన ఆల్ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాతులోతు నాగునాయక్ బక్కహేమ్ల తండా అతని నివాస కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఏండ్లు గడిచిన గిరిజనుల తలరాతలు మారడం లేదని గిరిజన జీవనస్థితిగతులు మెరుగుపరచడానికి ప్రత్యేక చట్టాలు,హక్కులు కల్పించడం జరిగాయని గిరిజన సంక్షేమం అభివృద్ధి కోసం ఉన్న ఆ చట్టాలు కొందరికి చుట్టాలుగా మారి నాయి తప్ప గిరిజనులకు దోహదపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జాతి కోసం నేను చేస్తున్న పోరాట ఫలితంగా నా ఎన్నిక కు కృషి చేసిన జాతి నాయకులు పాండు నాయక్, వీరన్న నాయక్,నాగు నాయక్ లతో పాటు సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే సారూ.. మునుగోడు అభివృద్ధిని మరువకండి

### మునుగోడు గ్రామ ప్రజలు



**మునుగోడు అక్టోబర్ 24 (నినాదం):** పేరుకు మునుగోడు నియోజకవర్గం, అందులో మునుగోడు మండలం కానీ మండలంలో అనేక సమస్యలు వేధిస్తున్నాయి. మునుగోడు లో మౌలిక సదుపాయాలు లేకపాయే, పట్టణంలో రోడ్లు వెడల్పు ఇంకా కాక పాయే, 30 పడకల ఆసుపత్రి అంచు చివరిదాకా కూడా రాక పాయే. డిగ్రీ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇవన్నీ ఈ మండలానికి చాలా చాలా అవసరం ఇక్కడి ప్రజలు ఇవన్నీ కావాలని కోరుతున్నారు. ఇవి లేక విద్యార్థులు, గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా అభివృద్ధి జరగాలంటే నియోజకవర్గం మండలమైన మునుగోడులో, అన్ని రకాల అభివృద్ధి పనులు జరిపించి తర్వాత ఆ నియోజకవర్గంలోని మండలాలను అభివృద్ధి చేస్తారు. కానీ ఇక్కడ అలా జరుగుతలేదని అంటున్నారు ప్రజలు, పక్క మండలాలు అభివృద్ధి చేస్తూ! ఈ మండలాన్ని పక్కకు పెడుతున్నారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అని గ్రామ ప్రజలు ఒకరికి ఒకరు చెప్పుకుంటున్నారు. చండూరు మండలం ఇడికుడ నుండి తెరటిపల్లి వరకు 30 కోట్ల వ్యయంతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేస్తున్నారు. అలాగే చండూరు నుండి తాస్కానిగూడెం వరకు 13 కోట్ల వ్యయం తో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేస్తున్నారు. చండూరు పట్టణంలోని చిన్న కుంట చెరువు ను 2.90 కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్నారు. 24 కోట్ల వ్యయంతో , నాంపల్లి మండల కేంద్రంలో బైపాస్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నారు. నాంపల్లి మండలం పసునూరు నుండి సాగర్ రోడ్డు (వెంకటాపురం క్రాస్ రోడ్డు) 25 కోట్ల వ్యయంతో , రోడ్డు వెడల్పు పనులను శంకుస్థాపన చేస్తున్నారు. ఇన్ని కోట్లు పెట్టి పక్క మండలాలను అభివృద్ధి చేస్తానికి సిద్ధపడ్డ ఎమ్మెల్యే సారు. ఈ మండలాన్ని కూడా అభివృద్ధి చేస్తే బాగుంటుందని, గ్రామ ప్రజలు అంటున్నారు. మునుగోడు లో సబ్ కోర్టు, బస్సు డిపో, డిఎస్పి కార్యాలయం ఇవన్నీ కూడా మునుగోడుకు చాలా అవసరమని, ఇప్పటికైనా ఎమ్మెల్యే సారు మునుగోడు మీద దృష్టి పెట్టి ఈ సమస్యలు తీర్చవలసిందిగా, కోరుచున్నాము. మునుగోడు అభివృద్ధి లేక బోసిపోయిందని బాధపడుతున్నాం. అన్న మంత్రి తమ్ముడు ఎమ్మెల్యే వీరు ఇరువురు అనుకుంటే, మునుగోడు రూపురేఖలు మార్చగల దమ్మున్న నాయకులు అని ఎందుకో మునుగోడును చిన్నచూపు చూస్తున్నారు ఎందుకో మాకు అర్థం కావడం లేదని, ఇప్పటికైనా మునుగోడును యాది మరువకుండా అభివృద్ధి చేయండి సార్.

# రైతులకు బోనస్ చెల్లించాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి



**కోదాడ, అక్టోబర్ 24(నినాదం):** కాంగ్రెస్ ప్రకటించిన విధంగా సన్నధాన్యం అనేక నెలలు పూర్తయినా ఇప్పటివరకు బోనస్ చెల్లించలేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెప్పి ఇప్పటివరకు సగానికి పైగా రైతులకు చెల్లించలేదని విమర్శించారు. కాంగ్రెస్ చెప్పే బూటకపు మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేర న్నారు. రైతులు రబీ సీజన్‌లో ఆరుకాలం కష్టపడి రైతులు వరి పంటను పండించారని, మండుటెండలను సైతం లెక్కచేయకుండా బోనస్‌పై ఆశతో ఎండలో వడ్లను ఆరబెట్టారని, ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించారని, కానీ రైతులు వడ్లు విక్రయించి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం రైతులకు బోనస్ చెల్లించలేదని మండిపడ్డారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం తుఫాన్ ప్రభావంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన టార్పొలిన్ పట్టాలను అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అప్జల్,మండల నాయకులు పందిరి వీరయ్య,బెల్లంకొండ ఏడుకొండలు,అజ్మీర శ్రీను,ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పూర్ణచంద్రరావు,చార్లెస్,వెంకటరత్నం,జయరాం,యాకోబు,చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయం

### మహాదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్



**మహదేవపూర్ అక్టోబర్ 24, (నినాదం):** శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తూ అసువులు బారారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో రోజువారి విధులు, కేసులు, రికార్డులు, సైబర్ నేరాలు జరిగినప్పుడు డయల్ 100, 1930 లాంటి నెంబర్ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎంతోమంది పోలీసులు అమరవీరులయ్యారని, వారి త్యాగాలు మరువలేనివని తెలిపారు. ప్రతి పోలీస్ సమాజ శ్రేయస్సు కోసమే పాటుపడతాడని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ ఐ సాయి శశాంక్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు

### రౌడీ షీటర్స్‌ల కదలికల పైన ప్రత్యేక నిరంతర నిఘా

### ఎస్పి శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 24( నినాదం) :** జిల్లాలో రౌడీ షిటర్స్ ఎవరైన అసాం ఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠి న చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శర త్ చంద్ర పవార్ హెచ్చరించారు. శుక్రవారం జి ల్లా పరిదిలో వివిధ కేసులలోని దా దాపు 40 మంది ముఖ్యమైన రౌడీ షిటర్లకు పిలిపించి శాంతి భద్రతల కు విఘాతం కలిగించకుండా, ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని కౌన్సెలింగ్ కార్యక్రమం చేపట్టారు. రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల ని ఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలు ఆర్థిక, భూసెటిల్మెం ట్లు లాంటివి చేస్తూ సామాన్య ప్రజలపై దౌర్జన్యాలు,బెదిరింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు అని హె చ్చరించారు.తప్పు చేస్తే ఎంతటి వా రైన చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఇప్పటికే పలువురికి శిక్ష లు విధించడం జరిగిందని గుర్తు చే శారు. జిల్లాలో ప్రతి ఒక్కరి కదలిక లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్ర త్యేక నిఘా ఏర్పాటు చేసామ న్నారు. ఎవరైన అసాంఘిక నేరాలకు పాల్పడితే వారిపై ప్రివెంటివ్ డిటెన్ష న్ యాక్ట్ (%ూఐ% యాక్ట్) నమోదు చే యడానికి వెనుకాడబోమని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూటౌన్ సిఐ రాఘవ రావు,1 వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఐ హరిబాబు,2 టౌన్ ఎస్.ఐ సైదులు, రూరల్ ఎస్.ఐ సై దాబాబు తదితరులున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**కోదాడ, అక్టోబర్ 24(నినాదం):** కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను అనంతగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ముస్కు శ్రీనివాస్ రెడ్డి తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన సారథ్యంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని తెలిపారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో అనంతగిరి మండలం అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడంలో శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారు కొనియాడారు.కార్యకర్తలకు ఏమైనా ఆపద కలిగితే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.భవిష్యత్తులో పార్టీ తరపున మరిన్ని ఉన్నత పదవులను చేరాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో.మండల యూత్ అధ్యక్షులు మాగి నరేష్,నెల్లూరి వినయ్,సింగారెడ్డి కిరణ్ రెడ్డి, ఉయ్యాల వీరయ్య గౌడ్, గురవయ్య, రాజు, కనకయ్య,సైదులు పాల్గొన్నారు.

# ఇబ్రహీం చిత్రపటం దగ్ధం



**చింతపల్లి,అక్టోబర్ 24(నినాదం):** మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గోరక్షక్ సోను సూద్ ను తుపాకీతో కాల్చేసిన ఇబ్రహీం చిత్రపటాన్ని కాల్చారు. ఈ సందర్భంగా భజ్ రంగ్ దళ్ కార్యకర్తలు మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాను చేస్తే సహించే ప్రసక్తే లేదని అన్నారు. గోవులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ అధ్యక్షులు ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డున పడ్డ నిజాయితీ..!

## విధులు లేవు.. నిధులు లేవు





**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 24 (నినాదం):**
రాష్ట్ర రాజకీయాలు భ్రష్టు పట్టిపోయాయి. కెసిఆర్ 10 ఏళ్ల పరిపాలనలో ఉచ్చ నీచం తెలియకుండా పొలిటిక్స్ ను పొల్యూట్ చేసి పోయారు. అదే తోవలో జాతీయ పార్టీలు కూడా నడవడం బాధాకరం. జెండా ...ఎజెండాను నమ్ముకుని అనేకమంది కార్యకర్తలు నాయకులు ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన నమ్ముకున్న పార్టీకి కట్టుబడి పనిచేస్తున్న నాయకు లకు కార్యకర్తలకు రిక్త హస్తమే మిగిలిం ది అనడానికి జగిత్యాల నియోజకవర్గమే నిదర్శనం.. జెండా మోసిన కష్టం గోదాట్లో కలిసిందనే నిరసన వినిపిస్తోంది. సీనియారిటీ , సిన్సియారిటీ చిల్లి గవ్వకు పని చేయని పరిస్థితులు నెలకొన్నాయి. పెద్దాయన తాటిపర్తి జీవన్ రెడ్డి రోడ్డున పడ్డారు. నియోజవర్గంలో ప్రజలు చుట్టూ తిరుగుతూ తనకు జరిగిన అన్యాయాన్ని ఎండబెడుతున్నారు. ఈ ప్రచారం కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లోను రానున్న అసెంబ్లీ ఎన్నికలకు గొడ్డలిపెట్టుగా మారనుంది. ఈ ప్రచారం పక్క నియోజకవర్గాలకు పాకుతుంది. . ఫిరాయింపు ఎమ్మెల్యేకు పెద్దపీట వేయడంతో టీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు గులాబీ కండువా టెంపరరీగా పక్కన పడేసి ఎమ్మెల్యే పక్కన చేరి నిధులు విధులతో ఎంజాయ్ చేస్తున్నారు. ఈ స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యే ఇచ్చే. బి ఫామ్ ల పైన పోటీ చేసి గెలిచిన కాంగ్రెస్ పార్టీకి రూపాయి ప్రయోజనం ఉండదునే చర్చ నడుస్తుంది.. ఎందుకంటే ఫిరాయింపు ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ చట్టపరంగా ధ్రువీకరించలేదు ఎమ్మెల్యే ద్వారా గెలుపొందిన స్థానిక సంస్థల సీట్లని పొలిటికల్ చౌరస్తాలోనే ఉంటాయి వందల కోట్ల నిధులు ఫిరాయింపు ఎమ్మెల్యేలు నమ్మి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న అవి పార్టీ ప్రయోజనానికి ఎంత మాత్రం ఉపయోగపడవనేది రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాట. నియోజకవర్గంలో ఫిరాయింపు ఎమ్మెల్యే తన క్యాడర్ ను బలోపేతం చేసుకోవడం కోసం నిధులు వెదజల్లి అభివృద్ధి మాటన జనాన్ని కూడగట్టే ప్రయత్నంలో ఉన్నారనే విమర్శలు ఉన్నాయి. సర్పంచులకు టిఆర్ఎస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించక కంట గతికి తీసుకువచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కాంగ్రెస్ అధిష్టానం వద్ద ఏం చెప్పారో ఏమో కానీ నియోజకవర్గంలో చాలా మది టిఆర్ఎస్ సర్పంచులకు బిల్లులు మంజూరు చేయించారు.. దీంతో సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే తో తిరుగుతున్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో ఉంటారన్న గ్యారంటీ లేదు. ఎమ్మెల్యే వ్యక్తిగత చరిష్మా పెంచుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీని వాడుకుంటున్నారని ప్రచారం ఉంది. పొలిటికల్ పార్టీల చౌరసాలో ఏ పార్టీ పచ్చగా ఉంటే ఆ పార్టీలోకి జంప్ చేసి పోటీ చేయడానికి సంసిద్ధంగా ఉన్నారని చర్చ కూడా ఉంది. ఏళ్ల తరబడి చేతి గుర్తును నమ్ముకొని మూడు రంగుల జెండా కింద పనిచేసిన కార్యకర్తలు నిధులు విధులు లేక తీవ్ర నిరాశని స్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇవే అంశాలను నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు.. ఎమ్మెల్యే బలపడితే కాంగ్రెస్ కు ప్రయోజనం చేకూరుతుందనుకోవడం మూర?త్వమే అవుతుందని జెండా మోసిన కార్యకర్తలు చెప్తున్నారు. టిఆర్ఎస్ బలపడితే ఈ ఫిరాయింపు ఎమ్మెల్యే లు తిరిగి సొంత గూటికి చేరడం ఖాయం. ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సపోర్ట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తన గొయ్యి తానే తీసుకుంటుందని విమర్శలు ఉన్నాయి.

## ఆరోగ్యమైన సమాజం కోసం
# ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయండి

### ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో
### నడవండి నడిపించండి
### ఉమ్మడి కరీంనగర్ జిల్లా 304 ప్రతినిధులు



**సుల్తానాబాద్, అక్టోబర్ 24 (నినాదం):**
ఆరోగ్యమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు వాకింగ్ చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా 304 ప్రతినిధులు పిలుపు నిచ్చారు. నడవండి నడిపించండి.. ఆరోగ్యమేమహాభాగ్యం మానవసేవే మాధవ సేవ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ వాకిం గ్ చేయాలని అన్నారు. వాకర్ ఇంటర్నేషనల్ 304 కరీంనగర్ జి ల్లా కేంద్రంగా ఏర్పడిన సందర్భంగా జిల్లా గవర్నిం గ్ బాడీశుక్రవారంసుల్తానాబాద్ ప్రభుత్వజూనియర్ కళాశాల మైదానాన్ని సందర్శించారు.ఈ సంద ర్భంగా వాకర్ ఇంటర్నేషనల్ 304 ప్రతి నిధులు డి స్టిక్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు, డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ గుడిపాటి రమణా రెడ్డి, చీఫ్ కో ఆ ర్డినేటర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్,సెక్రటరీ గొట్టిముక్కల రవీందర్ లను వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో సంవత్స రాల తర్వాతమనకు జిల్లారావడం చాలా సంతో షకరమనిఅన్నారు. అలాగే ఇంటర్నేషనల్ వాక ర్స్ నియమాలకు అనుగుణంగా వాకర్ నడవండి నడిపించండి ఆరోగ్యమే-మహాభాగ్యం మానవ సేవే మాధవసేవ అనే నినాదంతో ముందుకెళ్తూ జిల్లాలోని అన్నిసంఘాలను ఏకతాటిపై తీసుకు వస్తూ వాకింగ్ చేసే ప్రదేశాలలో వాకింగ్ ట్రాక్ లు, ఓపెన్ జమ్ముల కొరకు ప్రజాప్రతినిధులు,సంబంధి త అధికారులతో మాట్లాడి వాకర్ సౌకర్యాల కొర కు తోడ్పాటు అందిస్తామని, జిల్లాల్లో నూతన వా కర్ క్లబ్బుల ఏర్పాటు కోసం కృషి చేస్తామని, ఆరో గ్య వంత సమాజం కోసం ప్రతి ఒక్కరూ రోజు క్ర మం తప్పకుండా 45 నిమిషాలు వాకింగ్,యోగ స్విమ్మింగ్, సై క్లింగ్, లాఫింగ్ వ్యాయామ క్లబ్ లలో చేరాలని, 2026ఎన్నిక కాబడిన వాకర్స్ ఇంటర్నే షనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రా వు,బుర్ర జగదీశ్వర్ గౌడ్ లు తెలిపారు.ఈ కార్య క్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్య ద ర్శులు ఐల రమే ష్,మంద శ్రీనివాస్ గౌడ్, సుంకవే ఖు,సుమన్,రాజేంద్రప్రసాద్,భాస్కర్,రాజలింగం తో పాటు వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ పోటీల్లో
# సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్, అక్టోబర్ 24 (నినాదం):**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇం డియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14,17 సం వత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీల లో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల బా లబాలికల విభాగంలో ఈ వర్షిత గోల్డ్ మెడల్, అ భిజ్ఞ శ్రీ బ్రాంజ్ మెడల్, ఏం సంప్రీత్ బ్రాంజ్ మెడల్ సాధించగా,17 సంవత్సరాల బాలబాలికల విభా గంలో జి సుశాంత్ గోల్డ్ మెడల్, సిహెచ్ ఖుషి సి ల్వర్ మెడల్, బి మణికంఠ బ్రాంజ్ మెడల్, ఎండీ అష్రఫ్ బ్రాంజ్ మెడల్ సాధించి సత్తా చాటారు.మె డల్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ సతీష్ మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతిలో నిర్వాహకుల ఎంపిక

### -ఎక్సైజ్ సీఐ మంగమ్మ



**గోదావరిఖని అక్టోబర్ 24 (నినాదం):**
2025-27 సంవత్సరా లకు గాను రామగుండం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 24 మద్యం దుకాణాలకు 474 దరఖాస్తులు రావటం జరిగింది.ఈ మద్యం దుకానాలకు తేది 27.10.2025 సోమవారం రోజున ఉదయమ్ 11 గంటలకు జిల్లా కలెక్టర్ అద్వర్యంలో స్వరూప గార్డెన్ బందంపల్లి జిల్లా పెద్దపల్లి వేదిక నందు లాటరీ పద్దతిలో లక్కీ డ్రా తీయబడును.కావున దరఖాస్తుదారులు ఉదయమ్ 9 కు వేదిక వద్ద హాజరు కావలని రామగుండం ఎక్సైజ్ సీఐ మంగమ్మ ప్రకటనలో తెలిపారు.

# ధర్మారంలో బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



**ధర్మారం అక్టోబర్ 24 (నినాదం):**
యువకులు సెల్ ఫోన్లు వీడి క్రీడా పోటీల్లో పాల్గొనా లని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఫిట్ నెస్ ను మెరుగు పరుచుకోవాలని ధర్మారం మార్కెట్ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్,మై భారత్ జిల్లా మరియు యువతరంగ్ యూత్ అసోసియేషన్ ధర్మారం ఆధ్వర్యంలో ధర్మారం, ఎలిగేడు మండలాల బ్లాక్ స్థాయి పోటీలను మండలంలోని నంది మేడారం బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంబిం చారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ద్వారా క్రీడాకారులకు అవసరమైన వసతులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. బాలురకు వాలీబాల్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, చెస్,400 మీటర్ల రన్నింగ్, షాట్పుట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ ప్రవీణ్ కుమార్, జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్, మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, యువతరంగ్ యూత్ అధ్యక్షుడు నందవరం సుమన్, యూత్ ప్రతినిధులు బొమ్మగాని సతీష్ కుమార్, జుర్రు సతీష్, మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్, పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి



**ధర్మారం, అక్టోబర్ 24 (నినాదం) :** మండలం లోని నర్సింగాపూర్, పత్తిపాక ,మల్లాపూర్, గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈరోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండిం చిన వడ్లను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచిం చారు. జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అలాగే సన్న వడ్ల కొనుగోలు కూడా జరుగుతుం దని, రైతులకు ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని పేర్కొన్నారు. "రైతులు మిల్లర్లతో మాట్లాడుకోవా లని ఎవరు చెప్పినా అది తగదు. మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదే. రైతుల ప్రయోజ నాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది," అని మంత్రి స్పష్టం చేశారు."వడ్ల కొనుగోలు కేంద్రా ల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ అన్నగా నాదే బాధ్యత," అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్, పత్తిపాక ఫ్యాక్స్ చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బద్దం గంగారెడ్డి గంధం మహిపాల్ కోలా శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి, నరేష్, కనకయ్య నాయకులు ఆకుల రాజేందర్, మల్లేశం, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో హై అలర్ట్



**చెన్నూర్ అక్టోబర్ 24(నినాదం):**
మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్టు పార్టీ భారత్ బంద్ మావోయిస్టు అక్రమ కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ భారత్ బంద్ కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్ ఎస్ ఐ రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. సరిహద్దు వెంబడి ప్రాణహిత నది కోటపల్లి మండలంలోని ఫెర్రీ పాయింట్స్ ను రహదారుల వెంబడి కల్వర్ట్స్ అదేవిధంగా వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపట్టారు. ఈ తనిఖీలలో చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ ఐ రాజేందేర్, కోటపల్లి, నీల్వాయి పోలీస్ లు మరియు స్పెషల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్తులపై కోతి దాడి


### -పదిమందికి గాయాలు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 24(నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని విజయనగరం గ్రామంలో గత వారం రోజులుగా కోతి గ్రామంలోని పలువురిపై దాడి చేసి గాయపరిచింది. ఒకే ఒక కోతి గత వారం రోజులుగా గ్రామంలో స్వైర విహారం చేసి మహిళలపై దాడి చేసింది. ఇప్పటికీ దాదాపు పది మంది మహిళలు కోతి బారిన పడి కుక్క కాటు వ్యాధినిరోధక టీకాలు తీసుకున్నారు. గ్రామంలోనే ఉంటూ దొంగచాటుగా దాడి చేసి గాయపరిస్తుండడంతో పలువురు మహిళలు ఆందోళన చెందుతున్నారు. చిన్న చిన్న పనులకు ఇంటి బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. కోతి ఎటువైపు నుంచి వచ్చి దాడి చేస్తుందో అనే భయంతో చేతుల్లో కట్టెలు పుచ్చుకొని బయటకు వస్తున్నారు. అవసరాల నిమిత్తం ఇతరుల ఇంటికి వెళ్లాలన్నా చేతిలో కర్ర లేకుండా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ పనులు చేసుకుంటున్న మహిళలపై కోతి దాడి చేయడం విశేషం. గత పది రోజుల క్రితం మండలంలోని శిరీష గ్రామంలో దాదాపు 20 మందిపై దాడి చేసి గాయపరచగా ఇప్పటికీ ఆ గ్రామస్తులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మండల కేంద్రంలో కోతికాటుకు మందులు లేకపోవడంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి కాగజ్నగర్ తదితర పట్టణ ప్రాంతాలకు వెళ్లి కోతికా టుకు మందులు తీసుకుంటున్నారు. అటవిశాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి కోతిని కట్టడి చేయాలని, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రామ జన్మభూమి దర్శిద్దాం రండి

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 24.(నినాదం):**
ఈ నెల 27 వ తేదీ న అయోధ్య, కాశీ యాత్ర పెట్టిన సంగతి తెలిసిందే, ఆ బస్సును భక్తులు విశేషంగా ఆదరించి బస్సు సీట్లు ఫుల్ చేశారు.ఇంకా చాలా మంది కోరిక మేరకు నవంబర్ 6 వ తేదీ న మరొక బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.ఈ బస్సు 6 వ తేదీ నాడు మధ్యాహ్నం 1 గం!! కు నిర్మల్ నుండి బయలుదేరి తెల్లవారు 9 గం!! లకు ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం కు చేరుకుంటుంది.అక్కడ పవిత్ర స్నానం ఆచరించి మధ్యాహ్నం 2 గం!! లకు కాశీ చేరుకుంటుంది.అక్కడ కాశి విశ్వనాథ్, విశాలాక్షి, అన్న పూర్ణ మాత,గంగాహారతి తీసుకొని ఆ రోజు రాత్రి కాశీ లోనే నైట్ హాల్ట్ తెల్లవారి అయోధ్యకు చేరుకొని బాల రాముని దర్శించుకొని 9 వ తేదీ రాత్రి నిర్మల్ చేరుకొనును.ఒకరికి 6400/- రూ!! లు ఉంటుందని మన నిర్మల్ బస్టాండ్ లో గాస్ స్త్రంతీఎిఎబం.అఅ సైట్ లో లాగిన్ అయి మీ ఫోన్ లో కూడా బుక్ చేసుకోండి అని డిపోమేనేజర్ తెలిపారు.

## భైంసా మున్సిపల్‌లో
## మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి




**నిర్మల్ ప్రతినిధి, (భైంసా)అక్టోబర్ 24(నినాదం):**
భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, అమృత్ 2.%ా% పథకం కింద భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భైంసా మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని అన్నారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకనామిక్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. వివిధ జిల్లా శాఖ అధికారులు 15 రోజుల లోపు సంబంధిత డాటా మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జి.ఐ.ఎస్ హబ్ డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డిటిసిపివో వరంగల్ ఆర్డీ జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గోరక్షక్ ప్రశాంత్ పై దాడి హేయమైన చర్య

### ఆపార్టీ కనుసన్నుల్లోనే
### కాంగ్రెస్ ప్రభుత్వం
### గోరక్షకుడిపై దాడి ముమ్మాటికి
### హిందుత్వం మీదనే
### చర్యలకై కలెక్టరేట్ ఎదుట
### బిజెపి నిరసన



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 24 (నినాదం):**
గోరక్షక్ ప్రశాంత్ పై దాడి హేయమైన చర్య అని ఆపార్టీ కనుసన్నుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుం దని అన్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణా రాష్ట్రంలో గన్ కల్చరును ప్రోత్సహిస్తున్న ఎం.ఐ.ఎం పార్టీని నిషేదించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ పరిధిలోని పోచారం వద్ద గోరక్షక్ ప్రశాంత్ పై ఎంఐఎం నాయకుడు ఇబ్రహీం తుపాకితో కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఘటనను నిరసిస్తూ శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేటు ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకుడు నల్లా మనోహరరెడ్డితో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం మాట్లాడుతూ, గోరక్షకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని గోమాత రక్షణకోసం కృషిచేస్తున్న ప్రశాంత్‌పై జరిగిన దాడి కేవలం వ్యక్తిపై కాదని హిందుత్వ విలవలపై జరిగిన దాడిగా అభివర్ణించారు.ఈ ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాలపైన,దేవుళ్లపైన, గోరక్షకులపైన గోహంతకుల ఆగడాలు పెరిగిపోయాయని, ఎం.ఐ.ఎం రజాకార్ల అజెండాను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బానిసత్వం చేస్తొందని విమర్శించారు.ఎం.ఐ.ఎం మతోన్మాద మూకల స్వైరవిహారం విపరీతంగా పెరిగిపోయిందన్న ఆయన బీఆర్ఎస్ పార్టీ మౌనంగా ఉండి మద్దతు తెల్పడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.అమాయక ప్రజలపై, అధికార యంత్రాంగంపై, చివరికి రక్షణ కల్పించే పోలీసుల గుండెల్లో ఎంఐఎం గూండాలు కోరలు దింపుతున్నా కాంగ్రెస్ సర్కారు చోద్యం చూస్తోందని, ఆపార్టీ చేతకానితనానికి ఇది నిదర్శనమని స్పష్టం చేశారు. గోరక్షకులపై దాడిచేసిన నిందితులను వెంటనే అరెస్టుచేసి మరణశిక్ష అమలుచేయాలని సదానందం అల్టిమేటం ఇచ్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు.ఈ నిరసనలోరాష్ట్ర నాయకులు నల్లా మనోహరరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షురాలు నిర్మల, సీనియర్ నాయకులు పర్శ సమ్మయ్య,అక్కెపల్లి క్రాంతి,బెజ్జంకి దిలీప్‌కుమార్, శివంగారి సతీష్, అమరగాని ప్రదీప్ కుమార్, మాహేందర్ యాదవ్, వెంకటకృష్ణ, మిట్టపల్లి ప్రవీణ్, చాత రాజు రమేష్, బండ కరుణాకర్, మోర మనోహర్, ముస్త్యాల సంతోష్, అమిరిశెట్టి రమేష్,జెట్టి రాజు,నూనెటి వెంకటేష్,సోడబాబు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు
# ప్రమాద ఘటన బాధాకరం

### భాధిత కుటుంబాలను ప్రభుత్వం
### అన్ని రకాలుగా ఆదుకోవాలి
### డా. కొప్పుల విజయ్ కుమార్,
### డా. జూపల్లి తిరుమల రావు ఆవేదన




**సుల్తానాబాద్, అక్టోబర్ 24(నినాదం):**
శుక్రవారం తెల్లవారుజామున 3:30 గంటలకు హై దరాబాద్ నుండి బయలుదేరిన ప్రైవేట్ బస్సు క ర్నూలు సమీపంలోని చిన్న టెకూరు వద్ద జరిగిన ప్రమాదం చాలా బాధాకరం అని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మ న్ డా. కొప్పుల విజయ్ కుమార్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జూపల్లి తిరుమల రావు పేర్కొన్నారు. శుక్రవారం వారు తమ కార్యాలయంలో ఏర్పా టు చేసిన సమావేశంలో వారుమాట్లాడుతూ,ఫిట్నెస్ లేని బస్సులు, బాధ్యత లేని డ్రైవర్లు ఉన్నంతవర కు ఇలాం టి ప్రమాదాలు జరుగుతుం టాయాని అన్నారు. ఇప్పటి వరకు 100 కు పైగా పెండింగ్ చలాన్లు ఉన్న అలాంటి బస్సు ను సీజ్ చేయకుం డా నిర్లక్ష్యం గా ఉన్న అధికారులు, ఫిట్నెస్ సరిగ్గా లేని బస్సుకు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చిన అధికారు ల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు.ట్రావెల్స్ వాహనాల పైన అధికా రులు గట్టి నిఘా ఉంచాలన్నారు. అనుమానం ఉ న్న వాహనాలని తనిఖీ చేసి ఎక్కువ పెండింగ్ చ లాన్లు ఉన్న వాహనాలను సీజ్ చేయడం, ఫిట్నెస్ లేని వాహనాలకు అనుమతి పత్రాలు ఇవ్వకుం డా ఉన్నప్పుడు కొంతవరకు ప్రమాధాలు అరికట్ట వచ్చు అన్నారు. ప్రస్తుతం మృతి చెందిన భాదిత కుటుంబాలకు నష్ట పరిహారం కట్టించి వారిని ఆ దుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. నిర్లక్ష్య ధోరణి గల డ్రైవర్లను పెట్టుకున్నందుకు వాహన యాజమాన్యం పైన కూడా కఠిన చర్యలు తీసుకో వాలని కోరారు. లేదంటే ఎన్నో కుటుంబాలు రోడ్డు న పడతాయాని అన్నారు.

## రాష్ట్రస్థాయి రోల్ ప్లే పోటీలకు
## గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులు



**సుల్తానాబాద్, అక్టోబర్ 24 (నినాదం):**
రాష్ట్రస్థాయి రోల్ ప్లే పోటీలకు గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినిలు ఎంపికైనట్టు జిల్లా విద్యాధికారి డి మాధవి, ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్ కౌర్ లు తెలియజేశారు. గురువారం పెద్దపల్లి విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పాత్ర ప్ర దర్శన (రోల్ ప్లే) పోటీలు- 2025 సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ నుండి తొమ్మి దవ తరగతి విద్యార్థినులు శ్రావ్య, సహస్ర,కార్తి క,.ప్రణతి, హర్షిత పాల్గొని జిల్లాస్థాయిలో విజేత లుగా నిలిచారని , త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలు గా నిలిచిన విద్యార్థినులను గైడ్ టీచర్లుమురళీ ధర్,.కృష్ణకుమారి లను మోడల్ స్కూల్ ప్రిన్సిపా ల్ డా. గోల్డి బల్బీర్ కౌర్ అభినందించారు.

# శ్రీ వర్షితది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

### మృతురాలి కుటుంబానికి రూ.కోటి
### ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
### పాఠశాల ప్రిన్సిపల్‌ను
### సస్పెండ్ చేయాలి
### హుజురాబాద్ ఎమ్మెల్యే
### పాడి కౌశిక్ రెడ్డి
### మృతురాలి కుటుంబానికి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, అక్టోబర్ 24 (నినాదం):**
గురుకులం రెసిడెన్షియల్ పాఠశాల వంగరలో చదువుతున్న శ్రీ వర్షిత ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆత్మహత్యకు పాల్పడిన చిన్నారికి న్యాయం చేయాలంటూ వర్షిత మృతదే హంతో అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నాలో భాగంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి కూతురు శ్రీ వర్షిత ప్రిన్సిపల్ వేధింపులు భరించలేక మరణించింది అని ఆయన ఆరోపిం చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన ఆధీనంలో పెట్టుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాల్సింది పోయి వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో విద్యార్థులు అన్ని రకాల వసతులతో పాటు రక్షణతో కూడిన విద్యను అందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలతో మొదలుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎలుకలు, కుక్కలు కోతులు కరిచిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతోనే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత ఆత్మహత్యకు కారణమైన ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అసమర్ధ పాలనకు విద్యార్థుల జీవితాలు బలవుతున్నాయని అన్నారు. అనంతరం మృతురాలు వర్షిత కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట మృతురాలి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేలకొండపల్లికి బౌద్ధ స్తూపం ఘనకీర్తి!





**పాలేరు అక్టోబర్.24.( నినాదం) :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం భక్త రామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లికి ఒక ప్రత్యేక మైన ఘన కీర్తి ఉండటం విశేషం.తెలంగాణలో అతి పెద్దదైన బౌద్ధ స్తూపం ఇక్కడ ఉండటం ఒక విశేషం.బౌద్ధ బిక్షులు ప్రతి సంవత్సరం ఇక్కడకు వచ్చి సదర్శిస్తారు.ఈ బౌద్ధ స్తూపానికి మరొక పేరు కూడా ఉన్నది.ఎర్ర దిబ్బ అని పిలుస్తుంటారు. ఇక్కడికి తెలంగాణ గాక ప్రపంచ నాలుగు దిక్కుల నుంచి పర్యటలు వచ్చి ఈ బోధస్తుపాన్ని సందర్శిస్తుంటారు. నేలకొండ పల్లి సమీపంలో ఇక్ష్వాకుల కాలములో నిర్మాత మైన ఈ మహా స్తూపం రెండో శతాబ్దం నాటిదని చరిత్రకారులు గుర్తించారు. బుద్ధునికి సంబం ధించి అనేక పవిత్ర ఆవశేషలతో అర్ధగోళ కృతిలో నిర్మాతమైనవి బౌద్ధ స్తూపాలు.పూర్వ వాస్తు శాఖ ఆధ్వర్యంలో 1976, 1984,-95 సంవత్సరాల మధ్యకాలంలో జరిపిన తవ్వకాల్లో మహా స్తూపం చుట్టూ బుద్ధుని ప్రతి మాలు చేత్యాలు కంచుతో చేసిన పద్మ పాణి విగ్రహం చిన్న స్తూపం మట్టి బొమ్మలు మట్టి పాత్రలు శాతవాహనుల ఇక్ష్వా కులు విష్ణుకుండి నటికాల ము నాటి నాణేలు లాభ్య మాయాయి. స్తూపం పరిసరలలో బౌద్ధ బిక్షుల నివాస గృహాలను గుర్తించారు. స్తూపం సమీపంలోని నిదానం కత్తువ( చెక్ డ్యామ్ ) వద్ద మత్స్యకారులకు 2001లో అవలో కేతేశ్వర ( బుద్ధున్ని నిలువు ప్రతిమ ) పంచలోహ విగ్రహం లభ్యమయింది. దీన్ని సాలార్జంగ్ మ్యూజియంలో భద్రపరిచారు. నేలకొండపల్లి నూజివీడు మధ్య బాలసముద్రం చెరువు పక్కనే రెండు ఎకరాల విస్తీర్ణంలో ఈ స్థూపం విరిజల్లుతుంది. స్థూపంలో ధ్వంసమైన భాగాలు ఆకృతిని 2009లో ప్రత్యేక ఇటుకలతో పునర్ధించారు. ప్రస్తుతం రూ.2.75 కోట్లతో సందర్శకులకు అతిథి గృహం మ్యూజియం వస్తు ప్రదర్శనశాల ఉద్యాన,వనం తదితరులను అభివృద్ధి చేసేందుకు పూరావస్తు పర్యటక బుద్ధ వనం తదితరులను అభివృద్ధి చేసేందుకు పూరా వాస్తు పర్యటక బుద్ధవనం ప్రాజెక్టు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.వీటికి ఆగస్టులో టెండర్లు ఖరారు ఆయాయి.పనులన్నీ పూర్తి అయితే తెలంగాణలో ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే మరో బౌద్ధ క్షేత్రంగా మారుతుందని ప్రభుత్వం భావిస్తుంది.

# ప్రమాదకరంగా కల్వర్టు.. పట్టించుకోని అధికారులు

### కల్వర్టు నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానికుల వేడుకోలు

**కోదాడ, అక్టోబర్ 24(నినాదం):** కోదాడ పట్టణంలోని 18 వ వార్డులోనీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్క సమీపంలో డ్రైనేజీపై నిర్మించిన కల్వర్టు సగభాగం కూలిపోయి తేలిన ఇనుప చూవ్వలతో ప్రమాదకరంగా మారింది. కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యా ర్థులు, ఉద్యోగులు స్థానికంగా నివసించే ప్రజలు ఏ క్షణాన ప్రమాదం జరుగు తుందోనని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళలో ఇప్పటికీ అనేకమంది డ్రైనేజీ కాలువలో పడి గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందారని ఎటు వంటి ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు కల్వర్టును నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆ వీధిలో నివసించే స్థానికులు కోరుతున్నారు.



## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను

# సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 24(నినాదం) :** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జి జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థుల గైర్హాజరకు గల కారణాలను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. పాఠశాల రికార్డులు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యార్థినిలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ పథకం క్రింద పాఠశాలలో చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు. విద్యార్థినులతో మాట్లాడుతూ పాఠశాలల్లో వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాభ్యాసం, మధ్యాహ్న భోజనము నాణ్యత, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలను విద్యార్థినులు సక్రమంగా వినియోగించుకోవాలని, చదువుపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానం



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (నినాదం) :** గోపాల్ పేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన గురగల్ల శేఖర్ ఇటీవల జరిగిన గ్రూప్ పరీక్షలో డిప్యూటీ తహసీల్దార్ గా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, శివ కుమార్, వడ్డే శ్రీనివాస్, అఖిల్ గౌడ్, గోపాల్, తోట శ్రీను, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు

# ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా శ్రావ్య



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (నినాదం) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రావ్య శుక్రవారం వచ్చారు.శిక్షణలో భాగంగా వనపర్తి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రావ్య కు నాయబ్ తహసీల్దార్ జి.చక్రపాణి పూల బోకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ను కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పరిచయం చేసి, రెవెన్యూ సిబ్బంది యొక్క విధులను ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గిర్దావర్ మధుసూదన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం ప్లే స్కూల్ లలో సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 24(నినాదం) :** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో కొత్తగా 51 ప్లే-స్కూల్ లలో కావలసిన సామాగ్రి టెండర్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆద్వర్యం లో నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు 51 ప్లే-స్కూల్ లలో కావలసిన సామాగ్రి ఆట వస్తువులు, చైర్స్, టేబుల్స్ ఇతరత్ర వస్తువులను 8 కంపెనీ ప్రతినిధులు వారు తయారు చేసిన వస్తువులు ప్రదర్శించి టెండర్ లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం ప్లే స్కూల్ లలో మంచి సౌకర్యాలు కల్పించాలని చిన్న పిల్లలకు ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా, సృజనాత్మక ఆలోచనలు వెలువడేలా ఆట వస్తువులను తయారు చేస్తే పిల్లలు స్వేచ్ఛగా ఆడుకోడానికి వీలుంటుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన రేటుకు టెండర్ ఫైనల్ చేసి తయారీ చేసే బాధ్యతలను 8 కంపెనీలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, డి డబ్ల్యు ఓ శారద, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య పాల్గొన్నారు.

NINADAM CINEMA

# రాజమౌళి-మహేశ్ బాబుల మూవీ

### మ్యూజిక్ సెషన్ మొదలయ్యిందన్న కాలభైరవ





ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్ బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూ వీకి సంబం ధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమో షన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబం ధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సిని మాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.


# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక






చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచు కుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ. ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.

# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# నవంబర్5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పాయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లి ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబెల్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.


# బాలయ్యతో గోపీచంద్ మలినేని మూవీ

### నవంబర్ 7న పూజా కార్యక్రమాలతో మొదలు




బాలయ్యకు వీరసింహ రెడ్డి వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన గోపీచంద్ మలినేనితో మరో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. రాయలసీమ నేపథ్యంలో వీరసింహ రెడ్డితో సూపర్ హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై ఇప్పటి నుండి అభిమానుల్లో అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఈ పవర్ఫుల్ కాంబోను అత్యంత భారీ బ్జడెట్ పై వృద్ధి సినిమాస్ బ్యానర్ లో సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఎన్‌బికె111 టైటిల్ తో తెరకెక్కు స్తున్న ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. నవంబరు 7 తారీఖున ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నారు. మాస్ యాక్షన్ అంశాలతో పాటు సినిమా రెండు వేరు వేరు కాలాలకు చెందిన హిస్టారికల్ స్టోరీ అని చరిత్రను.. వర్తమానాన్ని ముడిపె డుతూ ఎపిక్ స్టోరీని రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఒకరకంగా టైమ్ ట్రావెల్ లాంటి కథలా ఉంటుందని బాలయ్యను మునుపెన్నడు చూడని విధంగా పవర్ఫుల్ గా ఉండబోతుందట అందుకు తగ్గట్టే దర్శకుడు కొన్ని రోజుల క్రితం మొరాకోలో అనౌన్స్‌మెంట్ షూటింగ్ కూడా ఫినిష్ చేసాడు దర్శకుడు గోపీచంద్. టెక్నికల్ టీమ్ విషయంలోను ఈ సారి ఎక్కడ కంప్రమైజ్ కావడం లేదు మేకర్స్. ఈ సినిమాకు సీనిమా టోగ్రాఫర్ గా కాంతార కు పని చేసిన అర్వింద్ కశ్యప్ ను తీసుకున్నారు. ఇక సంగీత దర్శకుడిగా బాలయ్య ఆస్థాన వాయిద్యుడు తమన్ వర్క్ చేయబోతున్నారు. బాలయ్య కెరీర్ లో ఈ సినిమా బెస్ట్ వర్క్ ఫిల్మ్ అవుతుందని ఈ చిత్ర కథ తెలిసిన కొందరు టాలీవుడ్ సిర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు.

# ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లికొట్టు




ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందించిన, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి విజయాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787